

★

## ఈ సంచికలో

స్వవిషయం

*

పెట్టుబడిదారీ విధానంలో విద్యార్థుల పాత్ర

*

పలనాటి హనుమంతు విప్లవగాథ

*

జాత్యహంకారానికి ఎదిలిటిక్ జెస్సీబని

*

జంగ్ చైనాలో విద్యార్థుల తిరుగుబాటు

*

రిహార్సులు నాటకానికి గుండెకాయ

*

నూతన ప్రజాసంఘటనకు యువకులు ముందంజ వేయాలి

*

ఆగ్నేయాసియా సభ విశేషాలు

*

నైజాం కబంధుడు

★



## 'నవయు

### పక్షపత్రిక చందా వివరాలు

| | |
|---|---|
| సంవత్సర చందా | రు 4-0-0 |
| అర్ధసంవత్సర చందా | 2-0-0 |
| మూడునెలల చందా | 1-0-0 |
| విడి కాపీ | 0-3-0 |



న వ యు గ

— విద్యార్థి చిత్రకారుడు
వి. సూరన్న

ప్రయుపజన

# నవయుగ

ఫెడరేషన్ పక్షపత్రిక

సంపుటి 2 1948 మార్చి సంచిక 1, 2

## బాపూజీ క్షమింపలేమిక!!

★

యుగయుగాల
శతశతాల
మానవహృదిలో మతసఖ్యతకై
జీవరక్షకై ప్రతిజ్ఞబూనిన
శిల్పమూర్తిపై గొడ్డలి విసిరిన
మతోన్మాదుల – మతోన్మాదుల
  సహించలేమిక! – గాంధీజీ
  బాపూజీ – క్షమించలేమిక!!

నౌఖాలీ అమృతసర్
తిప్పేరా లాహోరుల్లో
అగ్నిగుండం ఎగదోసిన
మతోన్మాద కిరాతకులు
ఎవరో – స్వయంసేవకుడట
వినాయక్ గాడ్సే గూండాయట
జాతికి పితరుని గుండున కాల్చి
కండలు తరిగీ రక్తం పిండాడా!
ఐక్యభారతిని హత్యేచేశాడా!
  సహించలేమిక! గాంధీజీ
  బాపూజీ – క్షమించలేమిక!!


సర్వభారత
విప్లవజాతీ
వేయిపడగలూ విప్పిందీ
జాజ్వల్యంగా లేచిందీ
మతోన్మాదుల మారీచుల
మతోన్మాదుల పైశాచికుల
  సహించలేమిక! గాంధీజీ
  బాపూజీ – క్షమింపలేమిక!!



## రక్తాంజలి


"ఓ గాంధీమహాత్మా! నీవు ఏ లక్ష్యసాధనకోసం ప్రాణాల్నివిడిచావో ఆ లక్ష్యసాధనయగు హిందూ-ముస్లిం ఐక్యతకోసం మాశక్తికొలది ప్రయత్నించి నీమనస్సుకు శాంతి చేకూర్చగలమని మావేడినెత్తుటితో సంతకంచేస్తూ ఇదిగో ప్రమాణం తీసుకుంటున్నాం. మతోన్మాదుల్ని యూప్రమాపగలం! విశ్వమానవ ప్రేమ కూర్చగలం! ఇదే మా ప్రతిజ్ఞ! ఇదే మారక్తాంజలితో జోహార్లు!

— ప్రాచ్యవిద్యార్థి పరిషత్.




పటేల్, నైజాం

ప్రణయ వాహినిలో .....




........ 'ప్రణయంలో

ప్రళయం !!'

# స్వవిషయం

'నవయుగ' మాసపత్రికగా ప్రచురణ ప్రారంభించి సంవత్సరమైంది. నూతనసంవత్సరంలో 'నవయుగ' ను పక్షపత్రికగా ప్రచురణ ప్రారంభిస్తున్నాం. ఈ సంవత్సరకాలంలో 'నవయుగ' ను ఎదుర్కొన్న అవాంతరాలనుదాటి 'నవయుగ' ప్రచురణకు తోడ్పడిన ఆంధ్రప్రజలకు, విద్యార్థి, యువకులకు మాఅభివందనాలు. వారు 'నవయుగ' నిర్వహణకు యిచ్చిన సహకారమే నేడు 'నవయుగ' ను పక్షపత్రికగా నడుపుటకు మమ్ము సాహసులను జేసింది,

సంవత్సరంనాడు 'నవయుగ' ప్రచురణ ప్రారంభించినప్పుడు ప్రజల పౌరసత్వహక్కులపై కాంగ్రెస్‌ప్రభుత్వంచే దాడి ప్రారంభింపబడింది. రాష్ట్రంలో ఆర్డినెన్సురాజ్యం ప్రారంభమయింది. నూతనజీవితం కొరకు వివిధవర్గపోరాటాలను రక్తపు ఏరులలో ముంచెత్తుట జరుగుతున్నది. కాంగ్రెస్ ప్రభుత్వాలు చెక్కుచెదరకుండా నిలబెట్టనెంచిన సామ్రాజ్యవాద ఆర్థికవ్యవస్థా నిర్మూలనానికి పోరాడుతున్న వివిధవర్గాలపై నిర్బంధాలు ప్రయోగింపబడ్డాయి. పత్రికాస్వాతంత్ర్యం కాలదన్నబడింది. ఇట్టిపరిస్థితులలో ప్రభుత్వ నిరంకుశపంథాను ఎదిర్చి పోరాడుటకు విద్యార్థులను, యువకులను సమీకరించుటకు 'నవయుగ' కార్యరంగంలో కురికింది. భుత్వనిర్బంధ విధానాన్ని ఎదిర్చిపోరాడుతూ నిరంతరం 'నవయుగ' ఆంధ్రయువకుల మధ్య నిరభ్యంతరంగా ప్రత్యక్షమవుతుందని విశ్వసించినవారు మాత్రం చాలకొద్ది. కాని ఈసంవత్సర చరిత్రలో 'నవయుగ' ప్రభుత్వ నిర్బంధవిధానాన్ని ఎదిర్చి నిలబడగలిగింది. ఆంధ్రయువజన, విద్యార్థి ఉద్యమ విప్లవ సాంప్రదాయాలతో ముందుకునడిచింది. ప్రజాదరణను పొందింది. ఈప్రజాదరణయే ప్రభుత్వ నిర్బంధవిధానమును ఎదుర్కొనుటకు 'నవయుగ'కు కవచంగాతోడ్పడింది.

'నవయుగ' సంవత్సర ప్రచురణ కాలంలో ఆంధ్ర యువజన, విద్యార్థి ఉద్యమాల కార్యకలాపాలను సమన్వయపర్చుటకు, నాయకత్వం వహించి నడుపుటకు శక్తికొలది కృషిచేసింది. విద్యార్థి, యువజనోద్యమాల ఐక్యతా వ్యతిరేక శక్తులను బహిరంగపర్చుతూ, నూతన ప్రజాతంత్ర కార్యక్రమమును ప్రాతిపదికగా తీసుకొని ఐక్యయువజన, విద్యార్థి ఉద్యమాల నిర్మాణమునకై 'నవయుగ' పోరాడింది. ఆంధ్ర యువకులకు శాస్త్రవిజ్ఞానాన్ని సమకూర్చుటకు, ఆంధ్రజాతీయ జీవనంలోని సత్సాంప్రదాయాలను యువకులముందు ఆదర్శంగా ప్రదర్శించుటకు ప్రయత్నించింది.

దినదినాభివృద్ధి పొందుచున్న ఆంధ్ర యువజన విద్యార్థి ఉద్యమాలను పై పవిత్రాశయాలను ఆదర్శంగా తీసుకొని నడుపుటకు 'నవయుగ' మాసపత్రిక అగుటచే చేయవలసినంత చేయలేకపోయింది. అందుచేత యువజన, విద్యార్థి కార్యకర్తలనుండి కొన్ని నెలలుగా 'నవయుగ' ను పక్షపత్రికగా నడపమని నిరంతరం వత్తిడి తేబడింది. ఉద్యమాభివృద్ధికి ఎన్నిత్యాగాలైనా జేయ సిద్ధంగానున్న సంపాదకవర్గం మేనేజరు కామ్రేడ్సు పక్షపత్రిక బాధ్యతలను నిర్వర్తించుటకు ముందుకు వచ్చారు.

ఈ కామ్రేడ్సుయొక్క యీ నిర్ణయం 'నవయుగ'ను పక్షపత్రికగా చేయుటకు మరింత ఉత్సాహపర్చింది. ఈ పరిస్థితులనెల్లా చర్చించి ఆంధ్ర యువజన ఫెడరేషన్ కౌన్సిల్ సమావేశం మార్చినుండి 'నవయుగ'ను పక్షపత్రికగా నడుపుటకు నిర్ణయించింది. 'నవయుగ' పక్షపత్రిక ప్రథమసంచికను ఆంధ్ర యువకులకు, విద్యార్థులకు సమర్పిస్తున్నాం.

'నవయుగ'ను మాసపత్రికగా ప్రారంభించిననాటి క్లిష్టపరిస్థితులే నేడు మనప్రజల నెదుర్కొంటున్నాయి. నేడుగూడ శాంతిరక్షణపేరుతో మరియొక ఆర్డినెన్సుతయారు జేయబడ్డది. ప్రజల పౌరసత్వ హక్కులన్నీ హరింపబడుతున్నాయి; న్యాయమైన తమ హక్కుల సాధనకు సాగించే రైతు, కూలీ, విద్యార్థి యువజన పోరాటాలపై తీవ్రనిర్బంధ విధానం అమలు జరపబడుతూంది. తన స్వప్రయోజనాలను ప్రజల విప్లవ చైతన్యంనుండి రక్షించుటకు జాతీయ పెట్టుబడిదారీవర్గ ప్రతినిధులైన కాంగ్రెసు నాయకత్వం, సామ్రాజ్యవాదానికి చిన్న తమ్ముడుగా జేరి ప్రజా పీడనకు పూనుకొంది. ఆర్థికమాంద్యంలో తనస్థితిని సుస్థిరంజేసుకొనుటకుప్రజాసామాన్యంపై బరువంతా మోపబడుతోంది. యువకుల విద్యార్థుల జీవితం దుర్భరమవుతోంది. విద్యావిధానం జాతీయంచేయబోవుటటుంచి ప్రజాసామాన్యానికి అందుబాటులో లేకుండా చేయబడుతోంది.

ఇట్టివిప్లవ పరిస్థితులలో 'నవయుగ'ను పక్ష పత్రికగా ప్రారంభిస్తున్నాం. ఈసమయంలో 'నవయుగ' ఆంధ్ర

(మిగతా 7 వ పేజీలో)

# పెట్టుబడిదారీ విధానంలో

సోవియట్ యూనియన్‌లో తప్ప మిగిలిన దేశాలన్నిటిలో సమాజం రెండు ముఖ్య వర్గాలుగా చీలి ఉంది. ధనికులు, శ్రామికులూ. ధనికులు సమాజ జీవనాధారాలమీద, సమాజ జీవితంమీద ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ సర్వాధికారులు. ఫ్యాక్టరీలూ, భూమీ మొదలయినవి వారి ఆస్థి. శ్రామికులకు స్వంత ఆస్థి ఉండదు. శరీర కష్టమే వారి జీవనాధారము. ధనికులు లాభాలు గడించి కూడబెడతారు. శ్రామికులు కష్టించినా భుక్తిగడవక బాధపడతారు. శ్రామికులు కడుపునిండా తిండికొరకు సౌఖ్యప్రదమైన జీవనంకోసం నిరంతరం పోరాడుతున్నారు. ధనికులీ పోరాటాన్ని అణచివేసి, తమ లాభాలను పెంచుకోడానికి పోరాడుతున్నారు. ఇది సమాజంలో నిరంతరం జరిగే ఘర్షణయొక్క స్వభావం. ఇది వర్గకలహం వర్గరహితమైపోయేవరకూ సాగుతుంది. రోజురోజుకూ తీవ్రతరమౌతున్నది. ఈ సంఘర్షణలో, ధనికులపక్షం వహించి పనిచేస్తుంది ప్రభుత్వం. ధనికుల ఆస్థి హక్కులమూ, వారి లాభతృష్ణను పోషించడానికి మిగతా ప్రజలందరిచేతా పనిచేయించే నిరంకుశ యంత్రమే ప్రభుత్వం.

ఈధనిక, శ్రామికవర్గాలమధ్య అనేకమంది ప్రజలున్నారు- చిన్న దుకాణదారులు, చిన్న పరిశ్రమదారులు, రైతులు, విద్యావంతులు, వీరిని మధ్యతరగతు లంటారు. వీరికి కొద్దిపాటి ఆస్తులుంటాయి. ఆస్థిసామ్యంలో వీరు ధనికులకు సన్నిహితులు. కాని ధనికులదోపిడీ యంత్రంలో వీరిఆస్తులు కరిగిపోతూ, దివాలా తీసి శ్రామికవర్గంలో కలిసిపోతుంటారు. ఇలాంటి జీవితపరిస్థితులవల్ల వీరికీ- ధనికవర్గానికీ వైరుధ్యమున్నది. అందువల్ల వీరు వర్గకలహరూపమైన సమాజజీవిత మహాసంగ్రామంలో శ్రామికసైన్యం వెనుకభాగంలో రిజర్వుసైన్యంగా ఉంటారు. అయితే ఒకవేపున స్వప్రయోజనం, రెండోవేపున ధనికుల దోపిడీనుండి ఆత్మరక్షణఅవసరం - ఈరెండు పరస్పరవైరుధ్య కారణాలవల్ల ఈ మధ్యతరగతులు పోరాటరంగంమీద ఒకమారు ఈపక్షం, ఇంకో మారీపక్షంగా ఊగిస లాడుతుంటారు. మనస్సు ధనికులదీ, శరీరం శ్రామికులదీనూ.

ఇదే నేటిసమాజంయొక్క సాధారణ వర్గ స్వరూపం.

## పెట్టుబడిదారీ సమాజంలో బానిస విద్యా విధానం

సమాజ జీవనాధారాల మీద అధికారిగా ఉన్న వర్గం సమాజ జీవితాన్నంతటినీ అదుపు చేస్తుంది. మధ్యతరగతుల, శ్రామిక వర్గాల, భౌతిక జీవనాన్నీ, సంపాదన మార్గాలనే కాక వారి మనస్తత్వాన్నిగూడ తమకనుకూలంగా, తమకు బానిసగా దిద్దుతుంది. వారికి తమవర్గ సిద్ధాంతాన్నినూరిపోస్తుంది. ధనికవర్గప్రభుత్వం నడిపే విద్యాలయాలు ఇందుకుపయోగపడమాయి.

---

## కామ్రేడ్ పి. వి. శివయ్య

---

## విద్యాధికులు బూర్జువాసిద్ధాంత ప్రచారకులు

కాబట్టి ధనికప్రాబల్యమున్న సమాజంలో విద్యాధికులు వారి వర్గస్వభావాన్నిబట్టి కొద్దికొద్ది మార్పులతో ధనికసిద్ధాంతాన్ని ప్రచారం చేస్తారు. ఆచరణలో పెట్టడానికి తోడ్పడుతారు. విద్యాలయాల్లో ఉపాధ్యాయులుగా, ఇతర సంస్కృతీ సంస్థలకు నిర్వాహకులుగా, పత్రికా విలేఖరులుగా, రచయితలుగా పనిచేస్తారు విద్యాధికులు. ఇంజనీర్లుగా, టెక్నికల్ నిపుణులుగా, మేనేజర్లుగా, గుమాస్తాలుగా ధనికుల ఫాక్టరీలను పరిశ్రమలనూ వ్యాపారాలనూ సాగించుతారు. పరిపాలక ఉద్యోగులుగా, పోలీసు, సైనికశాఖల అధికారులుగా జడ్జీలు మేజస్ట్రేట్లుగా ధనికప్రభుత్వ నిరంకుశయంత్రాన్ని నడుపుతుంటారు.

## పెట్టుబడిదారీవిధానం, అభివృద్ధిదశలో

ఆస్తిపేరిట వర్గాలుగా చీలిన యీసమాజం మొదటిదశలో ముఖ్యంగాపెట్టుబడిదారీసమాజం మొదటి దశలో రాజకీయాధికారం కొరకు ప్రాకులాడే పెట్టుబడిదారీవర్గంతనకున్న అర్థబలానికి తోడు అంగబలాన్ని కూర్చుకోవలసి వచ్చింది. అప్పటికి సమాజంలోఉన్న నూటికి తొంభైమంది రైతాంగం జమీందారీ బానిసత్వం క్రింద భూమికి కట్టుబడిఉన్నారు, వారిని భూమినుంచి విడగొట్టాలి. తమ దయ్యపు యంత్రశాలల్లో, ఫ్యాక్టరీల్లో, కార్మికులుగా చేర్చుకోవాలి. అందుకు జమీందారీవిధానం యివ్వజూపిన దానికన్నా ఎక్కువ మేలుకలిగిస్తామని ఆశచూపాలి, స్వేచ్ఛ! సమానత్వం! సోదరత్వం! అని నినాదాలిచ్చింది ప్రజాస్వామికాన్ని వాగ్దానంచేసింది. కుళ్ళి కంపెత్తిపోయే జమీందారీ విధానంఅంటే విసిగి దాన్ని కూలదోయాలని చూస్తున్న రైతాంగానికి మార్గం దొరికింది. ఈ నినాదాలనందుకున్నారు. పెట్టుబడిదారీ జండానీడను చేరారు పోరాడారు. జయించారు కాని పెట్టుబడిదారులది, ధనప్రాబల్యమేగాక, సిద్ధాంత ప్రాబల్యంకూడ. కాబట్టి రాజ్యాధికారం పెట్టుబడిదారుల హస్తగతమైంది. ప్రజాసామాన్యం తమను పెనవేసిన పెట్టుబడిదారీ సిద్ధాంతబంధాలను త్రెంచుకుని బయటబడలేకపోయినారు. అది వారి చైతన్యంకాదు. అచైతన్యాన్నిచ్చే భౌతికజీవితానుభవంలేదు. అంటే పెట్టుబడిదారీదోపిడీ క్రౌర్యంయొక్క నిజస్వరూపం ఇంకా చూడలేదు ఆ స్వేచ్ఛా, సమానత్వం, సౌభ్రాతృత్వాలు కేవలం పెట్టుబడిదారుల "స్వేచ్ఛా వ్యాపారానికి పర్యాయపదాలేనని, అనుభవం ద్వారా తెలుసుకోడానికి తరువాత కొంతకాలం పట్టింది ఇంగ్లండు, ఫ్రాన్సు అమెరికా మొదలైన దేశాల పెట్టుబడిదారీ విప్లవాలన్నీ దీనికి చారిత్రిక ఉదాహరణలు.

పెట్టుబడిదారీ విధానం మొదటిదశ అభివృద్ధికరమైనది. ఈ దశలో పెట్టుబడిదారీ వర్గం సృష్టించిన విద్యాధికులకు తమ విద్యనూ విజ్ఞానాన్నీ సంపూర్ణంగా ఉపయోగంలోకి తెచ్చే అవకాశం చిక్కింది. జమీందారీ యుగపునిరుద్యోగులకం దరికీ ఉద్యోగాలు, పని దొరకటం శాస్త్రీయవిజ్ఞానంమీద ఆధారపడి, ఇంజనీరింగూ యంత్రనైపుణ్యమూ అభివృద్ధిగావటం రైళ్ల,

తంతితీగెలు, మిల్లులు, అచ్చు యంత్రాలు, పత్రికలు మొదలైనవి అమల్లోకి వచ్చి ప్రజల జీవిత సౌకర్యాలు పెంపొందుతూ వచ్చాయి. రాయబడ్డ చట్టం ప్రకారం ధనికుడూ పేదా సమానులు. సార్వజనిక వోటింగు పద్ధతులు అమల్లోకి వచ్చాయి. కాబట్టి విద్యార్థులు తామనుసరించుతూ, ప్రచారం చేస్తూవచ్చిన సిద్ధాంతాలకూ, ఆచరణకూ పొందిక అవుపడుతూ వచ్చింది. ప్రజాతంత్రం ఆచరణలో కొచ్చిందని చంకలెగరేశారు.

## అభివృద్ధివిరోధక దశ

కాని తరువాతదశలో పెట్టుబడిదారీ విధానం యొక్క నిజస్వరూపంబయటపడుతూవచ్చింది. పెట్టుబడిదార్ల దోపిడీదాహం మితిమీరింది. ధరలు పెరగటం, ప్రజల జీవిత పరిమాణం పడిపోవడం, వ్యాపారమాంద్యం, ఆర్థిక సంక్షోభం. ఫేక్టరీలు, కర్మాగారాలు మూతబడటం, నిరుద్యోగం ప్రబలటం, సమ్మెలు పోరాటాలు. ఉత్పత్తిలో, వ్యాపారంలో విపరీతమైన అరాచకం ఈ పరిస్థితులు కొంతకాలం చర్విత చర్వణమై, ఒకదశలో శాశ్వత స్థాయినిపొందుకొయి సమాజంలో ఎక్కడచూచినా బాధ, ఎక్కడచూచినా అసంతృప్తి సమాజమొక పెద్ద అగ్ని పర్వతం.

ఈ పరిస్థితులనుంచి సమాజం బయటపడాలంటే, కట్టుస్వార్థం, లాభదాహం, మూర్తిగట్టిన పెట్టుబడిదారీవర్గం చేతుల్లోంచి సమాజ జీవనాధారాలైనభూమి, ఫేక్టరీలు, ముడిసరుకులు గనులు, మొదలయినవన్నీ లాగివేయాలి. సమాజపరం గావాలి. దీనికి పెట్టుబడిదారీ ప్రభుత్వం అడ్డం. పెట్టుబడిదారీ ప్రభుత్వాన్ని కూలద్రోయాలి. అగ్నిపర్వతం బ్రద్దలుగావాలి. విప్లవం ముక్తిమార్గం. శ్రామికవర్గం ముందుకొస్తుంది, స్వేచ్ఛా సమానత్వం, సోదరత్వమని ఢంబాలు పలికిన పెట్టుబడిదారీ వర్గం, వారిప్రభుత్వం, ప్రజాతంత్రాన్ని కాలరాచి వాక్సభా పత్రికాస్వాతంత్ర్యాల నరికట్టుతుంది. బహిరంగ నిరంతుశ నిర్బంధవిధానం ప్రయోగిస్తుంది.

## కనువిప్పు ప్రారంభం

ఇలాంటి పరిస్థితులు బూర్జువావర్గసిద్ధాంతం యొక్క స్వరూపానికీ, స్వభావానికీ ఉన్న వైరుధ్యముయొక్క ఫలితమే పెట్టుబడిదారీ విధానంయొక్క అభివృద్ధివిరోధక దశ ఆరంభమై, రోజు రోజుకు దాని నిజ స్వభావం క్రూర దోపిడీ స్వభావం వెల్లడి అవుతున్న కొద్దీ, మొదట్లో కేవలం బూర్జువా ప్రజాస్వామిక వినాదాలు చూచి బూర్జువా ప్రజాస్వామిక సిద్ధాంతం సర్వజనులకూ వర్తిస్తుందని, మొదటిరోజుల అభివృద్ధికర దశనుచూచి మనసార విశ్వసించిన విద్యార్థుల సంగతేమౌతుంది ?

బూర్జువావర్గంనుంచి వచ్చిన విద్యార్థులూ పైశ్రేణి మధ్యతరతినుంచి వచ్చిన విద్యార్థులూ, ప్రభుత్వయంత్రంలో పెద్ద జీతాలు తీసే పై ఉద్యోగులూ, ప్రభుత్వ నిర్బంధ విధానంలో మనఃపూర్వకంగా భాగస్వాములై ప్రభుత్వం తమ దనే బాధ్యతను తీసుకుంటారు. తక్కువ జీతాలూ, పై వుద్యోగుల నిరంకుశత్వమూ వీటికితోడు వారికున్న పరిచయ బంధువర్గాల కుటుంబాలు బీదల్లోంచి రావటంవల్ల చిన్న ఉద్యోగులూ, పోలీసులూ, సైనికులూ తీవ్రమైన అసంతృప్తి చెందుతారు. పెట్టుబడిదారీ ఆర్థిక సంక్షోభం, ప్రభుత్వ విధానంలో ప్రతిబింబిస్తుంది. రిట్రెంచిమెంటు నిరుద్యోగం వీరిని బాధిస్తుంది.

మించి ఆర్థికరంగంలో తమకు స్థానంలేకుండా పోయినప్పుడూ, ఈసన్నకారు వ్యాపారస్తులు పెట్టుబడిదార్లు మొనాపలీలు పోవాలి - సమ్మెలుండకూడదు తక్కువశ్రేణి విద్యార్థులకూ వీరికీ సాపత్యం అవుపడుతుంది.

ఈ తరగతి విద్యార్థులను గురించి మార్క్స్ యిలా వ్రాశాడు..

"సోషల్ డెమాక్రసీ, ప్రజాతంత్ర సంస్థలు (కార్మిక సంస్థలు మొదలగువారు) కావాలంటారు. కాని విచిత్రమేమంటే, ఈసంస్థల ద్వారా పెట్టుబడిదారులూ, శ్రామికులూ అనే వర్గాలను రద్దుచేయటంకాక, ఈ రెండు వర్గాల మధ్యనున్న వైరుధ్యాన్ని తగ్గించి, సామరస్యం నెలకొల్పాలని ఆశిస్తారు, ఈ ఆశయాన్ని సాధించడానికి ఎన్నిపద్ధతు లవలంబించినా, కొద్దో, గొప్పో విప్లవకర భావాలతో ఎంతగా దీన్ని మెరుగుపెట్టినా, దీని అంతరంగిక స్వభావము మాత్రం, మధ్యతరగతి పరిణతులను హద్దులను దాటకుండా సమాజాన్ని ప్రజాతంత్రంగా మార్చడంగానే ఉంటుంది

# విద్యార్థుల పాత్ర

ఈతరగతి విజ్ఞానవేత్తలు, శాస్త్రపరిశోధకులు, సిద్ధాంతకారులు, తమశాస్త్రీయవిజ్ఞానం మానవసేవకుగాక, మానవమారణానికి ఉపయోగింపబడటం చూచి, పెట్టుబడిదారీ సమాజంలో సిద్ధాంతానికీ- ఆచరణకూ ఉన్న వ్యత్యాసం తెలుసుకుంటారు. క్రమేణా ఆత్మవిమర్శనలోపడ్తారు జీవితపు విలువలను గురించి పునర్విమర్శన మొదలుపెడ్తారు. సంఘంలో ఘర్షణతగ్గాలి సంఘంలో దోపిడీ తగ్గాలి పెట్టుబడిదారు ఉదారంగా ఉండాలి, కార్మికుడు సమ్మెతో అవసరంలేకుండా తన కోర్కెలను సమిష్టిరాయబారంద్వారా సాధించుకోవాలి. విప్లవం అవసరంలేకుండానే ఎన్నికలద్వారా ప్రజాస్వామ్యం, సోషలిజం రావాలి. ఇది సోషల్ డెమాక్రటిక్ విధానం

పెద్దచేపలు చిన్నచేపలను మింగినట్లుగా పెద్దపెట్టుబడిదారులు, గుత్తవ్యాపారులు, సన్నకారు పెట్టుబడిదార్లను వ్యాపారస్తులను మింగేస్తుంటే, పెద్దపెద్ద మొనాపలీపెట్టి వ్యాపార సంస్థలు దేశాన్నంతా, ప్రపంచాన్నంతా ఆక్ర

ఒక్క సంకుచిత దృష్టిమాత్రం ఏర్పరచుకోగూడదు. మధ్య తరగతులు కేవలం తమవర్గ ప్రయోజనాన్నే రుద్దాలని మొండిపట్టు పట్టరనుకోరాదు ఆధునిక సమాజాన్ని కాపాడటానికి, వర్గ కలహం లేకుండా చేయడానికి తమ రక్షణ కవలంబించాలనుకునే ప్రత్యేక కార్యక్రమమే, సార్వజనికంగా ఉపయోగ పడుతుందని విశ్వసిస్తారు."

## పెట్టుబడి సిద్ధాంతానికి మరోరూపం

విద్యార్థుల్లో ఈ వర్గ సామరస్య దృష్టి పెట్టుబడిదారీ వర్గంమీద ఇంకా నమ్మకమూ శ్రామికవర్గమంటే విప్లవమంటే భయమూ, యీ రెంటినుండి పుట్టింది కాబట్టి వీరి ప్రజాతంత్రప్రచారం పెట్టుబడిదారీ వర్గాన్ని నిశితంగా విమర్శించినా, వారి హృదయ పరివర్తనం కొరకు విజ్ఞప్తులు చేస్తుంది, శ్రామికవర్గం సమ్మెలకు దిగకూడదనీ, శాంతిని కాపాడాలనీ హెచ్చరికలు చేస్తుంది పెట్టుబడి దారీదేశాల్లోని

( మిగతా 26 వ పేజీలో )

# పల్నాటి వీర హనుమంతు

దగ్గిరోడ్డుమీద జట్కాబండి జోరుగా పోతోంది. అంతాకొండలమయం. సగర్వంగా నిలబడి పల్నాటి పౌరుషాన్ని చాటుతున్న ట్లున్నాయాకొండలు. నాకెందుకనో "కొట్నిస్" లోని చీనాకొండలు గుర్తుకొచ్చాయి. గెరిల్లా సైనిక శిబిరాలు కళ్ళల్లో మెరసినట్లనిపించింది. "సీతారామరాజు" తలపుకువచ్చాడు.

'కోలకుట్ల' సమీపించింది జట్కా. 'అదుగో! అదేనండీ!!' అన్నాడు బండి మనిషి కొరడాకర్రతో పక్కకుచూపిస్తూ. "ఏమి టది?" అన్నాను. "హనుమంతు గోరీ" అన్నాడు. పిచ్చిపొదలమధ్య మాసిపోయిన గోరీ చూశాం. "పొట్టను బెట్టుకున్నారు." అన్నాడు బండిమనిషి కరుగ్గాచూస్తూ-

తెనాలి రైతుమహాసభ స్ఫురణకువచ్చింది. వస్తూపోతూ పైకిచూచి "హనుమంతు గేటు" అని 50 వేల గొంతులు వుచ్చరిస్తున్నాయి-

ఏమిటాగోరీ? ఎవరీ హనుమంతు! ఏమిటా ప్రత్యేకత?

హనుమంతుగాధను తెలుసుకొనే ముందు ఆనాటి పరిస్థితులను ఒకసారి జ్ఞప్తికితెచ్చు కోవడం అవసరం.-

## ఆనాడు :

తనవర్గలాభాన్నే ప్రధానంగా ఎంచింది జాతీయ బూర్జువావర్గం. దేశస్వాతంత్ర్య సమస్యను వెనక్కు నెట్టివేసింది. మొదటిప్రపంచ సామ్రాజ్యవాద యుద్ధంలో దేశాన్ని బ్రిటిషు సామ్రాజ్యవాదులకు అయినమట్టుకు తెగ నమ్మింది.

కాంగ్రెసు నాయకత్వాన్ని తనగుప్పెట్లో వుంచుకొని పోరాట వ్యతిరేక పంధాను నడిపించింది. యుద్ధానికి సహకారాన్ని ప్రకటిస్తూ యుద్ధకాలమంతా ఏటేటా తీర్మానాలు చేసింది కాంగ్రెసు— చివరకు 1918 ఢిల్లీకాంగ్రెసు కూడా అలాగే తీర్మానించింది.

కాని పట్బంగడుపుకొని ఎదురుదెబ్బ కొట్టింది సామ్రాజ్యవాదం—

యుద్ధభారాన్నంతా ప్రజలపైరుద్దారుసామ్రాజ్యవాదులు— నిత్య దారిద్ర్యంతో, ఆకలిమంటలతో ప్రజానీకం మండిపడుతూ వుంది. అయినప్పటికి కాంగ్రెసునాయకత్వం పోరాట వ్యతిరేకపంధాను విడనాడలేదు.

## జలియన్‌వాలాబాగ్ :

ప్రజానీకం తనదారి తానే వెతుక్కుంది. 1918—19 లో కార్మికసమ్మె పోరాటంప్రారంభమయింది—

టర్కీపై బ్రిటిషు ప్రభుత్వం చేసిన యుద్ధ ఫలితంగా మహమ్మదీయులలో ప్రభుత్వం పట్ల ద్వేషం ప్రబలింది. ఖిలాఫత్ వుద్యమం ఉద్భవించింది. హిందూ ముస్లిం లేకమయ్యారు- ఐక్యభారతజాతి గర్జించింది.

ఈ ప్రజా వెల్లువను అణచడానికి రౌలట్ చట్టాన్ని ప్రవేశ పెట్టింది సామ్రాజ్యవాదం (మార్చి 1919). ఈ చట్టానికి వ్యతిరేకంగా దేశమంతటా తుపాను వీచింది - ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనాలు, పెద్దఎత్తున జరిగాయి.

ప్రభుత్వం ఎదురుదాడి చేసింది. ప్రజానీకాన్ని చిత్రవధ చేసింది. జలియన్‌వాలాబాగ్ హత్యాకాండను (ఏప్రిల్ 6 నుండి 13 వరకు) జరిపింది.

ఇంత జరిగినప్పటికీ కాంగ్రెసు నాయకత్వం తాను అవలంబిస్తున్న పోరాట వ్యతిరేక వైఖరిని మార్చుకో లేదు.

ప్రజలుమాత్రం ముందుకు సాగిపోతూనే వున్నారు. ఆర్థిక దుస్థితి వచ్చి అగ్నిలో ఆజ్యం పోసింది. బ్రిటిషు ప్రభుత్వం, యుద్ధంలో కలిగిన నష్టాన్ని భర్తీచేసుకోడానికి, దేశాన్ని మరింత దోచుకోడానికి పూనుకుంది. స్వదేశ వస్తులపై ఎగుమతి సుంకాలు పెంచింది. విదేశవస్తువులపై దిగుమతి సుంకాలు తగ్గించింది. ఎన్నోస్వదేశ పరిశ్రమలు యీ దెబ్బకు తట్టుకోలేక దివాలా తీశాయి-మిల్లులుమూత పడ్డాయి. నిరుద్యోగం ప్రబలింది.

కార్మిక సమ్మెలు విజృంభించాయి. 1920 లో 200 సమ్మెలలో 15 లక్షలమంది కార్మికులు పాల్గొన్నారు.

వ్యవసాయాదాయం క్షీణించింది. దానికి తోడు ప్రభుత్వం, భూమి శిస్తు పెంచింది. జమీందారుల, భూస్వాముల నిలువు దోపిడితో విసిగి, వేసారిన రైతాంగం తిరుగుబాటుకు సిద్ధంగావుంది.

## విప్లవాగ్ని:

ఈ ప్రజా విప్లవజ్వాల, బ్రిటిషు ప్రభుత్వాన్నికూలద్రోయడంతోఆగుతుందా? బూర్జువా వర్గాన్ని బ్రతకనిస్తుందా? ఏ ప్రజాశక్తి తెల్ల దోపిడి వర్గాన్ని రూపుమాపుతుందో, ఆ దే ప్రజాశక్తి నల్ల దోపిడివర్గాన్నికూడా హతమార్చదా? జాతీయ బూర్జువావర్గానికిది బాగా తెలుసు అయితే — ఎదురీదడమా? కాదు. ఆపితే ఆగేట్టులేరు ప్రజలు - ఏంచేయడం?

ప్రజా శిబిరంలోనే వుండాలి. వుద్యమాన్ని తనచేయి జారిపోకుండా అరికట్టాలి. అందుకని ప్రజలలో ప్రజ్వలిస్తున్న విప్లవాగ్నిని పెడ మార్గం పట్టించడానికి ప్రయత్నించింది.

1920 సెప్టెంబరు కాంగ్రెసు మితవాద కార్యక్రమాన్ని నిర్ణయించింది. ఉద్యమానికి అనేక అగడ్తలు అమర్చింది. ఉన్నతవర్గాల వ్యక్తులకు మాత్రమే వుద్యమ పరిమితి నియమించింది. ప్రజానీకం వుద్యమంలో పాల్గొనకుండా 'గిరిగీసి' పెట్టింది.

"బిరుదులు వదులుకోవడం - న్యాయ

స్థానాలు, ప్రభుత్వ విద్యాలయాలు, శాసనసభలను బహిష్కరించడం - రాట్నం తిప్పడం-" ఇదే విప్లవ కార్యక్రమంగా యిచ్చింది కాంగ్రెస్ నాయకత్వం.

ప్రజానీకం యీ "గిరి గీత"లో చేతులు ముడుచుకొని కూచోలేకపోయింది, కట్టలు త్రెంచుకొని ప్రవహించింది ప్రజావాహిని. "అస్సాం - బెంగాలు రైల్వే సమ్మె: మిడ్నపూరు (బెంగాలు) శిస్తు నిరాకరణ; మన్యం, మాప్లా తిరుగుబాట్లు; అకాలీ వుద్యమం; పంజాబు సైనిక తిరుగుబాట్లు" జరిగాయి.

## కమ్యూనిస్టు ప్రణాళిక

విప్లవాన్ని కొనసాగించడమే కాంగ్రెసు వుద్దేశమయితే - కేవలం ప్రదర్శనాలపై ఆధారపడితే నిష్ప్రయోజనం. కార్మిక, కర్షకసంఘాల కార్యక్రమమే కాంగ్రెసు కార్యక్రమంగా తీసుకోవాలి. అప్పుడే ప్రజానీకమంతా కాంగ్రెసును అనుసరిస్తుంది. ప్రజానీకమే పోరాటానికి వెన్నెముక - తమ జీవిత హక్కులకోసం, పోరాడుతున్నామనే చైతన్యంతో, ప్రజానీకం ఒక్కుమ్మడిగా స్వాతంత్ర్య సమరరంగంలో దూకుతుంది. అప్పుడే సామ్రాజ్యవాదాన్ని దావగొట్టగలుగుతాం...."అని అహమ్మదాబాద్ కాంగ్రెసు (1921)కు విజ్ఞప్తి చేశారు కమ్యూనిస్టులు తమ ప్రణాళికలో.

జిల్లాలకు జిల్లాలే కదిలాయి. శిస్తు నిరాకరణకు అనుమతి యివ్వాలని కాంగ్రెసు నాయకత్వంపై ఒత్తిడి సాగింది.

ఈ ప్రజావెల్లువను చూచి, గుంటూరుజిల్లా కాంగ్రెసునాయకత్వం వుత్సాహపడింది. పల్నాడు పెదనందిపాడులో శిస్తునిరాకరణకు పిలుపు యిచ్చింది. గోదావరి, కృష్ణాజిల్లాలలో కూడా శిస్తు నిరాకరణ జరిగింది.

## పల్నాడులో దోపిడీ విధానం

పల్నాడుతాలూకాలో 91 గ్రామాలున్నాయి. 1,92,039 జనాభా. మూడు తాలూకాలంత వైశాల్యం. పాలరాయి, సిమెంటురాయి, ఇనుపగనులున్నాయి. విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి

## వెనటూరి పరంధామయ్య

చేయగల ఎత్తిపోతల జలపాతం వుంది. వేలకొలది ఎకరాలుగా సారవంతమయిన భూమి వుంది. కాని కూటికీ గుడ్డకూ మొగమువాచిపోవలసినదుర్గతి పట్టింది. పల్నాడుకు నీటిసదుపాయాలు, వ్యవసాయ సౌకర్యాలు కల్పించబడలేదు. పూర్తిగా వర్షాధారం వల్లనే జీవనం. సకాలంలో వర్షాలులేక పంటలుపోవడం కరువు కాటకాలు రావటం పరిపాటయిపోయింది.

పండినా ఎండినా శిస్తు వసూలు తప్పదు. దీనికితోడు గ్రామాధికారుల దోపిడీ విపరీతం. సాలుసరి మామూళ్లు అధికారుల పశువులకు మేత, కుటుంబాలకు పాలు, పెరుగు, నెయ్యి; అడవి పుల్లరి పశువుకు రు 2-0-0 లు వసూలు చేసేవాళ్ళు. ఫారెస్టుగార్డులకుపోలీసులకుప్రత్యేక మామూళ్లు. వూళ్లో కోళ్లబ్రతికే అవకాశం లేదు. 100 కి 1 చొ. మేకలను యిచ్చుకోవాలి.

ఈదోపిడీని సహించలేక పోయాడు హనుమంతు. మించాలపాడు ప్రాంతాన్ని దోచుకుంటున్న కోలుకుట్లకరణానికి వ్యతిరేకంగా ప్రజలను సంఘటితపర్చాడు. కరణం రాజీనామా చేసి అరికట్టాడు. అధికారుల మామూళ్ళు మానేశారు. అధికారుల కంటిలో నలుసయ్యాడు హనుమంతు.

## శిస్తు నిరాకరణ

పల్నాడు పెదనందిపాడులో శిస్తునిరాకరణోద్యమాన్ని సాగించాలని నిశ్చయించుకున్నారు జిల్లాకాంగ్రెసు నాయకులు. పల్నాడుకు కబురుచేశారు. ప్లాను నిర్ణయించలేదు. ప్రజలను సంఘటితపర్చలేదు. కాని అంతకు ముందే యెదురుచూస్తున్న పల్నాటిప్రజలు వెంటనే పిలుపునందుకున్నారు. ఒక్కసారిగా స్వాతంత్ర్యజ్వాల రగిలింది. ఏ గ్రామానికా గ్రామం సమావేశమై నిరాకరణకు తీర్మానించుకున్నారు. నాయకులు రాకపోయినా తమకు తామే నాయకత్వం వహించారు. ఏవిధంగానయినా బానిసపంకెళ్ళను తెగగొట్టాలనేదీక్ష పరాయిప్రభుత్వంపై వున్నద్వేషం మరింత పురిగొల్పింది.

1921 జనవరి ఆఖరుకు పల్నాడంతా విప్లవశిబిరంగా మారిపోయింది. మించాల

(మిగతా 12 వ పేజీలో)

(3 వ పేజీ తరువాయి)

యువజన విద్యార్థి ఉద్యమాల పత్రికగా నిర్మించిన పోరాట సాంప్రదాయాలను ముందుకు తీసుకొని పోతామని ప్రతిజ్ఞ చేస్తున్నాం.

తమ న్యాయసమ్మతమైన హక్కులకొరకు జరిపే ప్రతి వర్గపోరాటాన్నీ 'నవయుగ' బలపర్చుతుందనీ; ఇట్టి పోరాటాలకు అండగా ఆంధ్రయువకులను,విద్యార్థులను సమీకరిస్తుందనీ ప్రతిన బూనుతున్నాం.

నూతన ప్రజాతంత్ర కార్యక్రమంతో నడుపబడుతున్న వీర తెలంగాణా పోరాటాన్ని 'నవయుగ' బలపర్చుతుంది. వాడవాడలా ప్రచారం జేస్తుంది. తెలంగాణా విప్లవ పోరాటాన్ని ఆంధ్ర, యువకులకు, విద్యార్థులకు ఆదర్శంగా 'నవయుగ' వారిముందు ప్రదర్శించుతుంది. నైజాం నవాబు ఫాసిస్టుపాలనా నిర్మూలనానికి ఆంధ్రప్రజల సమీకరిస్తుంది.

ఆంధ్ర యువకులు నేటి జమీందారీ, పెట్టుబడిదా చక్రబంధంనుండి బయటపడుటకు 'నవయుగ' మార్గం చూపు తుంది. నూతన ప్రజాతంత్రం కొరకు యువకుల పోరాటాలకు నాయకత్వమువహించి 'నవయుగ' నడుపుతుంది. యువ జన, విద్యార్థి ఉద్యమాల ఐక్యతను నిర్మించుటకు కృషి జేస్తుంది. ఉద్యమ విచ్ఛిన్నకులను చీల్చిచెండాడుతుంది. విచ్ఛిన్న బూర్జువావర్గ రాజకీయాలను యువకులలో బట్ట బయలు జేస్తుంది.

ఈ పవిత్రాశయాలను ఆదర్శంగాగొని కృషిజేసేఆంధ్ర యువకుల, విద్యార్థుల ఏకైక పక్షపత్రికైన 'నవయుగ' ను ఆంధ్రప్రజలు, విద్యార్థులు, యువకులు ఆదరాభిమానాలతో పోషించుతారని—తమ కర్తవ్య నిర్వహణలో తోడ్పడుతారని ఆశించుతాం

# దొరల రాజ్యంలో

అమెరికాలో నీగ్రోజాతివారుండే రాష్ట్రాల్లో ఆల్బామా ఒకటి. పత్తి పంటకి, వస్త్రపరిశ్రమకి పెట్టింది పేరు ఆ రాష్ట్రానిది. అందులో ఓహియో పెద్ద పట్టణం. పరిశ్రమలు-వ్యాపారం ఎప్పుడూ కళకళలాడుతూవుంటాయి. సుందరమైన భవనాలు, పార్కులు, విద్యాలయాలు ఒకటేమిటి-నాగరికతకి పునాదులనుకొనేవన్నీ పట్టణంలో కన్పిస్తాయి.

జెస్సీ అలాంటి భాగ్యసీమలో పుట్టాడు. అతడు రంగుజాతి బిడ్డ. అయితే ఏం. రంగుజాతులకు హోదాను కల్పించి తెల్ల నల్ల సమానత్వాన్ని సృష్టించాలని ఘోరు ఘోరున అఘోరించే పెద్ద మనుష్యులే పరిపాలకులు. ప్రతి రాష్ట్రంలోనూ - అక్కడ నీగ్రోజాతివారే ప్రజలందరూ అయినా - మంత్రి దగ్గరనుంచి దఫేదారుదాకా తమరే ఉండి సంస్కృతి ప్రచారం చేస్తున్నారు.

అల్బామారాష్ట్రంలోనూ వారే అధికారులు. ఓహియోనగర పరిపాలన వారివిధ్యుక్తధర్మం. ఒక్కసారిగా దొరలపిల్లలతో చదువుకుంటే సంస్కృతి అంతా అర్థంకాక తికమకపడ్తారు పాపం అని, రంగుజాతి నీగ్రోబిడ్డలకి ప్రత్యేకంగా వీధిబడులుపెట్టారు. అవికూడా ఎక్కువైతే క్రమంతప్పి జాతిసంక్రమం జరుగుతుందేమోనని నీగ్రోజాతి రక్షణకై అక్కడోబడి, అక్కడోబడి పెట్టారు. లక్షల రంగుజాతి యువకు లందరికీ ఉన్నదల్లా ఒకటేకాలేజీ. నీగ్రోలకు విజ్ఞానభిక్షకోసం పెట్టిన ఒకవీధి బడిలో చదువుకునేవాడు జెస్సీ. తల్లీతండ్రీ కూడ చెమటోడ్చి కష్టిస్తే పిల్లాజెల్లా తిండికి చాలీచాలని ఆదాయం. అందుకని జెస్సీ చిన్నతనంలోనే వీధిబడిచదువుకు తోడు మునిసిపాలిటీలో నౌఖరు కుర్రాడుగా పనిచేసేవాడు. అతనికిచ్చే నాలుగునలుసులూ కళ్ళచూసి తల్లి కొడుక్కి మంచిభవిష్యత్తు ఉండాలని లోలోపలే దేవుణ్ణి ప్రార్థించేది.

జెస్సీకి ఎప్పుడూ పరుగెత్తటం, దూకటం, సాములుఅంటే మహాసరదా, తండ్రిని వేపుకుతిని అప్పుడప్పుడు సినిమాకికూడా వెళ్ళేవాడు. సినిమాలుకూడా అనాగరిక నీగ్రోజాతికై ప్రత్యేకంగా ఉన్నాయి. వారు, దొరల హాలులో కూర్చొని కరాబుచేస్తారాయెమరి. మెల్ల మెల్లగా నాగరికత అలవాటు పడాలిగామరి. అందుకని వారికోసం ప్రత్యేకంగా హాలు కట్టారు. అర్థంఅయేందుకు వీలుగా వింత వింత జంతువుల సినిమాలు, భూకంపాలూ జూపే వారు. ఇంకా క్రీస్తుదేవునిమహిమ, ఆర్చిబిషప్ గొప్పదనం, ఇవేమిటి నాగరికత ప్రబోధచిత్రాలన్నీ ప్రత్యేకంగా ఈరంగుజాతి రంగును కడిగేసేందుకు తీసి చూపించేవారు. ఆహాలు యజమానులు, చిత్రనిర్మాతలు తెల్లదొరలే. మాటవరసకి-అసలు పందేభూములు పనిచేసే మరలు-అన్నీ వారివేగా. వారుమాత్రం బంగారం తింటున్నారా! ప్రజలందరూ పస్తులు పడుకోకుండా ఎన్నోపరిశ్రమలు పెట్టారు! లేకపోతే జస్సీకుటుంబానికి వారానికి యేడు డాలర్ల జీతం ఎక్కడనుంచి వస్తుంది,

ఈ మధ్య కొంతమంది బయలుదేరి తిండీ, బట్టా, తలదాచుకునేందుకు ఇల్లూకావాలంటే వారానికి కనీసం 20 డాలర్లేనా కావాలని ప్రచారం ప్రారంభించారు. ఎందుకనరు. అసలు వారిలో అమెరికనురక్తంలేదాయిరి. వారునాన్-అమెరికనులు. అంటే మిశ్రమమానవులు. వారిని దేశాన్నుంచి బహిష్కరించి, అమిరికను రక్త పవిత్రతను కాపాడుతున్నారు అమెరికను తెల్లదొరలు. అసలు జెస్సీ కుటుంబంలాంటి కుటుంబాలను నాన్ - అమెరికన్లనుంచి రక్షించాల్సిన బాధ్యత, భారం తమతలపై ఉందని వారికి తెలుసు.

జెస్సీ వీధిబడి చదువు పూర్తిచేశాడు. అతనికి కళాశాలలో చదవాలని కోరిక గలిగింది. ఆటగాళ్ళలో మేటి కావాలని ఉబలాట పడేవాడు. ఎప్పుడు ఈ విషయం ఎత్తినా తండ్రి తప్పించుకు తిరిగేవాడు సాయంకాలం విద్యార్థుల ఆటలు పందేలుచూస్తే జెస్సీకి కళాశాలలో చేరాలనే కోరిక ఎక్కువయింది. రోజూ తనూవెళ్ళి ఆటల పోటీలలో పాల్గొని మేటి అనిపించుకోవాలి. చివరకు ఒక రోజున తండ్రితో పోట్లాడాడు - తను తప్పక చదువుతానని, తండ్రిఏమీ మాట్లాడక ప్రపంచ పర్యటన చేసిన విఖ్యాత నీగ్రోనాయకుడు పాల్ రాబ్సన్ రాసిన వ్యాసాలను చదవమన్నాడు.

జెస్సీకి ఇప్పుడు అర్థమయింది. ఇదివరకల్లా ఏమిటో ఏమిటో ఊహించుకునేవాడు. రాబ్సన్ అంతటి ప్రఖ్యాతగాయకుడు, నీగ్రో అవటంవల్ల సభ్యత, సమానత, సభ్యత,

అని మొరిగే అమెరికను తెల్లదొరల కంటికి క్రిమిగా కనిపించాడు. ఇక తనబోటి వారిగతి.... రాబ్సన్ వ్యాసాలు చదివినకొద్దీ దేశదేశాల ఆచారాలు మర్యాదలు తెలియటం ప్రారంభించాయి. 'రంగుభేదం లేదు. అందరికీ విద్య —' వాక్యం పూర్తిగా చదవకుండానే ఎగిరి గంతేశాడు. 'పాపం చివరికి' అని అమలు జరిగేది ప్రస్తుతం సోవియట్ దేశంలోనే. అమెరికాలాంటి ధనికవర్గ పాలక దేశాలలో సోషలిజం వచ్చేదాక రంగుజాతుల గతి ఇంతేనని' చదువుకుని నీళ్ళు కారిపోయాడు. చదువులేక - వ్యాయామం లేక - ఆటలు లేక అతడు మనోవ్యధలో క్రుంగిపోయాడు.

తల్లి, జెస్సీని చూచి చాలా దుఃఖించింది. కళాశాలలో - అర్ధకడుపుతో తాము మాడియైనా

# జాత్యహం

సరే అని - జేర్పించింది. జెస్సీ సంతోషంతో చదువుతోపాటు ఆటలలో ఎక్కువ శ్రద్ధ తీసుకునేవాడు. పరుగు, దూకట, మొదలగువాటిని ప్రత్యేకంగా ప్రాక్టీసు చేసేవాడు.

రోజులు గడిచినకొద్దీ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. రెండవ ప్రపంచయుద్ధం తప్పక జరుగుతుందని రూఢి అయిపోయింది. జర్మనీలో హిట్లరు అధికారం రంగుజాతుల మీద విషం కక్కుతోంది. అమెరికాలోకూడ పేదల జీవితం దుర్భరమైపోయింది. వచ్చే ఏడు డాలర్లతో జీవితం గడపటమే కష్టంగా ఉంది జెస్సీ కుటుంబానికి. ఇక చదువుసంగతో మరి - జెస్సీకి చదువులోనూ ఆటలలోనూ ఉన్న శ్రద్ధను చూచి తల్లి ఎన్ని కష్టాలపాలైనా అతనిని కళాశాలకు పంపుతూనే ఉంది. ప్రభుత్వ సహాయంకూడా అర్థించింది. కాని ప్రభుత్వం దృష్టిలో వారానికి ఏడు డాలర్లు సంపాదించే కుటుంబానికి ఆర్థిక సహాయం అనవసరం. వారు స్వశక్తిమీదే ఆధారపడాలి అని అధికార్ల అభిప్రాయం.

1936 వ సంవత్సరం జెస్సీ జీవితంలో

హరుపురానిది. 22 సంవత్సరాల యువకుడు. రాష్ట్రానికంతకీ పందేలలో మొదటివాడు. చివరికి అంతర్జాతీయ పందేలకు వెళ్ళేందుకు వీలు చిక్కింది. రంగుజాతికిచెందిన తానువెళ్ళటమంటే తెల్లదొరల ప్రత్యేకనాగరికతకు ఎంతో నష్టమట. అయినా తప్పలేదు. అతనికెదురు నిల్చేవారెవరూ లేకపోయిరి పందేలలో పాల్గొనేందుకు అమెరికన్ జట్టుతో బెర్లిన్ బయలుదేరాడు.

అతనిది మెలికలకండల వస్తాదు శరీరం కాదు. 5 అ. 10.5 అం. పొడుగు, విశాలమయిన ఛాతీ, నరాలపుష్టితో సున్నని విదుపాటి కాళ్ళతో సంగీతబాణీలోనా అన్నట్లు కట్టుతప్పకుండా శరీరానికి కష్టంలేకుండా ఎంతోహాయిగా పరిగెత్తేయువకుడు. కాఫీరంగు మొఖంతో ఎప్పుడూ చిరునవ్వుతో గబగబా గంభీరంగా మాట్లాడుతాడు. బెర్లిన్‌నుగురించి అనేక కలలుకంటూ ప్రయాణం సాగించాడు.

జర్మన్‌జాతి కానివారిని సహించనిదేశం,

# కారానికి



అందులో రంగుజాతివాడు ప్రత్యేకంగా నీగ్రో, జెస్సీ అంతర్జాతీయ పందేలలో నాగరికులను కొనే తెల్లవారితో పోటీయా. నాజీల విష ప్రచారం అంతులేకుండా సాగింది. కాని పందేలు చూడటానికివచ్చిన లక్షల ప్రేక్షకులకు ఆశ్చర్యం కలిగించి సమ్మోహితులను చేశాడు జెస్సీ.

సోమవారం 'పరుగు' పందేలు ప్రారంభమయాయి. పది నిమిషాలలోనే 'అందరినీ ఆకర్షించాడు. నూరుమీటర్ల పరుగును పరుగగా 10. 3, 10. 2, 10. 4, 10. 3. సెకండ్లలో నాలుగుసార్లు పూర్తిచేశాడు. రెండవసారి పూర్తిచేసిన 10. 2. సెకండ్లు 'గాలి వాటం' వల్ల అని ప్రపంచ రికార్డుగా గుర్తించక పోయినా వచ్చిన పందెగాళ్ళలో మేటి అనిపించుకున్నాడు.

మరునటిరోజు మంగళవారం 'పొడుగు దూకుట' పందేలు. 8.06 మీటర్లు (26 అ. 5¼ అం.) దూకి కొత్తరికార్డును సృష్టించాడు జెస్సీ. కాని 1935 ఆగష్టులోనే 18 13 మీటర్లు (26 అ. 8¼ అం.) దూకాడు. అందువల్ల అతనుదూకిన 8.13 మీటర్లే ప్రపంచరికార్డుగా గుర్తించబడింది.

తర్వాత 'రెండువందల మీటర్ల పరుగు'ను పరుగగా 21.1,21.1,20.7 సెకండ్లలో పూర్తిచేసి 20.7 ను ప్రపంచరికార్డుగా చేశాడు. ఇవికాక నాలుగో విజయం '400 మీటర్ల అంచె పరుగు'లో సంపాదించేడు. నాలుగు విజయాలకి నాలుగు బంగారు పతకాలను బహుమతిపొంది, ప్రపంచంలో ఎథిలిటిక్ ఛాంపియన్ అనిపించుకున్నాడు. పందేలను చూచిన లక్షలప్రజలు-వారిలో జర్మన్లే అధికసంఖ్యాకులైనా-నాజీలెంత విషప్రచారంచేసినా-అందరూ జెస్సీజూపిన నైపుణ్యానికి ముగ్ధులయి అతని విజయానికి జయజయ ధ్వానాలు చేశారు.

మేటి అనిపించుకొని యూరప్ అంతా అమెరికన్‌జట్టుతో పర్యటన చేశాడు. అనేక మంది వృత్తి ఆటగాడుగా రమ్మని ఆహ్వానించారు. ప్రదర్శనాలలో నిపుణినిగా ఇతనిని తీసుకుని కొల్లలుగా డబ్బు ఆర్జించాలని అనేకులు అసంఖ్యాకంగా ప్లానులువేశారు. చివరకు హాలీవుడ్ ఫిలిం నిర్మాతలు నటునిగా రమ్మని ఆహ్వానించారు.

అతను వేటినీఒప్పుకునేందుకు సిద్ధపడలేదు. ఇంటికి పోయి ఆలోచించి నిర్ణయానికి రాదలచాడు. ఇంగ్లండులో ఎంపైరు జట్టుతో పోటీచేసినతర్వాత అతనిజట్టుతోపాటు స్వీడను వెళ్ళలేకపోయాడు. తెల్ల అధికారుల గుండెలలో కాఫీరంగు జెస్సీని చూచినప్పుడు గురగుర బయలుదేరింది. వంశన్కృతిజాతులలో గందరగోళంరేగింది. 'నాగరికులలో మేటి ఆర్యజాతుల హోదాకు ఇదితలవంపు' గోల ఎక్కువయింది. చివరకి నెల నీగ్రోజాతి కాఫీరంగు జెస్సీని తెల్ల అమెరికా ఒలింపిక్ జట్టునుంచి తొలిగించ

యస్. టి. రంగాచారి

జాత్యహంకారానికి బలి జరిగింది. కొంత కాలం వరకు జెస్సీ డ్యాన్సులుచేసే జట్టుతో తిరిగాడు. ఆర్థికచిక్కులు ఎక్కువయాయి. కళాశాల చదువు మట్టిగలిసింది. పందేలలో

(మిగతా 27వ పేజీలో)

# ఎథెలిటిక్ జెస్సీ బలి

# ఆంధ్రలో పారిశ్రామి


## ఆంధ్ర శాస్త్రీయ పరిశోధ

యుద్ధం పూర్తి అయిందో లేదో ప్రపంచజాతులన్నీ యుద్ధకాల పరిశ్రమలన్నిటినీ ప్రజోపయోగకరవస్తువులను నూతన శాస్త్రవిజ్ఞానాన్నంతటినీ ఉపయోగించి తయారు చేసేందుకు ఇతోధికంగా ప్రణాళికలు వేస్తున్నారు. యుద్ధానంతర ప్రణాళికలు తయారు చేయటంలో రాష్ట్ర ప్రభుత్వాలు ఇండియా ప్రభుత్వంకూడా వెనకంజ వేయటంలేదు. కాని ఈ ప్రణాళికలు ఎంతవరకు జయప్రదమౌతాయి అనేది చిక్కుసమస్య. భవిష్యత్తే దాన్ని నిర్ణయించాలి. మద్రాసురాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రిసిటీ అభివృద్ధికి పెద్ద ప్రణాళిక నొకదానిని తయారు చేసింది. అది అమలు జరిగితే ఎంతవరకు ప్రజలు దానిని ఉపయోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందుతారనే విషయముమీద, ప్రణాళిక విజయం ఆధారపడి ఉంటుంది. ప్రజోపయోగం ముఖ్యంగా పారిశ్రామిక పెంపుదలమీద ఆధారపడి ఉంటుంది. గనక ఎంతవరకు 'పవర్‌ను యంత్రాగారాలను నడుపుటకు ఉపయోగించగలమో ఆలోచించాలి. మామూలు గృహ ఉపయోగములలో ఖర్చు అయ్యే పవర్ చాలా తక్కువ, మిగతాదంతా పరిశ్రమల అభివృద్ధికి ఉపయోగించాలి.

వ్యక్తులచేతులలో పరిశ్రమలు ఇంకాఉన్న మనదేశంలో జాతీయ అభివృద్ధికి ఆర్థిక వ్యాపారసౌష్టవంఏర్పడాలంటే ప్రణాళికలు ప్రభుత్వమే నెమ్మదినెమ్మదిగా అమలు జరుపబూనుకోవటం అంతతేలికైనదీ మంచిదీ కాదేమో. ...చంలోని ఇతరఅభ్యుదయ దేశాలప్రజల ...ణంతో సరితూగేందుకు వ్యక్తులు, ...ంస్థలు, ప్రభుత్వము కలిసి ప్రణాళిక ...ప్రదం చేయబూనటం మంచిది.

...దేశమైనా పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే, యంత్రాలను కొనేందుకు డబ్బు కావాలి. ముడిపదార్థాలు కావాలి. చౌకగా పవర్‌రావాలి. రాకపోకల సౌకర్యాలుండాలి. కృష్ణాగోదావరి జీవనదులు ప్రవహించే ఆంధ్రదేశం వ్యావసాయికంగా అభివృద్ధిచెందింది. వ్యవసాయపు రాబడినుంచి వచ్చేమొత్తాలనే యంత్రాలను కొనేందుకు పెట్టుబడి డబ్బుగా ఉపయోగించాలి.

ప్రధానంగా పవర్‌ని ఇచ్చేవి నూనె, బొగ్గు నీరు. వీటిలో, నూనె, బొగ్గుకూడ ఆంధ్రదేశంలో దొరకవనేచెప్పాలి. రాకపోకలకయ్యే వ్యయంలో బొగ్గునుదిగుమతి చేసుకొనిపవర్‌గా ఉపయోగించటం కష్టసాధ్యం. దీనితోనే ఆంధ్రలో పవర్ విలువ మిగతా రాష్ట్రాలకన్నా, ప్రపంచంలోని అన్నిదేశాలకన్నా చాలఎక్కువగా కన్పిస్తుంది. జీవనదులు ఉన్నప్పటికి వాటినుంచి పవర్ తీసుకునే ఏర్పాట్లు ఇంతవరకు లేకపోవటం విచారకరం. తమిళ ప్రదేశాలలో మెట్టూరు, పాపనాశనము, పైకార అభివృద్ధి ప్రణాళికలలో వ్యవసాయం, పరిశ్రమలు అభివృద్ధి చెందుతూంటే, పవర్ తీసుకొనే జలాశయాలు ఉండికూడా, పవర్ కొరతవల్ల ఆంధ్రదేశం అభివృద్ధిలోకి రాలేకపోతోంది.



ర చ యి త

అయినా భవిష్యత్తు అంధకార బంధురము కాదు. రాయలసీమను రత్నాల సీమగా మార్చేతుంగభద్ర ప్రాజెక్టు ప్రణాళిక అమలు జరగబోతోంది. వైజాగ్ జిల్లాలో మాచ్‌కండ్ హైడ్రోఎలక్ట్రిక్ ప్రణాళిక, గోదావరి జిల్లాలో పోలవరండామ్ ప్రణాళికలు తయారు చేయుటకు ఏర్పాట్లు జరిగాయి. తుంగభద్ర పాజక్టు అమలు జరుపుటకు చురుకుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. దానివల్ల ప్రస్తుతం బెజవాడ, వైజాగ్ కేంద్రాలనుంచి వచ్చేకొద్దిపాటిపవర్‌తో నడపబడుచున్న పరిశ్రమలు అభివృద్ధి అయి ప్రాజక్టునుంచి వచ్చే పవర్‌తో విస్తృతంగా పరిశ్రమలు అభివృద్ధి అయే సూచనలున్నాయి. ప్రాజెక్టు పూర్తిఅయేలోగా బెజవాడ, వెజాగ్ థర్మల్ కేంద్రాలను అభివృద్ధి పరచి ఎక్కువ పవర్ వచ్చేటట్లు చేసేందుకు సూచనలు వస్తున్నాయి,

పవర్ కొరత తీరినంత మాత్రాన పరిశ్రమలు అభివృద్ధికా జాలవు. తయారయిన సరుకులు బజారులో ఇతర ప్రదేశాలలో తయారయిన వాటితో పోటీకి నిల బడగల్గాలి. ఆర్థిక దృష్ట్యా ఎక్కువగా దొరికే ముడిసరుకులు ఉపయోగించే పరిశ్రమలనే నెలకొల్పటం మంచిది. ముడిసరుకులు వ్యావసాయికంగా భూగర్భ గనుల నుంచి లభిస్తాయి. గనుల నుంచి మనకు వచ్చేదిచాలా తక్కువ. రాయలసీమలో మాత్రం అనేకంగా గనులు ఇప్పుడిప్పుడు బయట పడుతున్నాయి. అసలు ఆంధ్రదేశం యావత్తును ఇంతవరకుసరిగా పరిశోధించటం జరగలేదు. అదిజరిగితే మంచి ఫలితాలు రాగలవని నమ్మవచ్చు. తుంగభద్ర ప్రాజెక్టువల్ల వచ్చే పవర్ సద్వినియోగం చేసుకునేందుకు, పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలకై ప్రజలే ముందుకొచ్చి శ్రమనక పరిశోధించి భూగర్భలోహాలను బయిటికి తీయాలి.

### భారీ పరిశ్రమలు

ఈ పరిశ్రమలలో ఎక్కువభాగము ఉక్కు, ఇనుప పరిశ్రమలు. కాని ఇనుము ముడి లోహం ఎక్కువగా ఆంధ్రలో దొరకదు. కాని ఉక్కు పరిశ్రమకు అత్యవసరమైన మాంగనీసు వైజాగ్‌జిల్లాలో కావలసినంత దొరుకుచున్నది. ప్రస్తుతము ముడి మాంగనీసు అంతా ఇతరత్రా ఎగుమతై అక్కడి ప్రజలకు ఎవ్విధంగానూ లాభం కలుగుటలేదు. ముడి సరుకును రిఫైనుచేసి ఎగుమతి చేసిన రాకపోకల వ్యయం తగ్గుటయే కాకుండా అది ఒక పరిశ్రమగా అభివృద్ధిపొంది లాభములు ఎక్కువ వచ్చును.

### అల్యూమినియమ్ పరిశ్రమ

ప్రస్తుత యంత్రయుగంలో ఇనుముబదులు, అల్యూమినియమ్ చివరకు యంత్రపరికరాలకు కూడ వాడబడుచున్నది. విమానపరిశ్రమకు ఈలోహము అతిముఖ్యమైనది. విమాన సౌకర్యాలు ఎక్కువై ప్రయాణానికి ఇతోధికంగా ఉపయోగించే సూచనలు చాలాఉన్నాయి.

# కాభివృద్ధికవకాశాలు
## కుని అభిప్రాయాలు


శ్రీ ఐ. రామకృష్ణరావు
డి. యస్. సి. (లండన్)

రాయలసీమ జిల్లాలలో కావలసినంత అల్యూమినియమ్ దొరుకును. ఇప్పటికైనా దానిని భూగర్భంనుంచి వెలికితీసి పరిశ్రమలను స్థాపించటం అత్యవసరం, లాభదాయకము.

### సిమ్మెంటు పరిశ్రమ

కృష్ణా, గుంటూరు కొండలు లైమ్‌రాతికి ప్రసిద్ధములు. అప్పుడే రెండు ఫాక్టరీలు సిమ్మెంటును ఉత్పత్తిని చేయుచున్నవి. ఉన్న ఈరెండు సంస్థలను అభివృద్ధి చేసుకొనవలెను. ఇవికాక కర్నూలులో, మద్రాసు ప్రభుత్వం వారిచే100, 000 టన్నులు ఉత్పత్తి చేయు వేరొక సిమ్మెంటు ఫాక్టరీ నిర్మింపబడుచున్నది. మైకాపరిశ్రమ-మైకా ఎలక్ట్రికల్ లోహము.అందువలన దాని ఉపయోగములుకూడ విస్తృతములు. నెల్లూరు జిల్లాలో కావలసినంత దొరుకుచున్నది. కాని మాంగనీసు వలెనే ఇదికూడ ముడిపదార్థంగా ఎగుమతి అవుచున్నది. కన్‌డెనర్సు హీటర్సు మొదలగు ఎలెక్ట్రిక్ సామాగ్రి తయారుచేయు పరిశ్రమను స్థాపించటం అవసం. రాబోయే పవర్‌యుగంలో ఈ సామాగ్రి ఖర్చుచాలా ఎక్కువ అగును. ఈ పరిశ్రమ గృహ పరిశ్రమగాకూడ నడుపుటకు వీలున్నది.

సిరమిక్స్ పరిశ్రమ ఈ పరిశ్రమకు కావలసిన ముడి పదార్థాలు ఆంధ్రాలో చాలా ఎక్కువగా దొరుకును. ఈ స్టుకోస్ట్ సిరమిక్సుకంపెనీ అనేది స్థాపింపబడి చాలాకాలమైనా ఇప్పటిదాకా తయారైన సరుకులు బజారుకు రాలేదు.దానినిసరియైనపద్ధతులలోనడిపినబాగుండును. అదికాక ప్రభుత్వము గూడూరులో ఒక కంపెనీ స్థాపనకు ప్రయత్నించుచున్నది. రెండు కంపెనీలు పనిచేసినా ఆంధ్రదేశ అవసరములకు సరిపోయి అన్యప్రదేశ పరిశ్రమ ధాటికి నిలవగలవు. గాజు పరిశ్రమ :- పరిశ్రమకు కావలసిన ముడి పదార్థాలు బజారులో డిమాండు ఉన్నప్పటికీ ఆంధ్రాలోనేకాక దక్షిణ దేశంలో ఎక్కడా ఈ పరిశ్రమలేదు పరిశ్రమల అభివృద్ధికోనూ, రాసాయనిక లేబరేటరీల అభివృద్ధికోనూ, ఈ గాజు పరిశ్రమ అత్యావశ్యక మగును. ఇప్పుడిప్పుడే గోదావరిజిల్లాలో గోపాల్ గ్లాస్ ఫాక్టరీని, బందరులో ది సైన్‌టిఫిక్ గ్లాస్ ప్రొడక్ట్సును స్థాపించి పరిశ్రమ ప్రారంభానికి ఏర్పాట్లు జరగటం ఆనందదాయకం.



### వ్యవసాయ ముడిసరుకులపై ఆధారపడ్డ పరిశ్రమలు

భారత దేశంలో వ్యావసాయికంగా ఆంధ్రదేశముప్రముఖస్థానము అలంకరించి యున్నది.

రాబోవు ప్రాజెక్టుల నిర్మాణమువలన ఇంకా ఎక్కువగా తన స్థానము సుస్థిరము చేసుకొన
టమేకాక పారిశ్రామిక అభివృద్ధికికూడ ఎక్కువగా అవకాశములు కలవు.

### బియ్యపు మరలు

ఇవి ఎక్కువఉన్నప్పటికీ బియ్యమాడుటకు అయ్యేఖర్చు బొగ్గు, ఆయిలు దిగుమతి చేసుకొని ఉపయోగించటంవలన ఎక్కువగా అగుచున్నది. పవర్ ఉపయోగించి ఖర్చు తగ్గించి ఎక్కువగా ఈపరిశ్రమను అభివృద్ధిచేయవచ్చును.

### స్టార్చి

ఇది ఎక్కువగా వస్త్ర పరిశ్రమకవసరము. పత్తిపండే మన దేశంలో వస్త్రపరిశ్రమకు కావలసిన స్టార్చిని మనం ఇతరదేశములనుండి దిగుమతి చేసుకొనుచున్నాము.ఆంధ్రదేశంలో పండే పప్పుధాన్యపంటల నుంచి, బియ్యంనుంచి స్టార్చి తయారుచేసే పరిశ్రమను నెలకొల్పితే భారతదేశంలోని వస్త్ర పరిశ్రమాభివృద్ధికి దోహదం జరుగుతుంది.

### పంచదార

ఇప్పటికే చాలా ఎక్కువగా ఆంధ్రదేశంలో తయారవుతోంది. కాని తక్కువ రకముదై ఇతరప్రదేశాలలో తయారయేదానితో పోటీచేయలేకపోతున్నాం. యంత్రాలను అభివృద్ధి పరచి, తయారుచేసే విధానాలలో నేర్పరితనం ఉపయోగించి పరిశ్రమను అభివృద్ధి పరిస్తే ఆంధ్రదేశానికే కాక ఇతర రాష్ట్రాలకి కూడా ఎగుమతి చేసి లాభములు బడయవచ్చును. ఇందుతో పాటు పంచదార తయారులో మిగిలిన వేస్టు నుంచి పవర్, ఆల్కహాలును తయారు చేయవచ్చు. కొద్దిసం॥లలోనే పవర్ ఆల్కహాల్ ఉపయోగం ఎక్కువగును. దీనిని పెట్రోలుకు బదులు వాడుటకు సదుపాయముండుటచే, పెట్రోలుఉత్పత్తి (భూగర్భంలోదొరకక)తగ్గిపోవటంవల్ల,దీనినే కార్లదగ్గరనుంచి విమానాలదాక వాడుట జరు

(మిగతా 23 వ పేజీలో)

# బ్రిటిష్ సామ్రాజ్యవాదుల కుటిల నీతికి

(7 వ పేజీ తరువాయి)

పాడు ప్రాంతాన్ని ప్రజాసైనిక కేంద్రంగా మార్చాడు హనుమంతు. ఎవరూ శిస్తులు చెల్లించడంలేదు. ఉద్యోగులకు మంచినీళ్ళు యివ్వరు. గుడ్డలుతకరు. క్షౌరం చేయరు. బండ్లు కట్టరు. ఒకవూరినుండి మరోవూరికి బాట చూపించరు. ఎవరిపేరుఅడిగినా చెప్పరు. పిలిస్తే పలుకరు. ఉద్యోగస్తులతో మాట్లాడ డానికే అసహ్యించుకుంటున్నారు. గ్రామఅధి కారులు చేయగలిగిందేమీలేక ప్రభుత్వానికి మొరపెట్టుకుంటున్నారు. యేవిధంగానయినా చీలికలు కలుగజేసి పార్టీలు సృష్టించమని ప్రభుత్వ హుకుం. "మావల్లకాదుబాబో" అని మొర. పల్నాటి ఉద్యమాన్ని అణచడానికి రూధర్‌ఫర్డు (కలెక్టరు)ను నియమించింది ప్రభుత్వం. (మన్యం తిరుగుబాటును అణచింది కూడ యితడే.)

## ప్రభుత్వ దాడి

రామాపురం, పొందుగల, జెట్టిపాలెం, జంగమేశ్వరపాలెం మొదలైన గ్రామాలపై దండెత్తారు. రామాపురం సమీపంలో మిలిటరీని సిద్ధంచేశారు. ముందు ప్రజల్ని బెదిరించారు. మిలటరీని తీసుకొచ్చి కాల్చేస్తామన్నారు. అయినా రామాపురం ప్రజలు లొంగలేదు. పగలంతా గ్రామాధికారులద్వారా రాయబారాలు సాగించారు. అర్ధరాత్రివేళ గుర్రాలపై మిలటరీవచ్చి పడింది. అడ్డంవచ్చిన వారిని తొక్కించారు. చేతికందినవారినల్లా చావమోదారు. వూరుచుట్టూ తుపాకుల్తో సెంట్రీనిపెట్టారు. మనిషిబయటికి వెళ్ళటానికి వీల్లేదు. పొరుగూరి వాడు రావటానికి వీల్లేదు. గ్రామస్తులు ఒకచోట కూడ డానికవకాశంలేదు. ఎవరింట్లో వారిని బంధించి శిస్తుచెల్లించమని హింసిస్తున్నారు. ఆయింటి వాళ్ల చెల్లించారని యిక్కడ ఈ ఇంటివారు చెల్లించారని అక్కడ చెప్పసాగారు. అయినా లొంగలేదు ప్రజలు. తెల్లవార్లూ పోలీసులు విచ్చలవిడిగా ప్రవర్తించారు. ఇళ్లల్లో జొరబడి దోచుకున్నారు. స్త్రీలపై అత్యాచారాలకు పూనుకొన్నారు. స్త్రీలు తమ మానరక్షణకై ప్రాణాలకు తెగించారు. కాపాడుకోగల్గారు. ఒకస్త్రీని అమానుషంగా చెరిచారు పోలీసులు.

మర్నాడు వూరిబయటనిలవేశారు ప్రజల్ని. చుట్టూతుపాకుల్తో మిలిటరీ ఉంది శిస్తు చెల్లిస్తారాలేక మిమల్ని కాల్చివేయమంటారా అని అడిగారు; ప్రజలు నిస్సహాయ స్థితిలో నున్నారు. అన్ని గ్రామాలు లొంగిపోయి శిస్తులు చెల్లించారని ప్రచారంసాగించారు పోలీసులు. "మావూరు లొంగిపోయిందటూ" వూరికొక ప్రభుత్వ గులాములను ఏర్పాటు చేసి వార్తలు తెప్పించారు. రామాపురానికి అగ్నిపరీక్ష. ప్రజలు కాయశక్తులా గ్రహించారు. కాని పరిస్థితివేరు. నైతికశక్తి చెదిరింది. నాయకుల కోసం ఎదురు చూచారు. ఫలితంలేదు. గత్యంతరంలేక పోయింది. రామాపురం లొంగిపోయింది.

ఈ విధంగా గ్రామంతర్వాత గ్రామంపైదాడి ప్రారంభించాడు రూధర్‌ఫర్డు. ప్రజలను చావమోదారు. హింసించారు కొంపలన్నీ దోచుకున్నారు. స్త్రీలను చెరిచారు. నలుగురు స్త్రీలను పశువులవలే మానభంగంగావించారు. గ్రామగ్రామాన రు 5000 నుండి 10000 వరకు అక్రమ వసూళ్ళుచేశారు. రాక్షసరాజ్యం నృత్యంచేస్తోంది పల్నాడంతా. బజారులో మనిషి కనబడితే లాఠీలతో తలబగల కొడుతున్నారు. కాని దాడిచేయబడిన గ్రామాలు దప్ప మిగతా గ్రామాలేవీ యింకా లొంగలేదు. మించాలపాడుపై దృష్టినిల్పి ఉద్యమాన్ని సాగిస్తున్నారు. హనుమంతు గర్జన పల్నాడంతా మారుమ్రోగుతూనే ఉంది పల్నాటి ప్రజలు నాయకులవద్దకు రాయబారం పంపారు. "మమ్మల్ని యీవిధంగా విడిచిపెట్టడం మీకుతగునా? మామధ్యవుండి నడిపించవలసిన బాధ్యత లేదామీకు?" అని అడిగారు. కాంగ్రెసు నాయకులకు పల్నాడు పూసు పట్టడంలేదు. వెంకటప్పయ్య, వున్నవ లక్ష్మినారాయణ మొదలయిన నాయకులంత తమ శిస్తులను ముందే చెల్లించికూర్చున్నారు. తమపై కష్టలురాకుండా కట్టుదిట్టాలు చేసుకున్నారు. "మేమేం చేయగలం? శిస్తులు చెల్లించండి" అన్నారు. ప్రజలకు ఆశ్చర్యము వేసింది. కంచెగూడ చేనుమేసిందనుకున్నారు. హనుమంతును కలిసికొన్నారు. విషయమంతా చెప్పారు. "మన కాళ్ళమీద మనం నిలబడదాము. ఉద్యమాన్ని సాగింతా" మని ఉత్తేజపర్చాడు హనుమంతు.

## ప్రజలే నాప్రాణం

కొండలలోఉంది మించాలపాడు. వూరికి మూడువైపుల కొండలు. ఉత్తరవైపున అడవి ఉంది. చిన్నగ్రామం. 125 కుటుంబాలు మాత్రం ఉన్నాయి. గ్రామంలోఉన్న ప్రజలంతా ప్రాణం వున్నంతవరకు పోరాడాలనే ప్రతిజ్ఞ తీసికొన్నారు. హనుమంతు నాయకత్వాన నిలబడివున్నారు. చుట్టుపట్ల గ్రామాలన్నీ మించాలపాడు ననుసరించి వున్నాయి.

ముటుకూరు (కోలుకుట్లకు 4 మైళ్ళు) పై దాడి చేద్దామన్నాడు రూధర్‌ఫర్డు. అది లాభంలేదు ముందు మించాలపాడు పని పట్టించాలన్నాడు కరణం. ఇద్దరూ చర్చించుకున్నారు. రూధర్‌ఫర్డుకు మరొక ఉపాయం తోచింది. కరణాన్ని హనుమంతు వద్దకు పంపాడు.

కోలుకట్ల కరణం మించాలపాడు వచ్చాడు. ఒకరైతు కరణాన్ని అడ్డగించి ఎందుకొచ్చావని అడిగాడు. హనుమంతుతో మాట్లాడడానికివచ్చాను కొంచం కబురుచేయమన్నాడు. రమ్మనమని హనుమంతు నుండి కబురు వచ్చింది.

ఈ 4 ఊళ్ళూ కలిపి ఎస్టేటుగా చేస్తానన్నాడు. నిన్ను జమీందారుగా చేస్తాడు. పేష్కస్ నీ యిష్టమొచ్చినంత యివ్వు. వీలైనంతమటుకు ఎంతయినా వసూలు చేసుకోమన్నాడు.

"నేనా పదుపువృత్తికి పాల్పడను. ప్రజలను రాక్షసులకు వప్పగించి నేనొక రాక్షసుడనై ప్రజలను దోచుకోవాలన్నమాట. మీరు చేసిన దురాగతాలన్నీ నేనూ చేయాలన్నమాట.

"నేను ప్రజల ప్రాణాలు తీయలేను, ప్రజలే నా ప్రాణం, ప్రజలకు ద్రోహం చేయను." హనుమంతు కోపం పట్టలేకపోయాడు. లేచి పొమ్మని గర్జించాడు. కోలుకుట్లవచ్చి వెనక్కి తిరిగి చూచాడు కరణం.

# పలనాటి ప్రజల చెంపపెట్టు

## మించాలపాడుపై దాడి

ఆనాడు శివరాత్రి: ఆదివారం. 100 మంది మిలిటరీ ముందు నడుస్తోంది. రాఘవయ్య అనే సబిన్‌స్పెక్టరు, కరణం వెనుక నడుస్తున్నాడు అడవిగుండావచ్చి వూరికి దక్షిణానవున్న కొండ లోయలో బావివద్ద నీళ్ళకువచ్చిన పశువుల్ని ముట్టడించారు. తోలుకొస్తున్నారు. రైతులు అడ్డగించారు. సిపాయిలు బెదరించారు. కాని రైతులు చలించలేదు, లాఠీ చార్జీ చేశారు. రైతులు గాయపడ్డారు. ప్రక్కనేవున్న గుట్ట లెక్కారు. రాళ్ళవర్షం కురిసింది. టోపీలు ఎగిరిపడుతున్నాయి. సిపాయీలు తుపాకులు బారుచేసి కొన్నారు. ఇక బతకడం కష్టం. కాలుస్తాం ఏమంటారని సబిన్‌స్పెక్టరును అడుగుతున్నారు.

"వెనక్కి పారిపోయేదారి లేదు. వూళ్ళో నుంచే వెళ్ళాలి. వూళ్ళో రైతులు సిద్ధంగా వున్నారు. వారు నాలుగువైపులా ముట్టడిస్తారు. బతికిబైటపడలేం. అదిగాక హనుమంత చిక్కకుండా పోతాడు. అసలుపని చెడుతుంది" అన్నాడు కరణం. మిలిటరీ వెనకడుగువేసింది. రైతులు వెంబడిస్తున్నారు. వాగులవెంట రెండుఫర్లాంగులు వెనక్కి వచ్చారు పోలీసులు. తరుముకువచ్చిన రైతులు వూళ్ళో రైతుల్ని కలుసుకున్నారు. అంతా యుద్ధానికి సిద్ధమౌతున్నారు. పోలీసులు వూరుదాటి నూరుగజాలువచ్చి వాగులో నిలబడ్డారు. సబ్ఇన్‌స్పెక్టరు కరణాన్ని పిలిచి చెవిలో ఏదోచెప్పాడు.

కరణం ఊళ్ళోకివచ్చాడు. "వాళ్ళు దుర్మార్గులు, కాల్పులుచేయబోతే నేనే ఆపాను. జడిసిపోయారు హనుమంతువచ్చి రాజీగా రెండు మాటలుచెబితే వెళ్ళిపోతారు తరువాత మీయిష్టమొచ్చినప్పుడే శిస్తుచెల్లించవచ్చు" అన్నాడు కరణం. రైతులు నమ్మారు. హనుమంతు వద్దకు తీసుకెళ్ళారు. హనుమంతునకు నచ్చజెప్పాడు, కరణం తిరిగివచ్చాడు.

రైతులంతా వాగు-యిళ్ళమధ్యవున్న మెరకచేలో నిలబడ్డారు. పోలీసులు వాగులోవున్నారు. వాళ్ళకు 15 గజాలదూరంలో సబిన్‌స్పెక్టరు, కరణం వింటున్నారు. హనుమంతుకోసం ఎదురుచూస్తున్నారు.

6 అడుగులమనిషి. విశాలమయినరొమ్ము, పైకుబికిన కండరాలు, దట్టమైన కోరమీసం, తలపాగా, మించాలపాటిబెబ్బులి కన్నెగంటి హనుమంతు వస్తున్నాడు. రైతుల్ని వెంట తీసుకొని 50 గజాల దూరంలోకి వచ్చాడు హనుమంతు. చేనుదిగి వాగులోకొచ్చాడు.

'ఢాం' అని పేలింది, హనుమంతు కుడి డొక్క చీల్చుకుపోయింది. యెడమచేత్తో డొక్కను బిగబెట్టి కుడిచేయి పైకెత్తి "ఇంత ద్రోహంచేశారా." అని గర్జించాడు హనుమంతు. "ఢాం"అనిమళ్ళీ పేలింది. భుజం తెగిపోయింది హనుమంతు పడిపోయాడు

ఒక్కసారి రాళ్ళవర్షం కురిసింది టోపీలు యెగురుతున్నాయి. సిపాయిలు గాయపడుతున్నారు. చెవులు గింగురుమనేటట్లు 4 రౌండ్లు పేల్చారు హనుమంతు నౌకరు నేలకొరిగి చనిపోయాడు. రాళ్ళవర్షానికి తట్టుకోలేక ప్రజలవైపుకు వచ్చిన మిలిటరీ గుర్రాలమనిషి గుండుతగిలి చనిపోయాడు 10 మంది రైతులు గాయపడ్డారు. ప్రజలధైర్యం చెడిపోయింది. పరిస్థితి చేయిజారిపోయింది. కొండల్లోకి పారిపోయారుప్రజలు.

'దాహందాహం'అని కేకేశాడు హనుమంతు బోర్లపడిపోయిన హనుమయ్య (హనుమంతు అల్లుడు) లేచి కడవతో నీళ్లతెచ్చాడు పోలీసులు కడవ పగులగొట్టి వెంటబడి తరిమారు. హనుమంతు పెదతల్లి కూతురు దుత్తతో నీళ్లు తెచ్చింది. పోలీసులు ఆనీళ్ల త్రాగేసి ఆమెను గెంటి కింద పడేశారు.

"మంచినీళ్లుకాదు వుచ్చపోస్తాం" అన్నారు యిన్‌స్పెక్టర్, కరణం. హనుమంతు ఉరిమి చూచాడు. మాట్లాడలేకపోతున్నాడు. నాలుక పిడచగట్టింది. నోరుతెరచి నాలుకఆడిస్తున్నాడు. బూటుకాలుతో ముఖంపై తన్నాడు యిన్‌స్పెక్టరు కరణం పక పకనవ్వాడు.

7:30 గంటలయింది. ఇంకాకొనఊపిరితో వున్నాడు హనుమంతు. తుపాకి మడమతో గొంతుపై పొడిచారు. అనుమానం తీరేదాకా పొడిచారు. హనుమంతు ప్రాణంవిడిచాడు.

రాత్రంతా శవాన్ని వాగులోనే వుంచారు. ఉదయంకోలుకుల్ల తీసుకొచ్చారు. ఏవ్యాధివల్ల చనిపోయాడో తెలుసుకుందామని కాబోలు డాక్టరుతో శవపరీక్ష చేయించింది ప్రభుత్వం.

## విలువుదోపిడీ

మర్నాడు మరో 50 మంది సిబ్బందివచ్చి నది. వూళ్ళో జొరబడ్డారు. ప్రజలంతా కొండలలో ఉన్నారు. కాయలు ఆకులు తిని బ్రతుకుతున్నారు. నడవలేని వృద్ధులు, పిల్లలుమాత్రం మిగిలిపోయారు. పోలీసులు యిళ్ళల్లో జొరబడ్డారు సామాన్లన్నీ చిక్కారొక్కరుగా పారేస్తున్నారు. ఒక వృద్ధురాలు అడ్డగించింది. తలొకతన్నుతన్ని నిర్దాక్షిణ్యంగా బయటకు యీడ్చారు. పెట్టెలు పగులగొట్టారు. నగలు, డబ్బు కాజేశారు. పొగాకు, ధాన్యం వగైరా దోచేశారు. పెరుగు కడుపుపట్టినంత తాగారు, కుండలు పగలగొట్టారు. నెయ్యిముంతలు నింపుకున్నారు. ఇళ్ళన్నీ గుల్లజేశారు. మేకలను, కోళ్ళను కోసుకుతిన్నారు.

హనుమంతును కాల్చినవార్త తాలూకా అంతటా వెంటనే తెలిసింది, ప్రజల నడుము విరిగిపోయింది. నైతికశక్తి చితికిపోయింది, గత్యంతరంలేక శిస్తులు చెల్లించారు. ప్రతి గ్రామంలోను పోలీసులు విచ్చలవిడిగా దోచుకొన్నారు. గ్రామాధికారులు అదనపు వసూళ్ళు స్వేచ్ఛగాజేసి జేబులు నింపేసుకున్నారు.

నాలుగోనాడు కొండనుండి బయటికొచ్చారు ప్రజలు. వూరంతా నానాభీభత్సం చేయబడి ఉంది కొంపలన్నీ దోచుకోబడ్డాయి, 40మందిని అరెస్టుచేశారు. సగటున రు 150 జరిమానా విధించారు 6 మాసాలు కఠినశిక్ష నలబోతుల వెంకయ్యకు రు 200-0-0 జరిమానా. 9మాసాలు కఠినశిక్ష వేశారు నాగార్జున కొండవద్దనున్న నాగులవరంలో ముగ్గురుకి 6 మాసాలు కఠినశిక్ష వేశారు,

## హనుమంతు వాగు

హనుమంతువాగు మించాలపాడు కొండల్లో పుట్టింది. కోలుకుల్ల ప్రక్కనుండి ప్రవహించి

(మిగతా 27 వ పేజీలో)

# జంగ్ చైనాలో విద్యార్థుల తిరుగుబాటు

హరిన్‌షా
( ఫ్రీప్రెస్ జర్నలు ప్రత్యేకవిలేఖరి )

యుద్ధకాలంకన్నా ఎంతో ఎక్కువగా సైన్యానికి ఖర్చుచేస్తూ ఇండియాబడ్జట్ కొన్ని సంవత్సరములకు ఒకేసారిగా తయారుచేసినా కావలసివచ్చే డబ్బుకంటె ఎక్కువగానే అమెరికాప్రభుత్వం కొమిన్‌టాంగ్ చైనాకు దఫదఫాకి కొద్దినెలలలోనే ఇస్తోంది. యుద్ధసామగ్రి,అప్పులు,ఒకటేమిటిజంగ్‌ప్రభుత్వానికి కావలసినవన్నీప్రజాస్వామ్య రక్షణపేరిట ధారాప్రవాహంగా పంపుతోంది. నాల్గువేల అమెరికన్ సైనికాధిపతులు జంగ్‌సైన్యాలకు తర్ఫీదిస్తున్నారు. జపాన్‌తో యుద్ధకాలంకంటె ఎక్కువగా సైన్యాన్ని బలిష్టంచేస్తున్నారు.

ఎంతడబ్బు అప్పులపేరిట జంగ్‌చైనా చేరినా, నోట్లముమ్మరం జాస్తిఅయి డబ్బు విలువ తగ్గిపోతూంది. పరిశ్రమలు స్తంభించిపోయినాయి యుద్ధపరిస్థితులతో రాకపోకల మార్గాలు నాశనమయాయి. జీవనప్రమాణం అంతులేకుండా పెరిగిపోతోంది 1937 సం॥లో నూరుంటే 1947 కి నాల్గులక్షలయింది. జీవన ప్రమాణం చైనా డాలరువిలువ పూర్తిగా తగ్గి రూపాయికి:15000 డాలర్లు,అమెరికా డాలరుకు 50,000 చైనా డాలర్లు మారకంక్రింద యిచ్చే స్థితి వచ్చింది. ధరలు విపరీతంగా పెరిగి చివరకు దినపత్రిక 30 వేల చైనా డాలర్లు ఖరీదయింది బీదకూలీ రైతుల జీవితం దుర్భరమైంది ఆర్థిక సంక్షోభం గంట గంటకు తీవ్రమవుతోంది ప్రభుత్వం శిస్తులన్నీ డబ్బు రూపంలో నుంచి వస్తురూపంలోకి మార్చింది. దేశమంతా అరాజకం ప్రబలి, బలంగల గూండాలు అధికారం చలాయించటం ఎక్కువయింది, ఇట్టిపరిస్థితులలో విద్యార్థి ఉద్యమం చైనాలో విషమసమస్యలను ఎదుర్కోవలసి వచ్చిందంటే ఆశ్చర్యం ఏమీ ఉండదు.

నేవెళ్ళిన వారంరోజులలోనే దుర్భరవిషమ పరిస్థితులను నెట్టేస్తూ పొంగి పొరలిన ఆశా రేఖలు కనిపించాయి రాజకీయంగాముందంజ వేయుటం జరిగింది 1946 జూన్ 26 వతేదీ. పీపుల్సు ఫెడరేషన్ ఆధిపత్యాన విద్యార్థుల నాయకత్వంతో 50 వేల ప్రజలు ప్రదర్శనాలు జరిపారు. "అంతర్యుద్ధం ఆపాలి. అమెరికన్ సేనలు చైనావిడిచి వెళ్ళాలి" ఇదేవినాదాలతో షాంగే నగరం దద్దరిల్లింది. జంగ్ ప్రభుత్వానికి గుండెలదరి ప్రజావిప్లవవాహినిని కమ్యూనిస్టు ప్రేరేపణఅంటూ 'ఎర్రభూతాన్ని' పైకెత్తి నిరంకుశ ప్రవర్తనకు, దారితీశారు. జనరలిజ్మోకి వినతి చేసుకునేందుకు పంపబడ్డ ఏనిమిదిమంది 'శాంతిప్రతినిధులు'-ఏపార్టీకి చెందనివారైనా-



చైనానూతన ప్రజాస్వామిక నిర్మాత
మాసియంగ్

షైకవాన్‌లో జంగ్ రహస్య పోలీసులచేత చావచితుకగొట్టబడి ప్రాణాలతో బయటపడ్డారు. నాన్‌కింగ్‌లో ప్రఖ్యాత స్వతంత్ర దినపత్రిక 'సిన్‌మిన్‌పో'కి రాజకీయ విలేఖరిఅగు 'మిన్‌పు'కూడ 'శాంతిప్రతినిధిగా' రహస్య పోలీసుల దుండగాలకి గురిఅయింది.

అంతర్యుద్ధం. జాతినిర్వీర్యానికీ, అశేష కుటుంబాల విచ్ఛిత్తికి దారితీస్తోంది. చైనా యువలోకం భవిష్యత్తు తమదిగా చేసుకునేందుకు తుదిపోరాటం జరుపుతోంది. 1947 సం. విద్యార్థి ఉద్రిక్త ఉద్యమాలతర్వాత, జనరలిజ్మో హృదయపూర్వక ఆహ్వానముపై అట్లా వారే విచారణ సమయంలో చెప్పారులెండి—చైనా రక్షణకు ఉన్న వేల అమెరికన్ నావికులలో ఇద్దరు పీటా విశ్వవిద్యాలయ విద్యార్థిని మిస్, చుంగ్‌ని మానభంగం చేయటము జరిగింది. పీపింగ్, నాన్‌కింగ్, షాంగే, అన్ని పట్టణాల్లో విద్యార్థుల నాయకత్వాన ఈ ఘోర అవమానానికి ప్రతిగా ఉద్యమం బయలుదేరింది. అమెరికావారిచే పెట్టుబడి, ఉచిత వేతనాలిచ్చి నడపబడుచున్న కాలేజీ విద్యార్థులు 80% కాలేజీలు అటువంటివే అయినా—ఈ పోరాటంలో ముందుకురికారు. పదివేలమంది, విద్యార్థి విద్యార్థినీగణం, నాన్‌కింగ్‌లో అమెరికా రాయబారి ఇంటిని ముట్టడించి, అమెరికన్ సైనిక అవినీతి చర్యలకు సమాధానం ఇమ్మనీ, వెంటనే అమెరికన్ సైనికులను చైనా నుంచి పంపివేయమని డిమాండు చేశారు. నాతోపాటు నా కారులో వస్తున్న రష్యన్ వార్తాసంస్థ టాస్ ప్రతినిధులు సినెల్నికోవ్, వాల్డమర్‌లను, ఫ్రెంచి జర్నలిస్టు లోజవ్‌ను, అమెరికన్‌లని పొరపాటుబడి, కొంతమంది ఊరేగింపులోనుంచి మా కారుపై బడ్డారు. ముఖ్యంగా ఇండియా పత్రికా ప్రతినిధినైన నేను వారితో - అమెరికన్‌లలో - ఉన్నానని చెడతిట్టారు, నిజపరిస్థితులు తెలియజెప్పటం ఎంతో కష్టమయింది మాకు. ఉద్యమ తీవ్రతకు తట్టుతోలేక చివరికి చైనా ప్రజావాంఛకు తలఒగ్గక తప్పలేదు.

చైనానుంచి అమెరికన్ నావికులను తీసేశారు. ఘాతుక చర్యలు చేసిన అమెరికన్ పీటర్‌సన్‌కు యావజ్జీవ శిక్షవిధించారు. కాని కొద్దివారాలలోనే పీటర్‌సన్ అమెరికా పంపబడ్డాడు. అక్కడ స్వతంత్రుడిగాకూడ చేయబడ్డాడు. పైగా వచ్చే వార్తలనుబట్టి మళ్ళీ అమెరికన్ నావికులు సింగ్‌టో నౌకాశ్రయానికి దిగుమతి అయినట్లు తెలుస్తోంది.

రోజురోజుకీ పరిస్థితులు జంగ్ ప్రభుత్వ చేతులనుంచి జారిపోతున్నాయి. రాజకీయంగా

కమ్యూనిస్టులు బలపడుతున్నారు. వారి పాలసీ సరియైనదని రుజువవుతోంది. ఆర్థికంగా దేశంయావత్తులో సంక్షోభం ఏర్పడి, సుడిగుండంలో పడి గిరగిరాతిరుగుతోంది చైనా రాజకీయాలలో అమెరికన్‌వర్గాల పాత్రవల్ల అమెరికా వ్యతిరేకఉద్యమం బయలుదేరి, పెరిగి, అణచబడలేనంతగా పెద్దదై, చివరకు అంతర్యుద్ధ వ్యతిరేక ఉద్యమంగా మారింది. కుమిన్‌టాంగ్ తనచెప్పుచేతలలో యువజనోద్యమం పేరిట ఉన్న 'శాన్‌బూ' దళాలను సమీకరించి, రష్యా వ్యతిరేకవినాదాలతో చైనా సర్వస్వతంత్రాన్ని రక్షించాలని అరుపులు పెడుతూ ప్రదర్శనాలు చేయించింది. 1945 సంవత్సరం చైనా రష్యా సంధిప్రకారం పోర్టు ఆర్థర్‌లో నుంచబడ్డ రష్యన్‌సైనికులను ఆధారంగా తీసుకుని, చైనా సర్వస్వతంత్రం పేరిట అంతర్యుద్ధ వ్యతిరేకశక్తులను నాశనము చేయాలని జంగ్ ప్రభుత్వం యోచన. ఇందుకు 'శాన్‌బూ'దళాలను ఉపయోగించింది. వానిలో విప్లవ విద్యార్థి శక్తులకి గోముఖవ్యాఘ్రాలగు 'శాన్‌బూ' దళాలకి మధ్య పోరాటాలు ఎక్కువయాయి, ప్రతిచోటా చివరకు కాలేజీల్లో కూడ విప్లవ శక్తులకి అభ్యుదయ విరోధక పాసిస్టు శక్తులకు మధ్యవైరుధ్యం ఎక్కువయింది.

కాలేజీ విధ్యార్థిస్వపరిపాలనా సంఘాల ఎన్నికలలో రెండుశక్తులూ ముఖాముఖీ నిల్చాయి. జంగ్ కొమింటాంగ్ నియంతృత్వ ప్రభుత్వానికి వ్యతిరేకులు, అంతర్యుద్ధ వ్యతిరేక శక్తులు కలిసి, డెమాక్రాటిక్ లీగ్ పేరుతో జంగ్ సాయుధ'శాన్‌బూ' దళాలవారికి వ్యతిరేకంగా నిలబడి, అమోఘ విజయం పొందేరు. యుద్ధం రాకముందు విద్యాధికుల మెడ గౌరవము, ప్రాంతీయ వ్యవహారిక భాషాగేయాల యెడ ఆదరము ఉండేది. మంత్రులజీతం 600 డాలర్లయితే ప్రొఫెసరుజీతం 400 మొదలు 600 డాలర్లు వరకు ఉండేది. ఈరోజు చైనాలో వారిజీతాలు విదేశీయుల దగ్గరఉండే దవాలా బంట్రోతు జీతాలకంటె తక్కువ. ఆర్థిక బాధలతోపాటు జంగ్ రహస్యపోలీసుల వేటలో ఉపాధ్యాయ వృత్తినే వదులుకుంటున్నారు. ఒక ప్రొఫెసరు కడుపుకూటికి కాలేజీవదలి నర్తనశాల పెట్టాడంటే, ఆర్థికసంక్షోభం ఎంత తీవ్రంగా ప్రజాజీవితాన్ని తారుమారు చేస్తోందో తెలుస్తుంది. యుద్ధజ్వాలలో ఇళ్లు వాకిళ్ళు వల్లకాడుగా మారాయి. ఆర్థికంగా కుంగిపోయి సాంఘికజీవితం ధ్వంసమయింది. దాంతో యువకులకు విద్యార్థి జీవితం గడుపుటే కష్టమవుతోంది. ప్రభుత్వం వుచితవేతనాలతో - అవైనా చాలకొద్ది, చదివేవారి స్థితికూడా ఇల్లాగేవుంది. వారికిచ్చేదికూడ వారానికి 2 శేర్లబియ్యం నెలకు 20 వేల చైనా డాలర్లు. 20 వేల డాలర్లు విదేశీయులకు చాలా ఎక్కువగా కనిపించవచ్చు. వారు సంతృప్తి పడవచ్చు. కాని 30 వేల డాలర్లు పెడితేకాని దినపత్రికరాని చైనాలో విద్యార్థి నెలకు 20 వేల డాలర్లు ఉచితవేతనంతో చదువుకోవాలని ఊహించటంకూడ ఎంతోకష్టం. దీనికితోడు ఆ ఇచ్చేదికూడ నెలనెలకూఇవ్వరు. దాంతోవిద్యార్థులంతా 47 సం॥ మేలో ఎక్కువబియ్యం ఇవ్వాలని ఉచిత వేతనము ప్రతి నెలా తప్పకుండా ఇవ్వాలని" ఉద్యమం లేవదీశారు. దేశవ్యాప్తిగా జరిగిన ఈ ఉద్యమంలో విద్యార్థులంతా ఒకేశక్తియై ప్రజ్వలించారు ఉద్యమం బలపడి చివరికి అంతర్యుద్ధ వ్యతిరేక పోరాటంగా పరిణమించింది. 'బియ్యం ఎక్కువకావాలి' అనే వినాదంతో ప్రజాసామాన్యము కదిలింది. కరుడుగట్టిన పోలీసుసైనిక శక్తులలోకూడ చలనము ప్రారంభమయింది. ఉద్యమశక్తులకు అడ్డం లేదు. ఉరకలేస్తూ పోరాటం సాగుతోంది. ఇంజనీరింగు కాలేజీ విద్యార్థులు, ఒక రైలును తీసుకుని షాంఘే స్టేషనులోనే వంట చేసుకుని, సరాసరి షేక్‌వాన్‌కు జంగ్-కై-షేక్‌తో తమ కష్టాలను విన్నవించుకోడానికి బయలుదేరారు. అధికార్లు నిస్పృహతో గుడ్లు తేలేశారు. రిజర్వుపోలీసులను పిలిస్తే ప్రజలలోనే కాక రిజర్వులోకూడ విప్లవం తథ్యం. అక్కడికి పక్కనే ఉన్న మిలటరీని రైలుపట్టాలు తొలగించమన్నారు మిలటరీవారూ బియ్యమేగా తినేది, పాపం! జంగ్ అధికారులు ఆ విషయం మరిచారు. మిలటరీ ఇంజనుకు దోవచూపింది. రైలు గుప్ గుప్ మని షేక్‌వాన్ చేరింది.


షాంఘేలో పరిస్థితులు విషమించి, బియ్యం కోసం దోపిడీలు సాగినాయి. అరాజకం ప్రబలింది. ఇంతలో విఖ్యాత నాటకకర్త దొంగ వర్తకులమీద ఘాటైన నాటకం రాసి ప్రజలను శాంతపరచి, ప్రభుత్వాన్ని రక్షిద్దామని ముందుకు కొచ్చారు. నాటకాన్ని షాంఘే రేడియోస్టేషన్ ప్రసారించింది. పాపం జంగ్ జాతీయుల కంట్లో మిరియపు గింజలా పనిచేసింది ఆ ప్రసారం. ఆనాటిక ప్రసారము 'అసభ్యము' అని అరుస్తూ విత్తానికై ప్రాణాల్ని బలితీసుకొనే దొంగ మార్కెటుదారులు రేడియోస్టేషన్ మీద దాడిచేసి, దాన్ని ధ్వంసం చేశారు. దాంతో జంగ్ ప్రభుత్వాధికారులు రేడియోస్టేషన్ అసభ్య ప్రసార ఫలితం ఇదంతా అని ఇటువంటి నాటక ప్రసారాలను చేయవద్దనీ చేస్తే అసలు స్టేషన్ కార్యక్రమాన్నే నిల్పివేయవలసి వస్తుందనీ ప్రజారక్షణ పౌరులు ఆదేశించారు.

మిగతా 27వ పేజీలో



అంతర్యుద్ధాన్ని పుటకు చైనా ప్రజల జీవన్మరణ పోరాటం

# నవయుగకు ఆశీస్సులు



'నవయుగ' ను పక్షపత్రికగా తీసుకువస్తున్నారని తెలిసి చాలా ఉత్సాహపడ్డాము.

ప్రచురణ ప్రారంభించి సరిగా సం॥మైనా 'నవయుగ' ఆంధ్రదేశానికి గర్వకారణమైన బలీయమైన విద్యార్థి, యువజనోద్యమాల మాస పత్రికని నిర్వహణలోనే రుజువు చేసుకుంది. ప్రజాస్వామిక, స్వతంత్ర పోరాటాలలో కాకలు తీరిన మీ ఆంధ్ర యువజనోద్యమం శైశవ దశలోనున్న భారత యువజనోద్యమానికి పునాది, పట్టుగొమ్మ. ఆంధ్ర యువజనోద్యమ సత్సాంప్రదాయాలతో నిర్బంధ, నిరంకుశ విధానాలకి వ్యతిరేకంగా ప్రజాస్వామిక వ్యతిరేక శక్తులైన ధనికస్వలాభపరుల కుట్రలను అరికడ్తూ బ్రిటిష్ సామ్రాజ్యవాద అవశిష్టాలు కూడా భారతదేశంలో లేకుండా, నూతన ప్రజాస్వామ్యయుగం కోసం నిరంతరకృషి చేస్తారని ఆశిస్తాను.

అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్, ది స్టూడెంట్ ల తరపున భారత యువకుల ఉజ్వల భవిష్యత్తుకోసం జరిపే పోరాటాలలో మా సహచరులైన మిమ్ము, 'నవయుగ' పత్రికను అభినందిస్తున్నాం.

సత్యపాల్ డాంగ్,
అధ్యక్షులు : అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్.

సు నీల్
సంపాదకుడు ; ది స్టూడెంట్.

★

ఇంతకాలంనుంచి నవయుగ ఏ ఆశయం కోసం నిలబడి పోరాడుతోందో ఆ ఆశయసిద్ధిని నాహృదయ పూర్వకంగా అభిలషిస్తున్నాను.

మత కుల భేదాలు లేకుండా విశాలదృక్పథంతో దేశదేశాల్లోను ఉన్న ఇతర అభ్యుదయ శక్తులను బలపరస్తూ నిజమైన ప్రజాస్వామ్యం కోసం విశాలాంధ్ర యువకులంతా ఒకత్రాటిన నడిచినరోజు విశాలాంధ్ర భవిష్యత్ చరిత్రలో సువర్ణఘట్టం, దానికి 'నవయుగ' సరి అయిన నాయకత్వం వహించి విజయం సమకూరుస్తుందనటంలో నాకు సందేహంలేదు.

ప్రసాద్ — సైన్ డైరెక్టరు.

మీరు నవయుగ జన్మదినసంచికను తీసుకొస్తున్నందుకు సంతోషం. ఇంతకాలంనుంచి మన యువకులకు ఉపయోగకరంగా పత్రికను జయప్రదంగా నడిపినందుకు నా అభివందనాలు.

నేను చూసిన కొద్ది సంచికలలోనూ పత్రికా నిర్వహణలో వ్యాసాలలో మీరుచూపిన నైపుణ్యము నవయుగ విజయవంతంగా నడుస్తుం

విశాలాంధ్ర యువకుల అభివృద్ధికి మీరుచేసే సేవలో మీకు విజయంకలగాలని ఆశిస్తున్నాను.

ఐ. రామకృష్ణారావు,
డి. ఎస్. సి. (లండన్)

★

"నవయుగ"కు ఒక సంవత్సరం నిండనున్నదని విని చాలా సంతోషించినాను. రెండు కోట్లుగల ఆంధ్ర ప్రజలకు కావలసినన్ని దిన పత్రికలు. మాసపత్రికలు, వారపత్రికలు లేవు. పత్రికలు ఎక్కువయినకొలది ప్రజలలో సంచలనము బాగా కలుగును. "నవయుగ" విద్యార్థి లోకములో చక్కగా పనిచేయుచున్నదని వినుచున్నాను. మీ మాసపత్రిక త్వరలో ఉన్నతస్థానమును ఆక్రమించునని నమ్ముచున్నాను.

విద్యార్థులే జాతికి పునాది - మహోన్నత ఆశయములకు, త్యాగమునకు విద్యార్థులే పుట్టినిల్లు. మతదురహంకారమువలన భారతదేశములో లక్షల కొలది జనులు తమ ప్రాణాలను సమర్పించిరి - మహాత్ముడే - లోకపూజ్యుడగు బాపుజీయే, మతదురహంకారమునకు ఆహుతి అయ్యెను. మతదురహంకారమును పోగొట్టుటకు విద్యార్థులు, విద్యార్థుల మాస పత్రికయగు "నవయుగ" ఎక్కువగా కృషి చేయవలెను. యువకులే ఏకార్యమునైనను సాధింపగలరు.

తిరిగి యుద్ధము తలఎత్తుసూచనలు కనుపించుచున్నవి. మానవజాతిని రక్షించుటకు ప్రపంచములో శాంతినెలకొల్పుటకు విద్యార్థులు. అన్నిదేశములవారు, అన్నిఖండముల వారు ఎక్కువగా కృషిచేయవలెను. తిరిగి యుద్ధము ప్రారంభమైనచో మానవజాతి అస్తమించుట నిశ్చయము. సామ్రాజ్యవాదులనుండి మత, జాతి దురహంకారులనుండి అటంబాంబునుండి మానవులను రక్షింప యువకులు ప్రతిజ్ఞగైకొనవలెను. విద్యార్థుల మాసపత్రికయగు "నవయుగ" ఇందులకు కృషిచేయునని ఆశించుచున్నాను.

తెలంగాణా ఉద్యమమునకు మీపత్రిక యిచ్చుచున్న సహాయమునకు హృదయ పూర్వక వందనములను సమర్పించుచున్నాను.

పాలకోడేటి సూర్యప్రకాశరావు,
(అధ్యక్షులు) తెలంగాణా సహాయకకమిటీ.

# నాటకానికి రిహార్సల్సు గుండెకాయ!

నాటకానికి రిహార్సల్సు గుండెకాయ, ఎంత క్రమశిక్షణతో రిహార్సల్సు చేస్తే అంత బాగా వుంటుంది ప్రదర్శనం-ఒకనాటకాన్ని తీసుకునే ముందు సభ్యులంతా వివరంగానాటకాన్ని చదివి పాత్రల్ని అర్థంచేసుకోవాలి. తర్వాత వేషాలు పంచుకోవాలి. ఆయాపాత్రలకుతగిన ఆకారం నటనాశక్తి వేషధారులకుండాలి. అంతేగాని 'నేను ఫలానా పాత్రే వేస్తాను' అని మొండి పట్టు నటకుల్లో వుండ కూడదు. చిన్నవేషం పెద్దవేషం అనే భేదముండకూడదు అన్ని వేషాలూ నాటకానికి సమానఅంగాలు. నాటకంలో కథానాయకుడు ఎంతప్రధానమో కర్టెన్ లాగేమనిషికూడా అంత ప్రధానం సకాలానికి కర్టన్ పడకపోతే నాటకం నాశనమవుతుంది. సభ్యులసమిష్టికృషే నాటకానికి జీవం.

## డైరెక్టరు

ఓర్పు, నటనాదృష్టి కలిగిన వ్యక్తిని డైరెక్టరుగా ఎన్నుకోవాలి. ఇతనితో సభ్యులంతా ఎప్పటికప్పుడు సహకరిస్తుండాలి.

## వాచకం

ప్రతీ వ్యక్తీ తన పాఠాన్ని కంఠస్తంచేసిం తర్వాత అందరూ కలసి రిహార్సల్సు ప్రారంభించాలి. ప్రతి పదాన్ని భావ గాంభీర్యంతో ఎంత తూకంలో పలకాలో జాగ్రత్తతో సమిష్టిగా మననం చేసుకోవాలి స్టేజీకి ఒకస్థాయిలో పదాల్ని ఉచ్చరించవలసిన అవసరం వున్నది. అది మొదటినుంచీ అలవాటు చేసుకోవాలి. లేకపోతే ప్రజలకు వినిపించకపోవడమో అసహ్యంగా కేకలు పెట్టడమో జరుగుతుంది.

ఈ వాచకాభినయంలో ఒక దశకు వెళ్ళిం తర్వాత సాత్వికాంగికాభినయాలు జోడించి రిహార్సల్సు చెయ్యడం మొదలుపెట్టాలి, ఇది ప్రారంభించేముందు కొన్ని స్టేజీ హద్దులు నిర్ణయించుకోవాలి, కనీసం 20 అడుగుల పొడుగు 10 అడుగుల వెడల్పు గలిగిన స్థలముండాలి. అలంకారానికిపెట్టేవస్తువుల హద్దులు కూడదృష్టిలోవుంచుకుని నటించాలి. వస్తువులు కూడా అమర్చుకోవాలి. కుడివైపు ఇంటికి లోపలభాగంగానూ ఎడమవైపు బయలుగాను హద్దులేర్పాటు చేసుకుంటే రాకపోకలలో (Entrance exits) గాభరా వుండదు. చలన ప్రతిచలనాలు (ఒక వ్యక్తి మాట్లాడుతున్నప్పుడు తనలోను ఎదుటి వ్యక్తిలోనూ కలిగే ముఖ కవళికల్లో మార్పులు, అంగవిన్యాసాలు)

## డాక్టరు రాజారావు

ఆంధ్ర ప్రజానాట్యమండలి కార్యదర్శి

ఖచ్చితంగా అభ్యసించాలి. ఇదే నాట్యవస్తువు. ఇది లోపిస్తే నాటకం అనిపించుకోదు. నటకుడనిపించుకోడు. తన పోర్షన్ వచ్చినప్పుడే చలించడం తర్వాతవూరుకోడం నటనకాదు. ప్రేక్షకుడునటకునిహృదయంలోవుండేమానసిక ప్రవృత్తులనుకూడా అర్థం చేసుకోగలిగేటట్లు నటకుడభినయించాలి.'స్టేజిమీద చూపిస్తానులే' అనేకొంటిసమాధానాలు మానుకోవాలి. ఎంత క్రమశిక్షణ తీసుకుంటే అంత మంచిది. లోట్లు సవరించడంలో డైరెక్టరుకు నటకు లంతా పూర్తిగా సహాయపడాలి, 'మన సీనైపోయింది గదా' అని ఒకమూల కూర్చోకుండా ప్రతి నటుడూ తను లేనటువంటి సీనుల్లోకూడా కేంద్రీకరించి తోటి నటునికి సాయపడాలి అప్పుడే తను నటనలో ఉత్తీర్ణుడవడమే కాకుండా సమిష్టికృషి ఫలిస్తుంది.

**ముఖ్యంగా :**

1. పోర్షన్ పూర్తిగా కంఠపాఠం చెయ్యాలి. నిద్రనుంచి లేపినా ఒప్పచెప్పేటట్లుండాలి. ప్రాంప్టర్ (అందించే వ్యక్తి) మీద ఆధారపడగూడదు, లేకపోతే నటనలో కఫంలోపడ్డ ఈగలాగ తన్నుకోడం జరుగుతుంది.

2 రిహార్సల్సు సమయంలో యితరులకు ప్రవేశం వుండకూడదు ఇతర నటులు నిశ్శబ్దంగా వుండాలి.

3, వ్యక్తిగతంగా ప్రతినటకుడూ తీరిక సమయాల్లో రిహార్సల్సులో నేర్చుకున్న అభినయాల్ని అభ్యసిస్తూవుండాలి.

4, ప్రతిరోజు రిహార్సల్సుకి అందరూ సమయానికి హాజరవాలి. 'నాసీను లేదుగదా' అని మానివేయడం క్రమశిక్షణకు విరుద్ధం.

5 నాటకంలో వుండేపాటలు ప్రత్యేకంగా అభ్యసించడమే కాకుండా మొత్తం రిహార్సల్సుతో కలిపి నేర్చుకోవాలి.

ఈవిధంగా కృషిచేసింతర్వాత వేషాలతో అంతిమరిహార్సల్సు పూర్తిచేసుకుని లోట్లు సర్దుకుని, ముఖ్యప్రేక్షకులవిమర్శనలను, సూచనలను దృష్టిలోవుంచుకుని బహిరంగ ప్రదర్శనానికి తయారవాలి.

ప్రజాకళాకారులు ఒకఆశయాన్ని ప్రజాజీవితాన్ని చిత్రించే ప్రదర్శనలద్వారా ప్రజల్లోకి వెళ్తున్నారు. అందుకు నటకులో క్రమశిక్షణ ఎంతో అవసరం. ఈబాధ్యతను గుర్తిస్తూ రిహార్సల్సు సక్రమంగా నెరవేర్చుకోవాలి.

★

(ప్రక్క పేజీలో)

ఎడమవైపు

**రీడింగు రూము**

**మల్లవరపు రామకృష్ణారావు**

కార్యదర్శి, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి సంఘం

**కె. సైదులరెడ్డి**

లైబ్రేరియన్ అండ్ టైపిస్టు

కుడివైపు

**గుంటూరు కార్యాలయం**

**ఎన్. వి. నారాయణ**

**డి. పుండరీకాక్షుడు**

మేనేజర్లు

ఫోటోలు.

రవీ స్టుడియో, గుంటూరు.

# నూతన ప్రజాసంఘటనకు

## యువకులు ముందంజవేయాలి

యస్. వి. నరసయ్య

కాంగ్రెసునాయకులు అధికారం స్వీకరించకముందు, సామ్రాజ్యవాద వ్యతిరేకసంఘాల్లో పాల్గొనేటప్పుడు - తాము అధికారంలోకి రాగానే స్వతంత్ర భారతదేశపుభావి రూపు లేఖలను చిత్రిస్తూ అనేక ప్రణాళికలు ప్రచురించారు ప్రకటనలను జేశారు. సభలు జరిపి తీర్మానాలు జేయించారు.

1947 అగస్టు 15న మన కాంగ్రెసు నాయకులకు బ్రిటిష్ సామ్రాజ్యవాదులచే బహూకరించబడిన "స్వాతంత్ర్యాన్ని" అందుకొంటూగూడా యిట్టి ప్రకటనలనే జేస్తూ వచ్చారు. నిరుద్యోగులయిన యువకులనుద్దేశించి "మనకు స్వతంత్రం యిప్పుడే వచ్చింది. మీరు గొడవపెట్టవద్దు. మీ సమస్యలను కొద్దికాలంలో పరిష్కరిస్తాం"అన్నారు. సామ్రాజ్య వ్యతిరేక పోరాటంలో అగ్రగాములుగా పోరాడిన విద్యార్థులను హెచ్చరిస్తూ ప్రధాని నెహ్రూ "పాతకాలపు ఆందోళనా పద్ధతులు మానండి. భవిష్యత్తుకు కావలసిన రాయబారులుగను, ఇంజనీరులుగను తయారయి దేశాన్ని పునర్నిర్మించండి"అన్నారు. పెట్టుబడిదారీ, జమీందారీల దోపిడిక్రింద అణగారిపోతున్న కార్మిక కర్షక యువకులకు "మేం అధికారం స్వీకరించగనే జమీందారీలను రద్దుచేస్తాం. పరిశ్రమలను జాతిపరం జేస్తాం. మీ కోర్కెలనెల్ల నెరవేరుస్తాం. మీకొరకే మేం అధికారం స్వీకరించేది "అని అనేకమంది ప్రముఖ కాంగ్రెసు నాయకులు పదేపదే ప్రకటనలు చేశారు.

### మాటలు - చేతలు

8 నెలలనాటి ప్రకటనలు, వాగ్దానాలు యిలా వుండగా - నేటి పరిస్థితి యేమిటి? మనం యీ 8 నెలల కాలంలోను అనుభవించిన "స్వతంత్ర" పరిపాలనా ఫలితాలను పాట్నా అతివాద పార్టీల సమావేశ ప్రణాళిక ఈ క్రింది వాక్యాలలో స్పష్టపర్చింది. "ఆగస్టు 15 తో భారత ప్రజలకు నిజమైన అధికారం హస్తగతం జేయబడ్డదని నమ్మిన ప్రజలుగూడ నేడు సత్యాన్ని గుర్తిస్తున్నారు. ఈ "స్వతంత్రం" మన ప్రజలకు కరువు, అధికధరలు; తక్కువ జీతాలు, రోజురోజుకు వృద్ధిఅవుతున్న నిరుద్యోగుల సంఖ్య; దొంగమార్కెటు వ్యాప్తి; మతకలహాలుతప్ప మరేమీ సాధించలేదు."

"కాంగ్రెస్, లీగుల నాయకత్వాలచేత నడుపబడుచున్న ఇండియన్‌యూనియన్, పాకిస్తాన్ ప్రభుత్వాలు - కార్మికులకు న్యాయమైనజీతాన్ని నిర్ణయిస్తామని; కర్షకునికి భూమిని పంచుతామని, దొంగమార్కెటును నిర్మూలిస్తామని; ప్రభుత్వ యంత్రాన్ని, సైన్యాన్ని, పోలీసు శాఖలను ప్రజాస్వామిక సూత్రాలతో నడుపుతామని, దేశ పునర్నిర్మాణమును జయప్రదం జేయుట కవసరమైన పరిస్థితులను కల్పించుతామని చేసిన వాగ్దానాలను ప్రక్కకునెట్టారు.

"వెనుకటి వాగ్దానాలను అమలు జరుపుటకు బదులుగా పెట్టుబడిదార్ల, దొంగమార్కెటు దార్ల, నిరంకుశ భూస్వాములకు తోడ్పడు మార్గాన్ని అనుసరిస్తున్నారు. కార్మికులను మరింత దోచుకోటానికి, దొంగమార్కెటు అభివృద్ధికి, తోడ్పడే పంథాను అనుసరిస్తున్నారు ప్రధాన పరిశ్రమలను జాతిపరం జేయుటకు తిరస్కరిస్తున్నారు." 8 నెలలనాడు కాంగ్రెస్‌నాయకులు జేసిన వాగ్దానాలేమిటి? నేటి వారి ఆచరణ ఏమిటి? మాటలకు చేతలకు ఎంత వ్యత్యాసం!

### ఆగస్టు 15 — సామ్రాజ్యవాదులకు లొంగుబాటు

నేడు పరిపాలనలోయున్న కాంగ్రెస్‌నాయకులు తమవాగ్దానాలనెల్లా గాలికివదలి యీ ప్రజావ్యతిరేకపంథాను ఎందుకు అనుసరిస్తున్నారు? దేశప్రజలకు, యువకులకు, విద్యార్థులకు చెప్పినమాటలను ఎందుకు అమలుపర్చుటలేదు? ఈపంథా వెనుకనున్న రాజకీయకారణాలు ఏమిటి?

ఈవిషయంలోగూడ అతివాదపక్షాల ప్రణాళిక స్పష్టంగా ప్రజలముందు కాంగ్రెస్ - లీగు నాయకుల ధోరణివెనుకనున్న కారణాలను యిలా వివరించింది.

"కాంగ్రెస్-లీగు నాయకత్వాలు సామ్రాజ్యవాదంతో పోరాడి అధికారాన్ని హస్తగతం చేసుకొనుటకు తిరస్కరించుట, సామ్రాజ్యవాద ప్రణాళికయైన మౌంటుబాటను ప్రణాళికను అంగీకరించుట - భారతప్రజలకు మతకలహాలు, విపరీతమైన బాధలు తెచ్చిపెట్టాయి."

"సామ్రాజ్యవాదుల దోపిడీనుండి బయటపడుటకు సంపూర్ణస్వాతంత్ర్యం కొరకు పోరాడుటకుబదులు, కాంగ్రెస్, లీగు నాయకత్వాలచే నడుపబడుచున్న ఇండియా పాకిస్తాన్ ప్రభుత్వాలు జాతీయ, అంతర్జాతీయ రంగాలలో సామ్రాజ్యవాదులకు తోకలైనాయి"

దేశంలోని అన్నివర్గాలప్రజలు తమకు నికృష్టపుజీవిత పరిస్థితులను కల్పించిన సామ్రాజ్యవాద పరిపాలననుండి బయటపడుటకు యుద్ధానంతరం బ్రహ్మాండమైన పోరాటాలు

(మిగతా పక్క పేజీలో)

సాగించారు. సామ్రాజ్యవాదం వెనుకసంవత్సరములలోవలే యీ ప్రజావిప్లవాన్ని నిర్బంధంతో అణచలేకపోయింది. తనరక్షణకు తోడ్పడే నూతనసహచరులకొరకు జూచింది. ఈయుద్ధానంతర ప్రజావెల్లువలో సామ్రాజ్యవాదులతోపాటు తమఉనికికిగూడ ప్రమాదముందని దేశీయపెట్టుబడిదారీవర్గం గుర్తించింది. అందుచేతనే సామ్రాజ్యవాదంతో రాజీపడి తమవర్గ ప్రయోజనాలను నిల్పుకొనుటకు వారిప్రతినిధులైన కాంగ్రెస్ లీగు నాయకత్వాలు ముందుకు ఉరికాయి. ప్రజావసరాలను కాలదన్ని సామ్రాజ్యవాదులతో కాంగ్రెస్ - లీగు నాయకులు చేసుకొనిన యీరాజీని ప్రజలచేత సంపూర్ణ స్వతంత్రమని నమ్మించుటకు - భారతప్రజలకు ముందున్నదంతా స్వర్గమేనంటూ నాయకులు ప్రకటనలు జేశారు.

తమ యీ ప్రకటనలను విశ్వసించి కాంగ్రెస్ - లీగ్ నాయకత్వాలను బలపర్చిన ప్రజాసామాన్యంపైననే నేడు పైశాచిక పరిపాలన సాగింపబడుతుంది. ఇదేమిటని ప్రశ్నిస్తే "శాంతిరక్షణ" అంటూ తుపాకి గుండ్లను ప్రజలకు నేటి కాంగ్రెస్ - లీగు ప్రభుత్వాలు బహూకరిస్తున్నాయి. ప్రజలు కోరినది ఒక్కటిగూడ అమలుజరుపబడలేదు. 8 నెలల పరిపాలనాకాలంలో నేటి ప్రభుత్వాలు పెట్టుబడిదార్ల, జమీందార్ల అవసరాలను తీర్చే యంత్రాలేగాని - దోపిడినుండి ప్రజా సామాన్యాన్ని రక్షించే సాధనకాదని స్పష్టమయింది ఇట్టి పరిస్థితులలో తమ ఆశయ సాధనకు - దోపిడీనుండి విముక్తిపొందుటకు కార్మిక, కర్షకుల, యువకుల ముందున్న మార్గమేమిటి? రోజురోజుకు తీవ్రమవుతున్న నిరుద్యోగరాక్షసి నుండి యువకులు బయటపడుటెలా? రానున్న ఆర్థిక మాద్యంనుండి రక్షింపబడుటెలా? ఈనూతన పరిస్థితులలో - కాంగ్రెస్-లీగు నాయకత్వాలు ప్రజా అవసరాలకు నీళ్లువదలి సామ్రాజ్యవాదులతో రాజీ పడినప్పుడు యువకుల ఆశయసాధనకు ఎట్లు కృషిజేయాలి? ఈ సమస్యలన్నీ నేడు మనల నెదుర్కొంటున్నాయి.

## ప్రజాతంత్ర సంఘటన

ఆగస్టు 15 తో అధికారంలో ప్రవేశించుటతో కాంగ్రెస్ - లీగునాయకత్వాలు ప్రజా అవసరాలకుత్రిలోదకాలిచ్చాయని ప్రజాసామాన్యం గుర్తిస్తున్నది. నేటి సామ్రాజ్యవాద ఆర్థిక వ్యవస్థను చెక్కుచెదరకుండా వుంచే కాంగ్రెస్-లీగునాయకుల ధోరణికి వ్యతిరేకంగా ప్రజా సామాన్యం పోరాటాలు ప్రారంభించారు. నేటి ఆర్థిక వ్యవస్థను సమూలంగా నాశనంజేసి శ్రామికుల శక్తిని దోచుకొనుటకు వీలులేని పద్ధతులపై నూతన ఆర్థిక వ్యవస్థను నిర్మించాలని యీ శక్తులు కృషిజేస్తున్నాయి. ఈ విషయాన్ని గూర్చి పాట్నాలో సమావేశమైన 18 అతివాద పార్టీలు ప్రజలకు యిలా పిలుపు నిచ్చాయి.

"నేడు ప్రజలను ఎదుర్కొన్న అగాధ పరిస్థితులను మార్చుటకు నేటి ప్రభుత్వాలకు కాంగ్రెస్ లీగునాయకత్వాలు యిష్టంలేదని చేతగాదని స్పష్టమవుతుంది. దేశాన్ని సర్వనాశనం నుండి రక్షించుటకు సామ్రాజ్యవాదుల బానిసత్వం నుండి బయిట పడుటకు నేటి ప్రభుత్వ స్థానే-శ్రామిక వర్గ ప్రజల అవసరాలకు నిలబడే వేరొక ప్రభుత్వాన్ని ఏర్పర్చడం అవసరం."

ఈ నూతన ప్రభుత్వ నిర్మాణానికి అవసరమయ్యే ప్రజాఐక్యత, ప్రజా సమీకరణ శ్రామిక వర్గ ఐక్యతతోను; ప్రజాసంఘాల కలయికతోను, అతివాదపక్షాల సమ్మేళనతోను; అభివృద్ధి శక్తుల సహకారంతోను నిర్మింపబడుతుంది. ఈ ప్రజాసంఘటన లోనికి కాంగ్రెస్ - లీగులలోని సామ్రాజ్య వ్యతిరేక ప్రజా సామాన్యాన్ని రాబట్టుటకు ప్రత్యేకశ్రద్ధ వహింపబడుతుంది ఐక్య పోరాటాలద్వారా యీ ప్రజా సామాన్యం అభివృద్ధి నిరోధక కాంగ్రెస్-లీగు నాయకత్వాలనుండి బయటపడునట్లు కృషి జేస్తుంది.

నేటి ప్రభుత్వాలు విద్యార్థులను, యువకులను ఎదుర్కొన్న ఏసమస్యలను పరిష్కరించవని గుర్తించవలసి యుంది. యువకులు తమ జీవిత ఆశయాలకొరకు పోరాడుటకు ఈ సమయంలో శ్రామికవర్గంలో ఐక్యమవవలసి యుంది శ్రామికవర్గం చొరవతో నిర్మింపబడుచున్న నూతన ప్రజాతంత్ర సంఘటనలో ప్రముఖపాత్ర నిర్వర్తించవలసి యుంది.

## అతివాదపక్షాల ఐక్యత

నూతన ప్రజాతంత్రసంఘటనా నిర్మాణంను జయప్రదం జేయుటలో తమ ప్రత్యేక బాధ్యతలను నేటి అతివాదపార్టీలు గుర్తిన్నాయి. కాంగ్రెసు - లీగునాయకుల ప్రజా వ్యతిరేక ధోరణితో కనువిప్పి ప్రజాసామాన్యం నేడు నాయకత్వం కొరకు అతివాదపక్షాల వైపు మొగ్గుతున్నది "కార్మికుల పోరాటాలమీద ప్రభుత్వ పంథాతో విసిగిపోయి పోరాడుతున్న వివిధ శక్తులమీద ప్రభుత్వం తీవ్ర నిర్బంధ విధానం అమలు జరిపినా, యీ పోరాటాలు రోజురోజుకు తీవ్రమవుతున్నాయి.... .ఇది దేశంలోని విప్లవశక్తులయొక్క బలాన్ని ప్రదర్శిస్తూ, ఇట్టి విప్లవశక్తులన్నింటి ఐక్యతనూ నేటి పరిస్థితులు స్పష్టపర్చుతున్నాయి"

"ఇచ్చట సమావేశమవుతున్న అతివాద పక్షాల ప్రతినిధులందరూ విప్లవశక్తులకు నాయకత్వం వహించి నడుపవలసిన అతివాదుల ఐక్యతావసరాన్ని గుర్తించి - ముందు యీ పోరాటాలను నిజమైన స్వాతంత్ర్యం కొరకు సోషలిజం కొరకు జరిపే పోరాటాలలో ఒక భాగంగా నడుపుటకు అతివాదపక్షాల సంయుక్త సంఘటనను నిర్మించుటకు అంగీకరిస్తున్నారు"

(మిగతా 29 వ పేజీలో)



# అమెరికన్ సామ్రాజ్యవాదులకు గోరీకడతాం!


చరిత్రలో మొదటిసారిగా ఆగ్నేయాసియా యువతీయువకులు సమావేశమయ్యారు. తమ అనుభవాలను పరస్పరం చెప్పుకున్నారు. అందరిఅనుభవం ఒకటే। అందరిఆశయం ఒకటే। తరతరాల దాస్యబాధనుంచీ విముక్తి కావడంఎలా? ఆంగ్లోఅమెరికన్ సామ్రాజ్యవాదులూ, జాతీయ స్వార్థనాయకత్వాలూ కలిసి కట్టుగాచేసే దారుణనిరంకుశ పరిపాలన నంతం చేసేదెలా? నరకకూపాల్లో బ్రతుకుతున్న తమదేశప్రజల భవిష్యత్తును స్వర్గసీమగా చేసేదెలా? తమ కోరికలను, ఆశలను, తమతోపాటు భూస్థాపితం చేసుకోవాల్సివస్తున్న యువజనలోకానికి ఏమిదారి చూపించాలి? స్వదేశీ, విదేశీ దౌర్జన్యరాజ్యాన్ని ధ్వంసంచేసేందుకు శంఖంపూరించి కదనరంగంలో చావుబ్రతుకుల పోరాటంమధ్య నిలబడిన యువతీయువకులకు ఏమి కార్యక్రమమివ్వాలి?

ఈవిషయాలపై చర్చించి తగుకార్యక్రమం తీసుకునేందుకే ఈసమావేశం ఏర్పాటుచేయబడింది. సామ్రాజ్యవాద దుష్టశక్తులన్నీ ఆగ్నేయాసియాలో కేంద్రీకృతమౌతున్నాయి. దానికి జవాబుగా యువపురోగామి శక్తుల నేకీకృతం చేసేందుకే ప్రపంచయువజన ఫెడరేషన్, అంతర్జాతీయ విద్యార్థిసమితి, ఈసమావేశాన్ని ఏర్పాటుచేశాయి.

## ఆదినుంచీ అన్నీ అవాంతరాలే

ఆగ్నేయాసియా యువజనమహాసభ జరుగుతుందని వినగానే దేశదేశాల యువతీ యువకులెంతో సంతోషించారు. ఉరకలుతీసిన ఉత్సాహంతో మహాసభకు ప్రయాణమయ్యారు. కాని సామ్రాజ్యవాదులు తమకు వీలున్న అన్ని పద్ధతులలో మహాసభకు అభ్యంతరాలుకలిగించారు. ఇండొనేషియాప్రతినిధులు వచ్చిసామ్రాజ్యవాదుల నుంచి తప్పించుకు వచ్చేందుకు మహాసభ ప్రదర్శనానికి తీసుకువచ్చే సామగ్రి అంతా సముద్రంపాలు చేయాల్సి వచ్చింది. సయాం ప్రతినిధులు తమదేశంలో ఏర్పడిన ఫాసిస్టుప్రభుత్వం ఫలితంగా రాలేకపోయారు. పాకిస్తాన్ కిసాన్‌సభ ప్రతినిధి మన్సూర్ హబీబ్ మహాసభకు ప్రయాణంకాగానే పాకిస్తాన్ ప్రభుత్వం ఆయనపై బహిష్కరణ ఉత్తరువు జారీచేసింది. ఆయన రికార్డులు స్వాధీనం చేసికొంది. ఇండియన్ యూనియన్‌లో అంతకన్నా ఎక్కువ ప్రజాస్వామికం ఉందనుకునేరు। మహాసభకు సౌహార్ద్ర ప్రతినిధిగా వచ్చిన యుగోస్లావియా ప్రతినిధి తనతోపాటు యువజనోద్యమాన్ని చిత్రించే కొన్ని 'ఆల్బములు' (బొమ్మల పుస్తకాలు) ఇంకా ఇతర రికార్డులు తెచ్చారు. పశ్చిమ బెంగాలు ప్రభుత్వం వాటన్నిటినీ స్వాధీనపర్చుకుంది. ఈవిధంగా మహాసభకు హాజరుకావటానికే ప్రతినిధులెంతో నిర్బంధానికి గురికావలసి వచ్చింది. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో కాకలుతీరిన వీరయోధులీ అభ్యంతరాల నధిగమించారు. ప్రతినిధులూ, సౌహార్ద్ర ప్రతినిధులూ 16 దేశాలనుంచి మహాసభకు హాజరయ్యారు.

సామ్రాజ్యవాదులూ, వారి ఏజంట్లూ మహాసభకు అభ్యంతరాలుకల్గించడం సహజమే. గాని కొంతమంది విద్యార్థినాయకులుగా చలామణీ అవుతున్నవారుకూడా మహాసభను విచ్ఛిన్నం చేసేందుకు పడరానిపాట్లు పడటమెందుకో అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రపంచ యువజన ఫెడరేషన్, అంతర్జాతీయ విద్యార్థిసమితి ఏర్పడినప్పటినుంచీ భారత దేశంలో ఆ సంస్థల ఆశయాలను ఆచరణలోనూ, ప్రచారంలోనూ అమలు జరుపుచున్న అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ పై రెండు సంస్థలకూ అనుబంధసంస్థ. అందుచేత మామూలుగానే విద్యార్థి ఫెడరేషన్ భారతదేశ ప్రతినిధులను నిర్ణయించాల్సిన విషయంలో ఏయే సంస్థల నాహ్వానించాలో వాటన్నింటికీ ఆహ్వానాలు పంపించి జనవరి 30వ తేదీన భారత ప్రతినిధివర్గాన్ని నిర్ణయించేందుకు సమావేశం ఏర్పర్చింది. ఈ ఆహ్వానంలో విద్యార్థి ఫెడరేషన్, రెండుఘుటాల విద్యార్థి కాంగ్రెసులనూ, ఆంధ్ర యువజన ఫెడరేషన్‌నూ ఆహ్వానించింది. అఖిలభారత యువజనసంస్థ ప్రత్యేకంగా లేనందున కార్మిక, రైతుయువకుల ప్రాతినిధ్యాన్ని కలిగియున్న అఖిలభారత ట్రేడుయూనియన్ కాంగ్రెసునూ, మూడు అఖిల భారత కిసాన్ సభలనూ, ఇంకా ఇటువంటి ఇతర సంస్థలను మరికొన్నింటినికూడా ఆహ్వానించింది. కాని ఈసమావేశంలో ప్రజాస్వామికానికి అతీతమైనకోరికలుపెట్టి తమకు ఎక్కువ ప్రాతినిధ్యం రాలేదని అలిగి మహాసభతో సహాయనిరాకరణానికి పూనుకున్నారు రవీంద్ర వర్మ, అరవిందబోసు ప్రభృతులు. కాని విద్యార్థి ఐక్యతకోసం కంకణం కట్టుకున్న విద్యార్థి ఫెడరేషన్ తిరిగి ఈ సంస్థలతో రాయబారాలు నడిపింది. అన్నిసంస్థలనూ ఐక్యంగా నడపాలనే తహతహతో వారు కోరిన వరాలన్నీ అంగీకరించింది. ఆఖరుకు కార్మిక యువకులకు యేమాత్రం ప్రాతినిధ్యం



ఆగ్నేయాసియా యువజన మహాసభకు పాకిస్తాన్ ప్రతినిధులు

# ఆగ్నేయ ఆసియా యువజనవీరుల శపథం !!

కొల్లి ప్రత్యగాత్మ

వహించని ఇండియన్ నేషనల్ ట్రేడుయూనియన్ కాంగ్రెసును ఆహ్వానించటానికికూడాఅంగీకరించింది. ఆలిండియా యూత్‌లీగ్‌లాంటి జేబు సంస్థలనుకూడా పిలిచేందుకు ఒప్పుకుంది. చిట్టచివరకు రెండు విద్యార్థి కాంగ్రెసులూ సహకరిస్తామని హామీ యిచ్చాయి. ఈ హామీ ప్రకారమే 15 వ తేదీన ప్రారంభంకావలసిన మహాసభ 19 వ తేదీకి వాయిదా పడింది. అఖిలభారత విద్యార్థిఫెడరేషన్ కార్యదర్శి అన్నదా శంకర భట్టాచార్య రెండు విద్యార్థి కాంగ్రెసుల అధ్యక్షులైన, రవీంద్రవర్మ. అరవిందబోసుల సంతకాలతో ముగ్గురికీ అంగీకృతమైన సంస్థలకు ఆహ్వానాలు పంపారు. 18 వ తేదీ రాత్రి అరవింద బోసుఇంట్లో సమావేశం జరిగింది.

## వర్మగారి ప్రజాస్వామికం

సమావేశం ప్రారంభంనుంచీ వర్మ, బోసుముఠాలు విచ్ఛిన్నకరపాత్ర వహించాయి. అందరూకలిసి ఉమ్మడిగా అంగీకరించిన సంస్థలనుగాక మరికొన్నింటినికూడా పిలుచుకువచ్చారు. ఎన్నడూ ప్రజలలో పనిచేసిఎరగని అనేకసంఘాలు తమకుకూడా ప్రాతినిధ్యం కావాలని ఉపన్యాసాలు చేశాయి. ప్రపంచ యువజన ఫెడరేషన్ ప్రజాస్వామికంపై నిందారోపణలకు దిగారు తర్వాత భారత ప్రతినిధివర్గ ఎన్నికల విషయంలో వర్మ బోసు ప్రభృతులు తమనిజమైన రంగులతో బయటపడ్డారు. మొత్తం భారత ప్రతినిధులుగా 20 మందిని ఎన్నుకోవాల్సియుంది। ఇందుకుగాను మూడు విద్యార్థిసంస్థలకు ముగ్గురు, ముగ్గురు చొప్పున ప్రాతినిధ్యం ఇవ్వాలనే వాదనను విద్యార్థి ఫెడరేషన్ బలపరిచింది. అరవిందబోసు ముఠాయే మొదట ఈ ప్రతిపాదన చేసింది ఆంధ్ర యువజన ఫెడరేషన్‌కు ఆలిండియా యూత్‌లీగు, ఆలిండియాయూత్ కాంగ్రెసులాంటి జేబుసంస్థలతోపాటు ఒక్కప్రతినిధినిమాత్రమే సూచించారు. భారతదేశంలో నిజమైన యువజనసంస్థ ఆంధ్రయువజన ఫెడరేషన్. అయినప్పటికీ ఐక్యంగా ప్రాతినిధ్యాన్ని ఎన్నుకుని మహాసభను జయప్రదం చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఇంతేగాకుండా అరవిందబోసు ముఠా సూచించిన పట్టికలో అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు మూడుస్థానాలూ ఇండియన్ నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు ఒక ప్రతినిధినీ సూచించారు దీనికి ప్రతిగా రవీంద్రవర్మ ముఠా మరొకసూచన చేసింది. ఈసూచనను మధ్యలో రెండుమూడుసార్లు తామే మార్పుచేసుకున్నారు. సమావేశం మధ్యలో వర్మ, బోసుముఠాలు రెండూ అపవిత్ర కలయికకోసం బయటకువెళ్ళి గుసగుసలాడారు. ఈ ఇద్దరూ కలిసి మొత్తం ప్రాతినిధ్యాన్ని గుత్తకు తీసుకోవాలనుకున్నారు. కాని భాగాల పంపకం కుదరక 'రాజీ' (!) పడలేకపోయారు. ఎట్లాగయితేనేం ఆఖరుకు వర్మ ముఠా సూచించిన లిస్టులో తమవిద్యార్థికాంగ్రెసుకు 5 స్థానాలూ బోసు విద్యార్థికాంగ్రెసుకూ, విద్యార్థి ఫెడరేషన్‌కూ ఒక్కొక్కస్థానం, ఆంధ్రయువజన ఫెడరేషన్‌కు ఒక స్థానం. ఇచ్చారు అఖిలభారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు అసలు ప్రాతినిధ్యమే అక్కర్లేదట. నేషనల్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు మాత్రం రెండుస్థానాలు ఇవ్వాలట। ఇదీ రవీంద్రవర్మ ముఠా ప్రతిపాదన. ఈప్రతిపాదనకు 7 ఓట్లు వచ్చాయి. వ్యతిరేకంగా 15 ఓట్లు వచ్చాయి దీనితో ప్రజాస్వామికంపై ఉద్రేకపూరితంగా, ఆలోచనారహితంగా ఉపన్యసించారు సిన్హాగారు. (వర్మ విద్యార్థికాంగ్రెసు కార్యదర్శి) సమావేశంలో ప్రజాస్వామికం లేదు కాబట్టి తాము సహాయనిరాకరణం చేస్తామని బయటకుపోయారు.

## మహాసభ ప్రారంభం।

19 వ తేదీ సాయంత్రం చరిత్రాత్మకంగా అగ్నేయాసియా యువజన మహాసభ ప్రారంభమయింది. వెల్లింగ్టన్ స్క్వేరు పెండాలంతా క్రిక్కిరిసి పోయింది. 10 వేలమంది ప్రజల యెదుట ఇంటర్నేషనల్ ప్రిపరేటరీ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి విద్యాకనూగా వివిధ దేశాల ప్రతినిధులను కరతాళ ధ్వనులమధ్య ఎరుకపరిచారు. తర్వాత కలకత్తా లేబరు మహాసభను ఆహ్వానిస్తూ మాట్లాడారు. భారతదేశ ప్రతినిధివర్గ నాయకుడుగా అరవింద బోసు స్వాగతం చెప్పారు.

రణరంగంనుంచి వచ్చిన వీట్‌నామ్ ప్రతినిధివర్గం ఆగ్నేయాసియా యువకుల స్థితిగతులను వివరించుతూ, 3 వ ప్రపంచ యుద్ధానికి సామ్రాజ్య వాదులు చేస్తున్న దుష్ట ప్రయత్నాలకు వ్యతిరేకంగా యువకులందరూ ఏకంగావాలని తీర్మానం ప్రవేశ పెట్టారు. ఆగ్నేయాసియా యువజనోద్యమంపై శ్రీ ఎ. బి. బర్దన్ ఒక తీర్మానం పెట్టారు. రైతు, కార్మిక, విద్యార్థి యువకుల ప్రత్యేక సమస్యలపై వివిధ ప్రతినిధులూ రిపోర్టు లిచ్చారు. ఈ రిపోర్టు లన్నిటిపై వివిధ దేశాల ప్రతినిధులూ తీవ్రంగా చర్చించారు. ప్రతిదేశం తరఫునా మట్లాడిన ప్రతినిధులందరూ నొక్కిచెప్పిన విషయాలివి:

- మాదేశయువకులు జమీందారి, పెట్టుబడిదారీ వ్యవస్థకింద హీనస్థితిలో మ్రగ్గిపోతున్నారు.
- విదేశీ సామ్రాజ్య వాదుల నిరంకుశ పరిపాలన క్రిందా, జాతీయ మితవాద నాయకుల విచ్ఛిన్నకర పంథాల వల్లా మాదేశం ఆర్థిక రాజకీయ బానిసత్వాలతో బాధపడుతోంది.
- ఈ దుర్భర పరిస్థితులకు వ్యతిరేకంగా మాయువకులు వీరోచిత పోరాటం జరుపుతున్నారు.

అందరి బాధా ఒకటే। అది ఏ రూపంలో ఉన్నా అది బానిసత్వం, ఈ బాధ నివారణకున్న మార్గంకూడా ఒక్కటే। అది నిరంకుశత్వం. దోపిడీ ఎక్కడ ఏ విధంగా మూర్తీభవించినా దానిని నిర్మూలించటం। ఇదే దీక్ష ప్రతిఒక్కరిలోనూ కనిపించింది. ఇండోనీషియా ప్రతినిధివర్గం తరపున కామ్రేడ్ ఫ్రాన్సిస్కా మాట్లాడుతూ, "ఇండోనీషియన్ ప్రజాస్వామిక యువజనుల శరీరంలో వేడిరక్తం ప్రవహించుతున్నంతవరకూ సామ్రాజ్యవాదులను మా దేశంలో పెత్తనం చేయనీయం" అని ఉద్ఘాటించింది. చైనా ప్రతినిధివర్గం" మాదేశ భవిష్యత్‌సంతానం పీడన, దోపిడీ అంటే ఏమిటో కథలుగా మాత్రమే చెప్పుకొనే రోజులు వస్తున్నాయి" అని తమపోరాట భవిష్యత్తును

( మిగతా 30 వ పేజీలో )

# నైజాం కబంధుడు



చెల్లి : రాక్షసు లెక్కడుంటారన్నాయ్ ?

అన్న : ఎక్కడుంట మేమిటీ ? మన దేశం నిండా లేరూ ?

చెల్లి : ఎక్కడున్నారూ ?

అన్న : రాక్షసులంటే ఎవరను కుంటున్నా వేమిటి ?

చెల్లి : ఎవరూ ?

అన్న : రాక్షసులంటే రాజులన్నమాట.

చెల్లి : బలే తమాషాగానే వుందే ! ఈ మాట నేనెప్పుడూ విన్లేదే !

అన్న : రాక్షసులన్నమాట సంస్కృతంమాట: సంస్కృతం చదువుకుంటేగాని ఆమాట అర్థంకాదు.

చెల్లి : రాజులకి ఆపేరెందు కొచ్చిందో ?

అన్న : పూర్వం ఎప్పుడో, రాజులు ప్రజల్ని రక్షించే వాళ్ళట—♦రక్షించే వాళ్లుగనక, రాక్షసులయ్యారు.

చెల్లి : మరి రాక్షసముండాకొడుకులని తిడతాం గదా. రక్షించేవాళ్ళయితే, పాపంవాళ్ళని అలాతిట్టడ మెందుకూ ?

అన్న : రక్షించటంమానేసి భక్షించటం మొద లెట్టారు. అందుకని జనానికి ఆవెధవలంటే మంటపుట్టుకొచ్చింది.

చెల్లి . అట్టాగయితే యీపుస్తకాల్లోవున్న రాక్షసుల కథలన్నీ, రాజులకథలేనన్నమాట.

అన్న : మరేమిటనుకున్నావ్ ?

చెల్లి : రాజులు పూర్వంనుంచీకూడా ఇలా చాలమంది దుర్మార్గం ముండావాళ్ళేనన్న మాట.

అన్న : చాలామందేమిటి నూటికి తొంభై తొమ్మిదిమంది. ఆ మిగిలినఒకడూ ఎవ డన్నా కాస్త మంచివాడుంటే, తక్కిన రాజులంతాకలిసి కుట్రలుబన్ని గాంధీగార్ని చంపించినట్టు వాణ్ణికాస్తా చంపించేసేవాళ్లు.

చెల్లి : వోరి వీళ్ళదుంపతెగా !

అన్న . దుంపతెగటంగాదు, వాళ్ళ పునాదులు కదలాలి.

చెల్లి : అట్టాగైతే ఇప్పుడున్న రాజులకథలు కూడా మా పుస్తకాల్లోవున్న రాక్షసుల కథల్లాచెప్పొచ్చా ?

అన్న : యెందుకు చెప్పగూడదూ ? - భేషుగ్గా చెప్పొచ్చు.

చెల్లి : ఏదీ, ఇప్పుడున్న రాజుల్లో ఒకరికథ అలాచెప్పు చూద్దాం — అచ్చు పూర్వంవాళ్లు వ్రాసిన రాక్షసుల కథల్లా వుండాలిమరి.

అన్న : వాటిబాబులా చెప్తాను. ఎవరికథ చెప్పమన్నావ్ ?— నువ్వేకోరుకో. వాడు మాత్రం మహచెడ్డ దుర్మార్గుడై వుండాలి. రా జు లం తా అదేబాపతనుకో — కాని అందులో పరమ దుర్మార్గుణ్ణి కోరుకుంటే గాని కథఘాటుగావుండదు అప్పుడుగాని ఆ రా క్ష సు డి కి ఇం తిం త బా రా టి కోరలూ, గోళ్ళూ, మీసాలూ తగిలించటా నికి వీలుండదు.

చెల్లి ; సరే, ఇంకేం — నైజాం రాక్షసికథ చెప్పు.

అన్న : బలే కిరాతుణ్నే తావ్ — చెప్తున్నా విను — 'రాక్షసులందరిలోనూ, నైజాం కబంధుడు, వట్టిపరమ దుర్మార్గుడు. వాడికి కళ్ళులేవు కాళ్ళు మొదలేలేవు —

చెల్లి ; అదేమిటన్నాయ్ ?— నైజాంకి కళ్లూ కాళ్ళూ లేవా ?—

అన్న : ఉన్నా మనంలేవని చెప్పాలిసిందే. నిజంగా కళ్ళూ కాళ్ళూ వున్నవాడు కోటలో నుంచి బయల్దేరి ఊళ్ళమీదికొచ్చి ప్రజలు పడుతున్న కష్టసుఖాలు చూడాలి — అల్లా చూస్తున్నాడామరి ?—

చెల్లి : చూట్టంలేదు.

అన్న : చూడకపోయిన తరవాత ఆ కళ్లూ కాళ్లూ ఉంటేనేం ? ఊడితేనేం ?—అందుకనే కళ్లూ కాళ్ళూ లేవని చెప్తాం.

చెల్లి : ఓహో ! అడా !—

అన్న : వాడికి పేద్ద ఇంత దోనెపొట్ట. వాడు కూర్చుంటే, వాడిపొట్ట వాడిముందు, పెద్ద చాకిరేవు బానలాగా, ఆకాశ మంతెత్తున బోర్లించివుంటుంది. వాడి పొట్ట ఎంత పేద్దదో తెలుసా ? నిమిషానికి ఒకవెయ్యి మంది మనుష్యుల్ని మ్రింగినా వాడికి ఆకలి తీరదు. అట్టా, ఎప్పుడూ, ప్రతినిమిషం వేలకువేలు జనాన్ని పొట్టని బెట్టుకుంటూవే వుంటాడు, వాడికి బుర్రలేదు—

చెల్లి : ఆరే ! బుర్రలేకపోవట మేమిటి ?

అన్న : మంచిబుద్ధీ, ఆలోచనా వున్నవాణ్ణి, బుర్రున్న వాడంటాం, ప్రజల్ని పీక్కుతినే వాణ్ణి బుద్ధివున్న వాడంటామా ? - అనం - బుద్ధిలేనివాడంటాం. బుద్ధిలేనివాడు గనుక బుర్రలేనివాడన్నాం కబంధుడంటే మరే మిటనుకున్నావ్ ? 'కబంధం' అంటే తల లేనిమొండెం అన్నమాట.

చెల్లి : బలే, చిక్కే తెచ్చిపెట్టావ్ - లాభం లేదు ఇక కథ నడవదన్నాయ్.

అన్న : ఏం ?—

చెల్లి : బుర్ర లేకపోతే నోరెట్టాగన్నాయ్ ?— ఎబ్బే ! నోరులేకుండా రాక్షసుడేమిటి వాడి మొహం రాక్షసుడూ ?—

అన్న : ఓసి పిచ్చితల్లీ ! అదా ! - బుర్ర లేక పోతేమాత్రం నోరుంటానికేం. బుర్రలేని వాళ్ళు ఎంతమంది అరవటం లేదూ ? నైజాం కబంధుడుకూడా 'మతం మతం' అంటూ పెద్ద పెట్టున పిచ్చికుక్కలా గావు కేకలెట్టి అరుస్తూనే వుంటాడు.

చెల్లి : తలకాయ లేదన్నావుగదా మరి వాడి నోరెక్కడుందంటావ్ ?

అన్న : ఆ దోనెకడుపుకు మధ్యగావుంది. వాడు నోరు తెరుస్తే పేద్దకొండగుహలా వుంటుంది. ఆహో బిలబిలమంటారే — ఎపుడన్నా విన్నావా ?—అదుగో అలా వుంటుంది.

చెల్లి : సరే నోరు సంగతి తేలిపోయింది - ఇక కథ చెప్పు.

అన్న : కళ్ళూకాళ్ళూలేని కబంధుడు, కదల్లేక దక్కను పేట భూమికి మధ్యగా చతికిలబడి కూర్చునివుండాడు తక్కిన కబంధు లంద

♦ రక్షాంసి — పాలనే, — గురుబాల ప్రబోధిక.

రికిమల్లేనే. వాడిక్కూడా, చేతులురెండూ మహాచెడ్డబారు.

చెల్లి: చేతులంటే యేమిటి మరీ ?

అన్న: సిపాయి లొకచెయ్యి, మతపిచ్చి గూండాగాళ్ళు మరోచెయ్యి మజ్లిస్ ఇత్తెహదుల్ ముస్లిమీన్ రౌడీగాళ్ళులేరూ, వాళ్ళు రెండోచెయ్యన్నమాట. ఆపేరు చూదావా - ఎంత బారుందో ? - అందుకనే వాడిచెయ్యి అంతబారుగా వుందన్నామ్.

ఆచేతులు రెండూ, ఒకోటి కొన్నివేలమైళ్ల పొడుగున్నాయ్. రెండుచేతులూ రెండువేపుల్నుంచీ ముందుకుసాచి, ఊళ్ళకిఊళ్ళు చుట్టేసి నోటిదగ్గిరికి తెచ్చుకుని మ్రింగేస్తూవుంటాడు మనుష్యుల్నీ, ధాన్యపుకొట్లనీ, పళ్ళతోటల్నీ, చెరుకుతోటల్నీ, గడ్డివాముల్నీ, ఎడ్లనీ, ఆవుల్నీ పాడిగేదెల్నీ, బుచ్చాయిల్నీ—మళ్ళీమాట్లాడితే, ఎకరాలకి ఎకరాలే పంటపొలాల్నీ—అన్నిట్నీ చుట్టేసి నములుతూ వుంటాడు. ఆ కబంధుడి చేతుల్లోబడి తప్పించుకోలేక ఊళ్ళకిఊళ్ళే నాశనమై పోతున్నాయ్.

చెల్లి: ఓరి వీడిదుంప తెగా ! అలా నమిలెయ్యటానికి వాడికి ఎంతెంత పళ్ళున్నాయో !

అన్న. ఆ బ్రహ్మరాక్షసిగాడికి పందలకొద్దీ పళ్ళున్నయ్. వాడి కోరలు, ఒకోటి కొన్ని వందల మైళ్ళపొడుగున్నయ్. వాడిదంతాలు కొన్నివందల మైళ్ళు వెడల్పున్నయ్

చెల్లి. ఇక్కడ తెలియటంలే దన్నాయ్. కొంచం కధ విప్పవ్ -

అన్న: నైజాంనవాబు కోరలు దేశముఖులు, దంతాలు జాగీరుదార్లు. తెలియకపోవట మేవిటి ? వాళ్ళచేతనేగా వాడు జనాన్ని జీల్చి నమిలిస్తున్నాడూ ! —— ఆ కిరాతులు వందలకొద్దీ భూములాక్రమించుకు కూర్చో లేదూ ?

చెల్లి: దేశముఖులంటే ? . .

అన్న: ఆఁ ! .మన జమీందార్లు లేరూ.... ఆ రకం.

చెల్లి: రైతుల్ని పీక్కుతింటారే వాళ్ళన్నమాట ! సరే తెలిసింది. కధ చెప్పు.

అన్న: ఆ నైజాం కబంధుడు దక్కను పీఠభూమిమీద కూర్చొని, ఒకచేత్తో తూర్పు సముద్రాన్ని, 2వచేత్తో పడమటిసముద్రాన్ని అందుకోవాలని చేతులు చాస్తున్నాడు అటు బొంబాయి రేవులో దిగిన సరుకునీ, ఇటు బందరు రేవులో దిగిన సరుకుల్నీకూడా

(మిగతా 25 వ పేజీలో)

(11 వ పేజీ తరువాయి)

గుమ. అప్పుడే మైసూరు ప్రభుత్వము దీనిని తయారు చేయుటకు ఏర్పాట్లుచేసినది. ఆంధ్ర దేశంలోకూడా వెంటనే ప్రారంభించేలాచూడాలి.

## నూనె పరిశ్రమ

వేరుశనగ, అవిశ, నువ్వులు మొదలగు నూనెనిచ్చేపంటలు మనకు సమృద్ధిగాఉన్నాయి. కాని ముడిపదార్థాలుగానే ఎక్కువభాగం ఎగుమతి అవుతున్నాయి. యుద్ధకాలంలో వేరుశనగ నూనెపరిశ్రమ ప్రారంభింపబడింది. దానిని అభివృద్ధిచేయటమే కాకుండా, హైడ్రోజనేషన్ యంత్రాలవల్ల ఉపయోగకర వస్తువులుగా చేయవలెను.

అవిశనూనె మేలురకము తయారుచేసిన వార్నిసు రంగుల పరిశ్రమల అభివృద్ధికి ఎంతో ఉపయోగము కలుగును.

ఆముదపుపంటకూడ చాలా జాస్తి కలదు. మంచిరకము ఆముదము తయారుచేసిన లూబ్రికేటింగు నూనెపరిశ్రమాభివృద్ధికి ఉపయోగపడి కనీసం మనప్రాంతీయ యంత్రాలకు కావలసిన లూబ్రికేటింగు నూనెను మనము తయారుచేసుకోగలము.

కొబ్బరినూనె ఎక్కువగా తయారు చేయబడినా, సబ్బులు మొదలగునవి చేయుటకు ఇతరత్రా ముడిసరుకుగా ఎగుమతి అగుచున్నది. ఆంధ్రలో కనీసం ఒకటైనా సబ్బులు తయారుచేసే సంస్థలేదు సబ్బులు ఎంతో ఎక్కువగా ఖర్చు అవుతాయి. తయారుచేసే అవకాశాలుకూడా కలవు కనక ఇప్పటికైనా ఎక్కువగా ఈ పరిశ్రమకు అవకాశాలుగల గోదావరి డెల్టా ప్రాంతంలో, ఈ పరిశ్రమను స్థాపించటం అత్యవసరం.

# ఇతర పరిశ్రమలు

## ఎలెక్ట్రికల్ పరిశ్రమ

తీగలు మొదలైన లోహ సంబంధమైనవి తయారుచేసే అవకాశాలు లేకపోయినా ఎలెక్ట్రికల్ హీటర్లు, హోల్డర్లు. ప్లగ్సు మొదలగునవి తయారుచేసేందుకు ఇప్పటినుంచి ప్రయత్నాలు జరగాలి. ప్రాజక్టులవల్లపవర్‌వచ్చుట ఎక్కువ కాగానే వాటి అవసరము ఎక్కువై డిమాండు ఎక్కువగును. రసాయినిక పరిశ్రమలు. — ప్రస్తుత విజ్ఞాన కెమికల్సు నేషనల్ కెమికల్సు. అనిరెండుసంస్థలు బాగాపనిచేస్తున్నాయి. ఆంధ్ర ప్రజలయొక్క ప్రభుత్వముయొక్క సహాయ సంపత్తితో ఈ పరిశ్రమలు త్వరలో బాగా అభివృద్ధిఅయే సూచనలున్నాయి.

మందులు (డ్రగ్సు) మానవజీవితానికి ఈ నవ్యయుగంలో అత్యవసరము ఆరోగ్యానికి జీవన ప్రమాణ అభివృద్ధికి ప్రభుత్వం అనంఖ్యాకంగా ప్రణాళికలు తయారుచేస్తుంటే ఫార్మస్యూటికల్సు. డ్రగ్సు అవసరంఎంతో ఉంది. ఆంధ్రా ఫార్మస్యూటికల్సు గత పదిసంవత్సరాలుగా బాగా పని చేస్తోంది. మెర్‌లిక్ న్యూట్రియెన్ట్ వారిచే ఈస్టరన్ డ్రగ్సు అండ్ సిస్తసిస్ ప్రారంభింపబడింది ఇవి ఆంధ్రదేశ అవసరాలను తీర్చగలిగేట్లు అభివృద్ధిపరచాలి.

## సైన్‌టిఫిక్ పరికరాలు

ముఖ్యమైన పరిశ్రమ ఇది యొకటి. పరిశ్రమల అభివృద్ధితో, విద్యాలయాల అభివృద్ధితో, సైన్‌టిఫిక్ పరికరాలకి యంత్రాలు ఎక్కువగా కావలసివచ్చును. ఆంధ్రాసైన్‌టిఫిక్ కంపెనీ ఈవిషయంలో ఎక్కువగా సేవ చేస్తున్నది. యంత్రపరికరాలు, లేబరేటరీ పరికరాలు, విద్యాలయాలకి ఇస్తూ ఇతోధికంగా అభివృద్ధిచెందుతోంది. ముందు ముందు ఇంకా ఎక్కువగా అన్నివిధాల ఉపయోగపడుతుంది.

ఇంతవరకు ఆంధ్రదేశంలో పరిశ్రమల అభివృద్ధికిగల అవకాశాలను కొద్దిలో చెప్పేందుకు ప్రయత్నించాను. ఈ విషయం చాలా ముఖ్యమైనది విస్తృతమైనది. విపులంగా అన్ని విషయాలు ఇందులో చెప్పబడలేదు. వీలయినంత వరకు క్లుప్తంగా వివరించాను.

ఆంధ్రులు ఈ సమయంలో సరిగా పరిశ్రమలను అభివృద్ధిచేసుకోకపోతే ఇతరులు మన అవకాశాలను ముడిపదార్థాలను ఉపయోగించుకొంటారు. మొదటి ప్రపంచ యుద్ధంలో బెంగాల్, బొంబాయిలు అవకాశాలు ఎక్కువ లేకపోయినా సమయాన్ని సరిగా ఉపయోగించుకున్నాయి. ఇదేకారణంగా రెండవ ప్రపంచ యుద్ధంలో పంజాబు, యు. పి. లు అభివృద్ధి చెందాయి. మనకంటె చాలా ఎక్కువగాతమిళరాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. ఇప్పటికైనా ఆంధ్రులు మేల్కొని పరిశ్రమల స్థాపనకు పూనుకోవాలి. ఆంధ్రా ఛాంబర్ ఆఫ్ కామర్సు, ఇతర వ్యాపార, పరిశ్రమల సంఘాలు ఈ విషయం బాగా ఆలోచించాలి ప్రజలంతా చేయూతనిచ్చి పారిశ్రామిక అభివృద్ధికిగల అవకాశాలను సద్వినియోగము చేసుకోవాలని కోరుతున్నాను.

## 'శాంతిస్థాపనముచేస్తాం!'

ఓ భారత యువకులార!
ఇకనైనా గుర్తిస్తారా!
మతపురుగుల నగ్నస్వరూపం,
ఇకనైనా గుర్తిస్తారా!
మతోన్మాద రక్కసులకు
మద్దతిచ్చిన పర్యవసానం
బాపూజీ ఘోరహత్య!

. .     ....     ....

ఓ నరమాంస భక్షకులార!
తీరిందా! మీఆకలి!
కలిగిందా మీకుతృప్తి
హిందూ మతోద్ధరణ పేరిట
ఎన్నెన్నోహత్యలు, దోపిళ్ళు
గ్రామాలకుగ్రామాలే లూటీలు
ఎందరెందరో అమాయకుల ప్రాణాలు
చివరకు గాంధీజీ ప్రాణంకూడ
బలిగొన్నారా!

మీకండగ బిర్లాలు
మీకండగ తాతాలు
మద్దతుగా సంస్థానాలు
ఇంకా ఎందరెందరో
అతిరధులు మహారధులు
మీకండగవున్నారని ఆశించారా!
సాగవు! సాగవు! సాగవు!!
మీఆశలు, మీఆటలు
మీ కుత్రిమ పన్నాగాలు
మాప్రజా క్రోధాగ్నిముందు
సాగవు! సాగవు! సాగవు!!
ఇదిఅంతా గుర్తించేనా
రాజీనామాలు, సంస్థ రద్దులూ
మీహృదయ పరివర్తనయేనాఇది?
కాదు! కాదు!! మీయెత్తులు మాకుతెలుసు!
మీఎత్తులు మట్టిపాలు
మీఆశలు అడియాసలు
మీపునాదులన్నిటినీ
మట్టిపాలు చేసేస్తాం!
నేలబెట్టి రాసేస్తాం!!
మాబాపూ మదికోరిన
శాంతిస్థాపనముచేస్తాం!!!

— "కృష్ణకుమార్"

## మార్చింగ్ సాంగ్

తెలంగాణ గెరిల్లాలు
కదనభూమి నురికినారు
తొలగిపోవు దాస్యమింక
తప్పదోయి నేటితో॥ తె॥

రైతుకూలి శ్రమనుదోచి
రాజులైన దేశముఖులు
రైతుకూలి దెబ్బకిపుడు
రాలిపోవు మాటనిజము॥ తె॥

ప్రజలసొమ్ము కొల్లగొట్టి
వూళ్ళనెన్నొ తగులబెట్టి
ఏలదలచినట్టి నిజాం
ఎగిరిపోవు రోజులొచ్చె॥ తె॥

నీతిమాలి స్త్రీలజెరచు
ఘాతుకాల మిలిటరీని
ప్రతీకార దీక్షబూని
పాతిపెట్టి తీరుతారు॥ తె॥

నెత్రుటేరు లీదియైన
శత్రుమూక తుడిచిపెట్టి
మాతృభూమి చెరనుబాపి - స్వా
తంత్ర్యమే గెల్చుతారు॥ తె॥

సాగుకొచ్చు భూమినంత
రైతుకూలి ప్రజలకిచ్చి
దోపిడీలు లేకయుండు - ప్రజా
రాజ్యమే నిల్పుతారు॥ తె॥

"రావు"

★

## విజయం మనదే రారండోయ్

నడికట్టులు బిగియించాలి
నారీలోకము లేవాలి
మానముదోచిన నరకిరాతకుల
మాయఎత్తులతో మాడ్చాలోయ్॥
పిన్నపెద్దలము కదలాలోయ్,
పిరికిగుండె కరుకెక్కాలోయ్॥
చైనా, రష్యా చూపిన మార్గము
చేత శత్రువుల తరుమాలోయ్॥
గెరిల్ల యోధుల మహ్వాలోయ్,
గొప్ప ఖ్యాతి గడియించాలోయ్॥
నైజాం నరకము రూపుమాపియు,
నవయుగ స్వర్గము గట్టాలోయ్॥
విజయము మనదే రారండోయ్
ఉరికి శత్రువుల నరకండోయ్॥
తెగువతొ పోరే మగువలముందు
లగూతీసి శరణంటాదోయ్.॥

( 13 వ పేజీ తరువాయి )

ఆత్మకూరుచెరువుగుండా మాచెర్లమీదుగా చంద్రవంకగా ప్రవహించి ఎత్తిపోతలవద్ద 66 అడుగుల ఎత్తునుండి పడుతుంది.

హనుమంతు శవాన్ని ఫొటో తీసికొంటామన్నారు ప్రజలు. రూధర్‌ఫర్డ్ అంగీకరించలేదు. కోలుకొట్లలో హనుంతువాగునాను కొనియున్న శ్మశానంలో సమాధిచేశారు. గోరీ నిర్మించారు, ఈ శిలా శాసనం రూధర్‌ఫర్డ్‌కు సింహస్వప్నం ఇక్కడవుంచడానికి వీల్లేదు, మీయింట్లో వుంచుకోమన్నాడు. హనుమంతు భార్య, యింట్లో భద్రంగా ఉంచింది

మరోనెలరోజులకు రూధర్‌ఫర్డ్ మించాలపాడు వచ్చాడు, శిలాశాసనం బయటకు తెప్పించాడు. ముక్కలు ముక్కలుగా పగులగొట్టాడు. ముక్కలన్నీ తీసికొని పోయి బావిలో పారేశాడు

కాని హనుమంతువాగుప్రవహిస్తూనేఉంది. పల్నాటి ప్రజలు స్వాతంత్ర్య సమరానికి సిద్ధంగానే ఉన్నారు. ఎత్తిపోతల ఘోషిస్తూనేఉంది. ఎత్తిపోతల ఘోష పలనాటి స్వాతంత్ర్య ఘోష.

# సవాలన్న నైజాముకు సమాధాన మెవ్వడురా?

( 23 వ పేజీ తరువాయి )

మునివ్రేళ్ళతో అంది పుచ్చుకుని నంచుకో వాలని తడుము తున్నాడు. ఇక కథ పూర్తి చెయ్యనా—అడు కోటానికి పోవాలని చూస్తూన్నా వల్లేవుంది?

చెల్లి : ఊఁ చేసెయ్—

అన్న : కబంధుడు చేతుల్లో రామలక్ష్మణులు చిక్కడి పోయారు. వాళ్ళద్దర్నీ మ్రింగాలని చూస్తున్నాడు.

చెల్లి : రామలక్ష్మణు లెవరూ?

అన్న : రామలక్షణు లెవరూ? -అన్నదమ్ము లన్న మాట—రైతులూ, కూలీలూ నన్న మాట

చెల్లి : హిందువులూ ముస్లింలూ అనెందు కనుకో గూడదో.

అన్న : నీయిష్టం ఎట్లానైనా అనుకోవచ్చు.

చెల్లి : అన్నా యన్నాయ్! కథ ఇకనేను చెప్పద్దూ?

అన్న : ఏది చెప్పు చూద్దాం!

చెల్లి : రాముడు కొడవలిబెట్టి కబంధుడి రెండు భుజాలూ నరికేశాడు. లక్ష్మణుడు సుత్తి బెట్టి పళ్ళునాలగూ టపీటపా ఊడగొట్టే శాడు - అంతే యేమిటో తెలుసా! - దేశ ముఖులూ, జాగీర్దారులూ నన్న పన్నయ్యా రన్నమాట.

అన్న : బేషుగ్గా చెప్పావ్ - నిజంగా నీకు సాయంత్రం పిప్పరుమెంటు బిళ్ళలు తెచ్చి పెట్టాలిసిందే—

చెల్లి : సాంతం వినూ - అబ్బా! ఊరికే సొదా!

అన్న : ఆఁ! చెప్పు చెప్పు!—

చెల్లి : పరమ దుర్మార్గుడైన ఆ నైజాం రాక్షసిని రక్తం కక్కుతూ నోరు తెరుచుకుని .... హహహ! — జై రమారమణ గోవిందో హరి!

అన్న : చాలా బాగుంది - ఇకపోయి ఆడుకో!


## సంపాదకవర్గం

యస్. వి. నరసయ్య ( సంపాదకుడు )
యం. రామకృష్ణారావు
కె. ప్రత్యగాత్మ
యస్. వి. నారాయణ ( మేనేజరు )


బాలలెవరు లెవ్వరురా?
బాలచంద్రు డెక్కడరా?
'సవాల'న్న నైజాముకు
సమాధాన మెవ్వడురా?—
తెలుగుబిడ్డ లెక్కడరా?
వెలుగుకత్తు లెక్కడరా?
'సవాల'న్న నైజాముకు
సమాధాన మెవ్వడురా
తెలుగువాడి పురిటిగడ్డ
తెలంగాణా మనరాజ్యం—



రచయిత
శ్రీ తెన్నేటి సూరి

కలబడగల మొగాడుంటే
కలుపుకోండి మీ రాజ్యం—
తెలంగాణా తమ్మునిపై
చేయెత్తిన కబంధుణ్ణి
వధించగల మొగాడుంటే
బయల్దేరు బరిమీదికి.
మనతల్లిని చీరలొల్చి,
మానభంగమటరా?—ఛీ!
బ్రతికెందుకు మనమింకా?
బయల్దేరు! బయల్దేరు!—
బాలవీరు లెవ్వరురా?
బాలచంద్రు డెక్కడరా?
'సవాల'న్న నైజాముకు,
సమాధాన మెవ్వడురా?—
తెలుగుతల్లి బిడ్డలార!
తెలంగాణా బాలులార!
అన్నలార! తమ్ములార!
హడలకండి, వస్తున్నాం!!
వస్తున్నాం, వస్తున్నాం
తెలుగుతమ్ము లొస్తున్నాం
కబంధుణ్ణి, గిబంధుణ్ణి
కండలుగా, నరికేస్తాం!
వస్తున్నాం, వస్తున్నాం
వెలుగు కత్తు లొస్తున్నాం
నైజాం నరహంతకులను
నల్లులుగా నలిపేస్తాం.
జడవకండి! జడవకండి
కడికండలు రాల్చేస్తాం
తెలుగుజాతి తమ్ముళ్ళం
తెలంగాణా వస్తున్నాం—
తెలుగు తమ్ములొస్తున్నాం
తెలుగుకత్తు లొస్తున్నాం
నైజాముల, గీజాముల
కతంకతం చేసేస్తాం.
మిమ్మమ్మల కోసేస్తుంటే,
మడిగట్టుకు కూర్చోమని,
చెప్పే శ్రీరంగనీతి,
విసం, విసం, విసం, విసం,
వస్తున్నాం, వస్తున్నాం.
తెలంగాణ వస్తున్నాం,
తెలుగుతమ్ము లొస్తున్నాం,
వెలుగుకత్తు లొస్తున్నాం.

( 5 వ పేజీ తరువాయి)

సోషలిస్టు పార్టీలన్నీ, ఇంగ్లీసు లేబరుపార్టీతో సహా ఇదే పంథా.

ఈపంథా వల్ల ప్రజల నిత్యపోరాటాల విషయంలో మితవాద రాజీపద్ధతులవలంబించి కార్మిక వర్గాన్ని, పీడప్రజానీకాన్నీ చీల్చి బలహీన పరచడమే గాకుండా, కార్మికవర్గ భవిష్యత్తునూ ప్రపంచ స్వరూపాన్నీ మార్చివేయగల ముఖ్య సంఘటనల విషయంలో ఎప్పుడూ ప్రపంచ విప్లవానికి వెన్నుపోటు పొడుస్తూవచ్చారు. భవిష్యత్తులో యుద్ధాలు రాకుండాచేసేందుకు యుద్ధం సాగించాలని మొదటి ప్రపంచయుద్ధంలో సామ్రాజ్యవాదులవైపు చేరారు అల్లాగే రెండో ప్రపంచ యుద్ధారంభంలో ఫేసిస్టు వ్యతిరేకత పేరుబెట్టి చర్చిల్ ప్రభుత్వాల్లో చేరారు. ప్రజాయుద్ధ కాలంలోగూడ "జాతీయైక్యత" పేరిట రెండో రంగాన్ని వాయిదావేస్తూవచ్చారు. బానిసదేశాల వలసదేశాల స్వాతంత్ర్యాన్ని వ్యతిరేకించారు. పెట్టుబడిదారీ విధానమూ, కమ్యూనిస్టు విధానమూ రెండు నిరంకుశాలేనని ఒక గాటనే కట్టేసి, యూరోపియన్ ప్రజాతంత్ర సోషలిజమని" నినాదంతో సోవియట్‌యూనియన్‌కూ శ్రామికవర్గానికీ, కమ్యూనిస్టుపార్టీలకూ వ్యతిరేకమైన పంథా తీసుకున్నారు. అంటే మధ్యతరగతి విద్యాధికుల సోషల్ డెమాక్రటిక్ విధానం, తీవ్ర పదజాలంతో గూడినప్పటికి ఆచరణలో పెట్టుబడిదారీవర్గ పంథాయేనని స్పష్టపడుతూంది. తాము నడిపే ప్రభుత్వాన్నీ బూర్జువా నిరంకుశపంథాలోనే నడుపుకున్నారు

20 వ శతాబ్దారంభంనుంచీ ఎడతెగని సంక్షోభంలోపడ్డ సామ్రాజ్యవాదులు ప్రజలను తమ పాత బూర్జువా ప్రజాస్వామిక నినాదాలతో మోసపుచ్చలేని స్థితిలో పడ్డారు. తమ వర్గాన్ని కాపాడుకోడానికి, ప్రజలను అణచిపెట్టి, దోపిడీ కొనసాగించుకోడానికి, తమ దురాక్రమణ యుద్ధ విధానాన్ని అమలు పెట్టడానికి, సోషల్ డెమాక్రసీయొక్క, ఊగిసలాటను, దిగజారుడును, వీటికి ఫలితంగా వచ్చిన సామ్రాజ్యవాదము, కమ్యూనిజము కాక మూడోమార్గమున్నదనే సిద్ధాంతాన్ని ఉపయోగించుకుంటూ వచ్చారు.

## సోషల్ డెమాక్రటిక్ శిబిరంలో అఘాతం

కాని రెండవ ప్రపంచ యుద్ధకాలంనుంచి యీ సోషల్ డెమాక్రటిక్ విద్యాధికుల్లో గొప్ప మార్పు వచ్చింది. ఈ మార్పుకు కారణాలు : (1) ఇంగ్లండు, ఫ్రాన్సు అమెరికా ఇంతెందుకు మొత్తంమీద ప్రపంచమంతటాసామ్రాజ్యవాదులు యుద్ధంలో ఫాసిస్టు అనుకూలవైఖరితో దేశద్రోహానికైనా తలపడి, తమవర్గాన్ని కాపాడుకోవాలని ప్రయత్నించారు. యుద్ధానంతరం అమెరికా సామ్రాజ్యవాద నాయకత్వం క్రింద ప్రపంచాన్నంతా తిరిగి తమ గుప్పిట్లోకి లాక్కునేందుకు ప్రపంచాన్ని మూడో యుద్ధంలో ముంచడానికీ, అటంబాంబు మొదలైన ఆయుధ ప్రదర్శనాలతో యుద్ధజ్వరం పెంచడానికి ప్రయత్నించుతూన్నారు. మొదటి యుద్ధానంతర పరిస్థితులను యింకా దారుణరూపంలో రెండో యుద్ధానంతరం కల్పించాలని చూస్తున్నారు. (2) సోషల్ డెమాక్రసీ యొక్క నాయకత్వం, సామ్రాజ్యవాదులతో బలమైన సంబంధాలు ఏర్పరుచుకొని,"ప్రజలకిచ్చిన స్వాతంత్ర్యం, ప్రజాతంత్రం, సోషలిజం" అనేవాగ్దానాలను త్రోసిపుచ్చి తమ ప్రభుత్వాల్లో సామ్రాజ్యవాద పంథాలనే అమలు జరుపుతున్నారు. అందువల్ల ప్రజలు, సాంప్రదాయానికీ కమ్యూనిజానికీ మధ్యచీలి, సాంప్రదాయ బద్ధులై రాజకీయంగా వెనుకబడి ఉన్నవారు ఎన్నికలలో అభివృద్ధి నిరోధకులైన సామ్రాజ్యవాద ఫాసిస్టు పార్టీలను బలపరచడము, రోజురోజు పోరాటాలద్వారా చైతన్యవంతులై విప్లవ హద్దుల్లోకి వచ్చేప్రజలు వారికి దైనందిన నాయకత్వమిచ్చే కమ్యూనిస్టు పార్టీలను బలపరచడం జరుగుతున్నది. సోషల్ డెమాక్రటిక్ పార్టీలబలం ఈరెంటిమధ్యా నలిగి సన్నగిలిపోతూన్నది. సోషల్ డెమాక్రటిక్ విద్యాధిక సామాన్యానికి తమ నాయకత్వ విధానమంటేనూ సిద్ధాంతమంటేనూ కనువిప్పుకలుగుతూంది.

రెండవ యుద్ధకాలంలో హిట్లరు దాస్యంలో మునిగిన ఆయాదేశాల్లో ఫాసిస్టు వ్యతిరేక ప్రతిఘటనా పోరాటంలో కమ్యూనిస్టుపార్టీలే ఇతర ఫాసిస్టు వ్యతిరేకులందరికన్నా ఎక్కువ పట్టుదలతో, ధైర్యంతో, అశేషమైన త్యాగాలు చేసి పోరాడారు. కమ్యూనిస్టు సిద్ధాంతం యొక్క అకుంఠితమైన బలం రుజువైంది.

5 సోషల్ డెమాక్రసీ నాయకత్వం రాజ్యమేలే ఇగ్లండు ఫ్రాన్సు మొదలైన దేశాల్లో, యుద్ధానంతర పునర్నిర్మాణం జరపడంలేదు ఆ దేశాల ఆర్థిక రాజకీయ విధానాలు అమెరికా ఫాసిస్టు సామ్రాజ్యవాదం తోకకు ముడివేయబడ్డవి. ప్రజల నిత్య జీవితాలు సంకుచితమై కడుపుల నాగట్టుకోవలసి వస్తున్నది. కాని, తూర్పుయూరపు దేశాల్లో, కమ్యూనిస్టుపార్టీ, కార్మికవర్గాల నాయకత్వం క్రింద, భూస్వామ్యవిధానానికీ, సామ్రాజ్యవాద ఫేసిస్టువిధానాలకూ వ్యతిరేకంగా, నూతనప్రజాతంత్ర ప్రభుత్వా లేర్పడ్డాయి. ఆదేశాల్లో యుద్ధానంతర పునర్నిర్మాణం చురుకుగా, అవిచ్ఛిన్నంగా సాగుతోంది. విద్యార్థులు, యువకులు, యితరవిద్యాధికులంతా, కార్మిక కర్షకులతోపాటు పునర్నిర్మాణ కార్యక్రమంలో, మనోవాక్కాయ కర్మలా పాల్గొని, దోపిడీ దరిద్రంలేని నూతనజీవిత నిర్మాణం చేస్తున్నారు. దేశద్రోహుల నణచివేశారు. ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆట లక్కడ సాగడంలేదు.

6. సోవియట్ యూనియన్ సాధించిన మహత్కార్యాలు, ముప్ఫైయేళ్ళు దాటలేదు. ఇప్పటికే రెండుసారులు ప్రపంచ సామ్రాజ్యవాదుల సైన్యాన్ని ఎదిరించి యుద్ధరంగంలో పోరాడిజయించింది. ప్రపంచ పెట్టుబడిదారీ విధానం తప్పించుకోలేని ఆర్థిక సంక్షోభాలూ వ్యాపార మాంద్యాలూ, నిరుద్యోగమూలేని, సోషలిస్టు ఆర్థికవిధానాన్ని నిర్మించింది. దోపిడిదారీ వర్గాలన్నింటినీ రూపుమాపి, సర్వతోముఖమైన ప్రజాతంత్ర రాజ్యాంగమును ప్రపంచంలో ఆరోవంతు ప్రదేశంలో నివసించే తన ప్రజలకందించింది రెండుయుద్ధాలకూ మధ్య సుస్థిర ప్రపంచశాంతికి, నిశ్చలంగా నిలుచుని పోరాడి, సోషలిస్టు అంతర్జాతీయ రాజకీయనీతి యొక్క నిజాయితీని రుజువుచేసింది. —

## సోవియటు నూతనసృష్టి

జమీందారీ విధానము పెట్టుబడిదారీ విధానమూ ఎలాగైతే తమ విద్యాధికవర్గాలను సృష్టించుకున్నాయో. సోవియటు యూనియన్ గూడా, క్రొత్త విద్యాధిక వర్గాలను, కార్మికులనుండి, కర్షకులనుండి సృష్టించింది ఆర్థిక రంగంలో, రాజనైతిక రంగములో, శాస్త్రీయ విజ్ఞానరంగంలో సాహిత్యరంగంలో, అన్ని రంగాలలో సోవియటు విద్యాధికులు పెట్టుబడిదారీ దేశపు విద్యాధికులందరినీ మించి ఉన్నతమైన పరిస్థితులను సృష్టించింది. యుగయుగాల ప్రపంచ మానవ నాగరికతావృక్షం పూచిన దివ్య కుసుమం లాంటిది సోవియటుసమాజం సోవియటునాగరికత సోవియటు సంస్కృతి, సోవియటు జీవిత

సౌఖ్యము, హిట్లరు నాజీ సైనిక రాక్షసులను తుడిచిపెట్టిన సోవియట్ ప్రజల రాజకీయ ఐక్యత, దీక్షాదక్షత, వీరత్వము, దేశదేశాలకూ ప్రాకి, ప్రజలను మేల్కొల్పుతున్నది. శాంతి స్వతంత్ర కాముకులైన ప్రపంచ ప్రజలకూ నూత్న ప్రజాతంత్ర దేశాలకూ బానిసదేశాలకూ, అగ్రగామియై ప్రత్యక్షనాయకత్వం వహించి అంతర్జాతీయ సంస్థలలో ఆంగ్లో-అమెరికన్ యుద్ధోన్మాదుల నెదిరించి ప్రపంచ సుస్థిరశాంతికొరకు అకుంఠితంగా పోరాడే సోవియటు రాజనీతి చతురతకు పెట్టుబడిదారీ దేశాల విద్యార్థులు దిగ్భ్రాంతులౌతున్నారు. ఆకర్షింపబడుతున్నారు.

సోషల్ డెమాక్రటిక్ విద్యార్థిక వర్గాల్లో నాయకత్వానికి అనుచరులకూ తీవ్రమైన అగాధం యేర్పడ్డది. నాయకత్వం ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాదులకు తాళం వేస్తూంది. దురాక్రమణ యుద్ధోన్మాదులలో భాగమైపోయింది. అనుచరవర్గం శాంతికాముకులు సోవియట్ అనుకూలురూ, తమతమ దేశాల్లో విప్లవ ప్రజాఉద్యమాలకు సన్నిహితులూ అవుతున్నారు.

## ప్రస్తుతం

ప్రపంచం రెండుభాగాలూగా చీలింది. ఆంగ్లో అమెరికన్ కూటమి నాయకత్వంక్రింద ప్రపంచంలోఉండే అభివృద్ధి విరోధులంతా ఒకవర్గం, అంతా ఒకశిబిరం - సోవియట్ నాయకత్వంక్రింద తూర్పు యూరపు ప్రజాతంత్ర దేశాలూ, బానిసదేశాల, వలసదేశాల ప్రజలూ, ప్రపంచ పీడిత ప్రజాసామాన్యమూ ఒకశిబిరం. మొదటి శిబిరం యుద్ధోన్మాద శిబిరం. రెండోది శాంతికాముక శిబిరం. ప్రపంచంలో ప్రముఖ రచయితలు, విజ్ఞానవేత్తలు, సిద్ధాంత కారులు, శాస్త్ర పరిశోధకులు, చిత్రకారులు, నటకులు, ఇతర లలితకళాభిజ్ఞులు యీ శాంతిశిబిరంలో ఉన్నారు. పూర్వం రష్యాలో శ్రామికవిప్లవం నాడున్న, అనుమానాలు అపోహలు అంతరించి యీనాడు వీరంతా శ్రామికవర్గానికీ కమ్యూనిస్టు పార్టీలకూ సోషలిస్టు సమాజ స్థాపనకూ స్నేహితులుగా, అనుకూలురుగా, పోరాడే సైనికులుగా వున్నారు.

ఆంగ్లో అమెరికన్ సామ్రాజ్యవాద ఫాసిజాన్ని నాశనంచేసి, దోపిడీలేని, న్యాయమైన సంపాదన, సుఖమైన జీవితం నిర్మించే ఒక నూతన ప్రజాతంత్రం వైపు ప్రపంచ ప్రజలు పురోగమిసున్నారు. ఈ నూత్న ప్రజాతంత్ర విప్లవం సోషలిస్టువిప్లవప్రభావంలో శ్రామికవర్గ ప్రాబల్యంక్రింద, సంపూర్ణంగా విజయవంతమై ప్రపంచసోషలిస్టునిర్మాణానికినిరాఘాటంగాసాగిపోతూంది. ఏదేశానికాదేశంలో శ్రామికవర్గ ప్రాబల్యం క్రింద, భూస్వాములకు గుత్త వ్యాపారులకు, పెట్టుబడి దారులకు వ్యతిరేకంగాను, ప్రపంచంమొత్తంమీద ఆంగ్లోఅమెరికన్ సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగానూ విశాలమైన నూత్న ప్రజాతంత్ర సంఘటన నిర్మింపబడుతున్నది. యూరప్‌లో బాల్కన్ రాజ్యాలూ ఆసియాలో చైనా మార్గదర్శకాలుగా ఉన్నాయి. ఈఐక్యసంఘటనలోఅత్యధికభాగం విద్యార్థికులు తమ ఆశలు జ్యోతులై ఉజ్వలంగా వెలగటం చూస్తున్నారు. సముచితమైన పాత్రనిర్వహించటానికిముందుకు వస్తున్నారు.

సాంప్రదాయకమైన బూర్జువా, సోషలిస్టు, సోషల్ డెమాక్రటిక్, డెమాక్రటిక్ నాయకత్వాలు, "కమ్యూనిస్టు దురాక్రమణ" యని గడగడలాడిపోయారు.

నూతన ప్రజాతంత్ర విప్లవం జయించి తీరుతుంది. ప్రపంచం సోషలిజంవేపుకు సాగిపోతుంది.

( 15 వ పేజీ తరువాయి )

ఇట్లా చైనాప్రజలు మారణ ఆయుధాలకి బలి, ఆర్థికసంక్షోభానికి బలి, దొంగవర్తకులకి బలి, అవి దేశాన్ని సంఘజీవితాన్ని. జంగ్ ప్రభుత్వ విధానం బలితీసుకుంటూంటే, చైనా యువజనవిద్యార్థిసంఘాలు నిషేధింపబడి రహస్యంగా పనిచేయాలసివస్తోంది. కళాశాలలో అధికారులచే ఏర్పరచబడ్డ విద్యార్థుల స్వపరిపాలనా సంఘాలద్వారా పనిచేయాలిసివస్తోంది. ఉద్యమఉద్యమానికి పోరాటాలను నడుపుటకు యాక్షనుకమిటీలు ఏర్పరచి కార్యక్రమం దేశవ్యాపితంగా కొనసాగించబడుతోంది. పోరాటం తీవ్రరూపం ధరిస్తే కమిటీలు విస్తృతమై వాడవాడలా అల్లుకుపోతాయి. విద్యార్థులు ఎప్పుడూ విప్లవనాయకత్వంలో వెనుకంజ వేయలేదు. నిజానికి విప్లవజ్వాలకు తరగని సంద్రం విద్యార్థిఉద్యమం.

విశ్వవిద్యాలయాలలోనూ, కళాశాలలోనూ కూడ ఉపాధ్యాయులు విద్యార్థి విప్లవ నాయకత్వానికి గురువులు, పునాది. ఈవిషయం చైనాలో మూడవపార్టీ 'డెమాక్రటిక్'లీగులో వారిపాత్రచూస్తే బాగాతెలుస్తుంది. ఈమధ్యనే ఆపార్టీ జంగ్ ప్రభుత్వంలో చేరనిరాకరించినందుకు నిషేధించబడింది. ఆయినా మన దేశంలోని విద్యావేత్తలలా కాకుండా చైనా విద్యావేత్తలు విద్యార్థి ఉద్యమానికి మరుపురాని రక్షకులు, నాయకులు. ఇద్దరుప్రముఖ విశ్వవిద్యాలయ ఉపాధ్యాయుల ప్రాణాలను జంగ్ రహస్యపోలీసులు బలిగొన్నారు.

ఈ బలి కార్యక్రమం సాగేస్థితి దాటింది. జంగ్‌ల పరిపాలనలో ఇట్లా ఉంటే నూతన ప్రజాస్వామిక చైనా విస్తృతమవుతోంది. ఐక్య ప్రజాస్వామ్య చైనాకు విప్లవవిద్యార్థులు నాయకత్వం వహిస్తున్నారు.

విప్లవానికి విజయం తప్పదు ప్రజాస్వామ్యాని జే జేలు. విప్లవ విద్యార్థి నాయకత్వానికి జేజేలు.

(9 వ పేజీ తరువాయి)

వృత్తి ఆటగాడుగా పాల్గొని గణించాలని చూచాడు. ఎక్కువ లాభం కలుగలేదు జాతి కుక్కలతోటి, చివరికి మోటారుకార్ల తోటి, పరుగుపందేలకి దిగాడు. ఏ జంతువుతోనైనా సరే, ఏమిషన్‌తోనైనాసరే — జీవితవ్యయం సంపాదించిపెట్టేది ఏదైనాసరే — పందేలలో పాల్గొని కాలం గడిపాడు. ఆఖరికి 1938 సం; లోనే ఆటలలో మేటిగా ప్రపంచ విఖ్యాతి పొందిన రెండు సంవత్సరాలకి కష్టదశలో 'ఆటస్థలాలను కాపాడే సేవకుడుగా' పనిలో కుదిరాడు, ఎవరి సహాయంలేక 1939 సం॥లో దివాలాకోరయాడు.

ఏదోలా జీవితం గడపటమే అతని సమస్య. భార్య ఇద్దరుపిల్లల సంసారం సాగాలి. డాలరు రాజ్యంలో జాత్యహంకారం విఖ్యాత ఎథిలిటిక్ జెస్సీని బలితీసుకొంది. ప్రస్తుతం ప్రత్యేకించి నీగ్రోలకొరకు కట్టబడ్డ సినిమాహాల్లో చూపించటానికి ప్రత్యేకంగా తీసిన 'మామ్ — డాడ్' చిత్రాన్ని మోస్తూ తిరుగుతున్నాడు.

'అమెరికాలాంటి దేశాలలో సోషలిజం వచ్చేదాక రాబ్సన్ రచన అతని హృదయంలో నాటుకుపోయింది. అమెరికన్ తెల్లప్రభువుల 'సభ్యత - సమానత' అరుపులు నేతి బీరకాయలని జీవితంలో ప్రత్యక్షంగా చూచాడు. ఏమో తెలియనిచిన్నతనంలో నాలుగు నలుసులకోసం పనిచేశాడు. ఈరోజూ బ్రతకటంకోసం పని చేస్తూనేఉన్నాడు, కాని ఈరోజు కోటాను కోట్లలో తనూ ఒకడై ఆత్మ విశ్వాసంతో సోషలిజంలేని అమెరికా'జీవంలేని కష్టె. జీవం కావాలి. జీవం పోయాలి' అనే ధీమా తో ముందుకు సాగిపోతున్నాడు. కసిగా 'బలికి ప్రతిబలి' అని అతని హృదయం కేరుకేరుమంటోంది.



## ఉపాధ్యాయ

### ఆంధ్రరాష్ట్ర ప్రాథమికోపాధ్యాయ ఫెడరేషన్ మాసపత్రిక

కార్యాలయం. కొత్తపేట, గుంటూరు.

నేటి బాలురు రేపటి పౌరులు. జాతీయవ్యవ ,లో భావిపౌరుల భవిష్యత్తు ప్రాథమికోపా ్యాయులమీద ఆధారపడివుంది. అటువంటి ఉపాధ్యాయుల స్వంతపత్రిక 'ఉపాధ్యాయ' మొదటిసంచిక వెలువడింది. పరిచయ వాక్యా ంలో చెప్పినట్లు "ప్రభుత్వ జి. ఓ. లు అయ్య ార్ల విందువార్తలు క్రాస్‌వర్డుపజిల్సు...." ాక "వారి(ఉపాధ్యాయుల) పరిస్థితులను బాగు ర్చడానికి...నూటికి నూరుమందిని విద్యా ంతులనుచేసే నూతన ప్రజా విద్యావిధానం ొరకు విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య ర్పడిన అగాధాలను నిర్మూలించి .." కృషి ల్పుతుందని ఆశిస్తాం.

'భారత ప్రభుత్వ విద్యాప్రణాళిక దేశ అవ సరాలను తీర్చగలదా' అన్నవ్యాసంలో జాతీయ ాయకులు అధికారంలో ఉండి బ్రిటిష సామ్రాజ్యవాద ఏజంట్లు తయారుచేసిన ప్రణాళి ను జాతీయ ప్రణాళిక అంటూ, అదికూడ న్నో సం॥లకు గాని పూర్తికాకుండా, ఎట్లా ిద్యావ్యాప్తిని అరికట్టున్నారో ఎత్తిచూపడమే ాకుండా ఎక్కడికక్కడ చర్చించి ప్రణాళి కను బూటకపు సంస్కరణగా రుజువుచేశారు. 'నాట్రాన్సుఫరు' కథ ఉపాధ్యాయుల కడ గండ్లను చిత్రించింది. ఇటువంటి సమస్య ప్రాధాన్యకథలను ఇంకా ప్రచురిస్తారని ఆశి స్తాము.

'కనీసకోర్కెలకు పోరాటమే శరణ్యం' అన్న వ్యాసంచదివితే ఉపాధ్యాయులుకూడ కార్మికులేనని కాకపోతే తెల్లచొక్కా కార్మికు లని ఇతర కార్మికులలాగ ఎందుకు వారికిగూడా పోరాటమే శరణ్యమైందో అర్థమవుతుంది. కార్మికునికి యజమానులు ల్లాగా, ఉపాధ్యాయులకు అధికారులు మేనేజర్లు. వారూ సామదాన (లంచ) భేద (ప్రమోషన్) దండో (బర్తరఫ్) పాయాలను ఉపయో గిస్తారు. ఈవ్యాసం రాష్ట్ర ఉపాధ్యాయులందరికీ సరైన నాయకత్వం చూపింది.

'వార్తలు, విశేషాలు, మన విజయాలు, శీర్షికలు ఆకర్షణీయంగా ఉన్నాయి. పద్యాలు గేయాలుకూడా ఉన్నాయి.

వచ్చే సంచికలలో విద్యార్థి - ఉపాధ్యాయ సామరస్యాన్ని పెంపొందించే రచనలు గూడా ప్రచురిస్తారని ఆశిస్తాం,

—ఎస్. టి. ఆర్,

♦ ♦ ♦

## ఆంధ్రవనిత

### ఆంధ్రరాష్ట్ర మహిళాసంఘ మాసపత్రిక

కార్యాలయము

సూర్యారావుపేట, బెజవాడ.

ఆంధ్రవనిత 1, 2 సంచికలు మాకార్యా లయం చేరినవి.

రెండు సంచికలలోనూ శాస్త్రీయవిజ్ఞాన వ్యాసాలు చాలాఎక్కువగా ఉన్నాయి. ఒక్క రెండవసంచికలోనే బాలశిక్షణ, శాస్త్రవిజ్ఞానం, రోగి, ఉపచర్య, మొదలగునవి ఉన్నాయి, ఇటువంటివ్యాసాలు తగ్గించివేస్తే బాగుం టుందేమో,

ఆంధ్రవనిత రాష్ట్రమహిళాసంఘమాసపత్రిక. దానికి అనుగుణ్యంగానే స్త్రీలు, అవకాశాలు లాంటి వ్యాసాలుఉన్నాయి ఇంతవరకు రెండు మూడు మాసపత్రికలు స్త్రీలకోసమే అంటూ వెలువడుతున్నాయి, కాని వాటినిండా చెత్త కథలు - నవ్వితేనవ్వండి-తప్ప మహిళల నభి వృద్ధిపరచే వ్యాసాలు ఉండవు. ఆంధ్రవనిత అలాకాకుండా విజ్ఞానవ్యాసాలు, మహిళలలో ఉన్న సాంఘికదాస్యభావాలకు వ్యతిరేకంగానే కాకుండా, మహిళలలో ఆర్థికంగా అధోగతిలో నున్న సామాన్య స్త్రీల సమస్యలపై దృష్టి 'కేంద్రీకరించి' పొగాకు కార్మికస్త్రీలు లాంటి వ్యాసాలు రచించటం ప్రశంసనీయం. ముందుముందు ఇతరఆకర్షణీయమైన శీర్షికలు కూర్చుకుని ఆంధ్రవనిత మహిళలకు ఇతోధిక సేవ చేయగలదని ఆశిస్తాం,

## స్వీకారం

విశ్వ సాహిత్యమాల రాజమంద్రి

- డెప్యూటీ చైర్మన్ (చీనా విప్లవకథలు)
- యక్ష ప్రశ్నలు
- టాల్‌స్టాయ్ కథలు
- గోర్కీ, కథలు
- విప్లవ సందేశం (క్రోపాట్కిన్)
- లెనిన్ జీవితకథలు

ప్రగతి ప్రచురణాలయం

- రష్యా, చైనా - రాజ్యాంగాలు

మహోదయ ప్రచురణలు

- సుబ్బలక్ష్మి కథలు

ప్రజాశక్తి ప్రచురణాలయం

- మాభూమి (తెలంగాణా విప్లవగాథ, రెండ ముద్రణ)
- మృత్యుంజయులు
- ముత్యాల సరాలు
- నేటి భారతదేశం
- మార్క్సిస్టు మూలసూత్రాలు

నూతన పత్రికలు

- వాణిజ్య
- దీనబంధు
- మాతృభూమి జన్మదిన సంచిక.

## చందాదారులకు ప్రకటన

ఆర్యా,

మీకు సరిగాకాపీలు అందనిచో కార్యాలయా నికి కార్డు వ్రాయునపుడు, మీ చందా నెంబరు చందా సంవత్సరమో లేక 6 నెలలో, లేక 3 నెలలో తెలియ పర్చుతూ పూర్తి అడ్రసు తెలియ పర్చవలెను. ఇటుల పంపకొన్నచో పెక్కు చందాలలో పేరు వెదకుట చా కష్టంగా ఉన్నది. దయవుంచి వివరములతో పంపవలయును.

— మేనేజరు

( 19 వ పేజీ తరువాయి )

పాట్నా సమావేశంయొక్క పై ప్రకటనే అతివాదులు శ్రామికవర్గం యెడ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించుటకు ముందుకు వస్తున్నారని స్పష్టం. నేడు చీలిపోయియున్న కార్మిక, కర్షక, విద్యార్థి యువజన సంఘాలలోగూడ ఐక్యత నెలకొల్పి యీ నూతన ప్రజాసంఘటనా నిర్మాణమును బలపర్చవలయుననిగూడ ఈ పాట్నా సమావేశంలో నిర్ణయింపబడింది. క్లిష్టపరిస్థితులలో దేశ అతివాదపక్షాలు తీసుకొనిన యీ చారిత్రాత్మక నిర్ణయాలు - యువకులకు ఆదర్శప్రాయమైనవి.

## సోషలిస్టు నాయకుల మార్గం

సోషలిస్టుపార్టీ దేశంలోని అతివాద పార్టీలలో రెండవ పెద్ద పార్టీ అతివాదపక్షాల ఐక్యతను నిర్మించుటకు అన్ని అతివాదపార్టీలు సమావేశమయినప్పుడు - అతివాదపక్షాల ఐక్యతలో తమకు విశ్వాసం లేదని సోషలిస్టుపార్టీ నాయకులు ప్రకటించారు. నేటి ప్రభుత్వాలు ధనికులకు, దొంగమార్కెటుదారులకు తోడ్పడుతూన్నాయిగాని, బీదప్రజలకు తోడ్పడు పంథాను తీసుకొనుటలేదని సోషలిస్టు నాయకుడు శ్రీ జయప్రకాశ్ పదేపదే విమర్శించారు. రెండవప్రక్క సోషలిస్టులు కోరుతున్నట్లు శ్రామికప్రజలు తమ హక్కులు సాధించుటకు అన్ని అతివాదశక్తుల ఐక్యత అవసరమని ప్రజా పోరాటాలలో కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్బంధవిధానం అనుభవించిన సోషలిస్టు వర్కర్లు ఎల్లరూ అభిప్రాయపడుతున్నారు. ఇట్టి సమయంలో సోషలిస్టు నాయకులు అతివాద ఐక్యసంఘటనావశ్యకతను గుర్తించ తిరస్కరించుట విచారకరం.

సోషలిస్టు నాయకులు దేశంలో సోషలిజంను నిర్మిస్తామంటున్నారు. కాని సోషలిజంఎడ విశ్వాసమున్న వివిధపక్షాలు ఐక్యమయి నేటి పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థను పడద్రోయనప్పుడు సోషలిజం నిర్మించడమెక్కడ? ఎట్లు? నేటి అతివాద ఐక్యసంఘటనను వ్యతిరేకించుటయన్న భారతదేశంలో భవిష్యత్తులో నిర్మించనెంచిన సోషలిస్టు రాజ్యాంగవ్యవస్థకు గూడ అడ్డుతగులుటయే

సోషలిస్టుపార్టీ నాయకులు నూతన ప్రజాసంఘటనలో ప్రముఖపాత్ర వహించవలసిన ప్రజాసంఘాల ఐక్యతకుగూడ సుముఖులుగా లేరు. ఉన్నచీలికలు చాలవని నూతనంగా వివిధ వర్గసంఘాలను 'సోషలిస్టుల ఆధ్వర్యాన ప్రత్యేకంగా స్థాపిస్తున్నారు. ఉన్నచీలికల నివారణకు కృషిజేయ నిరాకరిస్తున్నారు.

అతివాదపక్షాలలో సోషలిస్టు నాయకత్వం అవలంబిస్తున్న యీపంథాతో ఏర్పడుతున్న ఫలితాలను ఒక్క పెట్టుబడిదారీవర్గం మాత్రం ఉపయోగించుకొంటూంది. అన్ని అతివాద పక్షాలు నడుపు పోరాటాలను రక్తపుచేరులలో ముంచెత్తుతోంది. కాంగ్రెసునుండి అతివాద పక్షాలన్నింటిని బయటకుగెంటి కాంగ్రెసును ఒక పెట్టుబడిదారీ సంస్థగామార్చి కాంగ్రెస్ యొక్క వెనుకటి చరిత్రను తనవర్గప్రయోజనానికి, ప్రజాదోపిడికి ఉపయోగించుకో నెంచుతోంది.

సోషలిస్టునాయకులు ఐక్యతా వ్యతిరేక పంథాను తీసుకొనినా సోషలిస్టు వర్కర్లు దైనందిన పోరాటాలలో యితరఅతివాద పక్షాలతో ఐక్యతకు ముందుకొస్తున్నారు. వివిధ సోషలిస్టుపార్టీ మహాసభలలో - నాయకత్వానికి రుచింపకున్నా అతివాద ఐక్యసంఘటనను గూర్చి చర్చలు జరుపుతున్నారు. ఈమార్గం మనప్రజా అవసరాలను తీర్చుటకు తోడ్పడు అతివాద ఐక్యసంఘటనకు తప్పకదారితీస్తుంది. ఐక్యతకుకోరే సోషలిస్టువర్కర్ల కృషి ఫలించి తీరుతుంది.

## యువకుల పాత్ర

నేటిప్రభుత్వాలు యువకుల ఆశయాలను తీర్చలేవని; యువకులకు వెనుకజేసిన వాగ్దానాలన్నిటికి ఎప్పుడో కాంగ్రెస్ - లీగు నాయకులు చెల్లుచీటీ యిచ్చారని స్పష్టపర్చుతాయి. యువకుల ఆశయాలు అమలుజరుపుటకు నేటి ప్రభుత్వంస్థానే శ్రామికవర్గ ప్రతినిధులతో గూడిన ప్రభుత్వంరావాలి. నేటిసామ్రాజ్యవాద ఆర్థికవ్యవస్థస్థానే నూతనప్రజాతంత్ర ఆర్థిక వ్యవస్థతో మనసమాజం నిర్మింపబడాలి. ఈ కర్తవ్యనిర్వహణలో యువకులపాత్ర అతి ప్రధానమైంది.


ఇందుకు యువకులు వివిధవర్గ ప్రజలు తమ హక్కులకొరకు సాగించే పోరాటాలతో సన్నిహిత సంబంధాలను ఏర్పరచుకొనాలి. నేటి ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా జరుపబడుతున్న యీ పోరాటాలనెల్ల బలపర్చాలి ఇట్టి వర్గ పోరాటాలలో పాల్గొను ప్రజలనెల్ల నూతన ప్రజాసంఘటనలోనికి కొనిరావాలి. ఈ ప్రజాసంఘటనలో అతి తక్కువ కాలంలో దేశంలోని శ్రామికప్రజలను ఐక్యపర్చుటకు తోడ్పడు అతివాదపక్షాల ఐక్యతకుగూడ యువకులు పాటుపడవలసియుంది.

యువకులు యీ మహత్తర బాధ్యతలను నిర్వహించుటకు ప్రథమంగా నేటి యువజనోద్యమంలోనిఅనైక్యతమరూపుమాపి వివిధ పక్ష యువకులూ ఒకే సంస్థలో, ఐక్యమవ్వవలసియుంది. ఐక్యతా వ్యతిరేకుల పలుకుబడినుండి యువకులను రక్షించి - యువజనోద్యమ ఐక్యతావశ్యకతను ప్రతి యువకుడు గుర్తించుటకు యువజనుల హక్కులకొరకు పోరాటాలు నడపాలి. యువకులను పీడిస్తున్న నిరుద్యోగం-తక్కువ జీతాలు - హెచ్చు పనిగంటలు - జమీందారీ చట్టాలు - ప్రజాతంత్ర విద్యా ప్రణాళికలకొరకు యిట్టి ఐక్యపోరాటాలు నడపాలి. ఈ పోరాటాలద్వారా నిర్మింపబడే ఐక్యత నూతన ప్రజాతంత్ర ప్రభుత్వంకొరకు పోరాడేశక్తులను బలపర్చుతుంది. నేటి ప్రజావ్యతిరేక ధోరణులను ప్రజలనుండి దూరం జేస్తుంది.

నేడు మనపైనున్న యీ మహత్తర కర్తవ్య నిర్వహణలో వేలకొలది యువకుల పవిత్ర జీవితాలను త్యాగంజేసి ఐక్య ప్రజాసంఘటనను నిర్మించి తద్వారా నూతన ప్రజారాజ్యాన్ని నిర్మించుకొని నేడు సర్వసౌఖ్యాలు అనుభవిస్తున్న యుగోస్లోవియా, జకోస్లోవియా యువజనులను ఆదర్శంగాగొని ముందుకు పోదాం.

తమ దేశాలలో ఐక్య ప్రజాసంఘటనలను దేశీయ పెట్టుబడిదార్లకు, సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా నిర్మించి నూతన ప్రజాతంత్ర ప్రభుత్వాల కొరకు ప్రజాయుద్ధాలను సాగిస్తున్న చైనా, ఇండోనేషియా; వీట్‌నాం; గ్రీస్ యువకులను మన కాదర్శంగా తీసుకొని ముందుకు సాగిపోదాం. ఇదే అంతర్జాతీయ విప్లవ యువజనోద్యమం మన ముందుంచిన బాట. మన మా బాటనే ప్రయాణం జేద్దాం. జయించి తీరుతాం. నూతన ప్రజాతంత్ర ప్రభుత్వాన్ని నిర్మించి, నూతన సృష్టిని ప్రారంభిద్దాం.

(ఈ పైవ్యాసము ప్రజాఐక్య సంఘటనా నిర్మాణానికి దోహదమిస్తుందని ఆశిస్తున్నాను. ఉద్యమాభిలాషు లందరు యీ పైసూచించిన వ్యాసమును చర్చించాలని అభిప్రాయం.)



మంగోలియా ప్రతినిధులు ·

( 21 వ పేజీ తరువాయి )

గురించి చెప్పారు. ఇదే విధంగా అనేకదేశాల ప్రతినిధులు మాట్లాడారు. కాని మహాసభలో పరాకవాణి వినిపించింది: అదిపీడనా, దోపిడి దరిద్రం నుంచి విముక్తిపొందిన యువజన వాణి, ప్రపంచ యువకులకు ఆదర్శంగా అల రారుతున్న వాణి అది ! ఆ దే సో వి య ట్, యుగోస్లేవియా దేశాల సౌహార్ద ప్రతినిధుల సందేశం ! ఆగ్నేయాసియా యువక ప్రతినిధు లంతా తమకష్టాలనుగురించి చెప్పుకున్నారు. సోవియట్, యుగోస్లేవియా యువకులు తమ విజయాలను గురించి చెప్పారు. వారి విజ యాలు మిగతా ప్రతినిధుల నెంతో ఉత్తేజ పర్చాయి. తమదేశాలనుంచికూడా సామ్రాజ్య వాదులను తరిమికొట్టి నూతన ప్రజారాజ్యం ఏర్పర్చుకోవాలని ఉవ్విళ్లూరారు. యువజన లోకం ఈ కోరిక నెంతగాఢంగావాంఛిస్తోందో 21 వతేదీ ఊరేగింపు తెలియజేస్తుంది.

## ఆసియా పొలిమేరలు దాటండి

21 తేదీ మధ్యాహ్నం 2 గంటలకు కలకత్తా మైదానంలో బ్రహ్మాండమైన కోలాహలం ప్రతినిమిషం ఏదోవొక ప్రక్కనుంచి భూమ్యాకాశాలు దద్దరిల్లేటట్లు వినదించే యువకదళాలే! జరిగిన దుస్తులతో ఉన్నా వికసించిన ముఖాలతో రైతుయువకులు జమీందారీవిధానం రద్దు కావాలి. 'దున్నేవాడికే భూమి' అనే నినాదాలతో వూరేగింపులోచేరారు. కార్మికయువకులు ఎర్రజెండాలతో జైజైధ్వానాలు చేసుకుంటూ వచ్చారు.ఇంజనీరింగు కాలేజి విద్యార్థులు తమ పరికరాలతోసహా ఊరేగింపులోచేరారు,విద్యార్థులనేకమంది బ్యానర్లతో వచ్చారు. వందలకొలదీ యువతీ మణులుకూడా పాల్గొనడం ఒక ప్రత్యేకత. మొత్తం 10 వేలమంది కార్మిక, రైతు, విద్యార్థి యువతీయువకులు భూమ్యాకాశాలు బ్రద్దలయ్యేటట్లు "సామ్రాజ్య వాద్ - ఏసియాఛోడో ! " అంటూ, (ఆసియా పొలిమేరలు దాటండి') ఊరేగింపులో పాల్గొన్నారు. ముందు 9 దేశాలజండాలు రెపరెవలాడుతున్నాయి. సోవియట్, కొరియా, మంగోలియా, యుగోస్లావియా, వీట్నాం, చైనా ఇండోనేషియా. దేశాలప్రతినిధులు ముందు న డి చా రు. అన్నిటికన్నా ముం దు 'డాలరు సామ్రాజ్యవాది' గడ్డిబొమ్మను పెట్టారు. మధ్యలో సామ్రాజ్యవాద పశువి నాశనంచేసేందుకు యువకులు సంసిద్ధమౌతున్నట్లు చిత్రించే వేషాలతో బెంగాలు, ప్రజానాట్యమండలివారుఒకట్రక్కునుఏర్పాటుచేశారు. ఊరేగింపు చరిత్రాత్మకమైన ధర్మతల్లా వీధుల గుండా వెళ్ళుతున్నప్పుడు సామ్రాజ్యవాదుల ఎవాశగుళ్ళకు ఎరయైన అపరయోధులు పలచపలుకరించినట్లుంది. 4 గంటల ఊరేగింపు అనంతరం దేశబంధుపార్కులో బహిరంగ సభ జరిగింది. ఊరేగింపు కలకత్తా యువకుల,నుత్సాహ పర్చింది. పెట్టుబడిదారీ పత్రికలకు కన్నుకుట్టేటంత సంచలనం కలిగించింది."

ఆ మర్నాడు (22 వ తేదీ) జరిగిన శారీరక బలప్రదర్శనాలలో 1000 మంది పాల్గొన్నారు. కర్రసాము, కత్తిసాము, ముష్టియుద్ధం, గెరిల్లా పోరాటం మొదలైన పద్ధతులను ప్రదర్శించారు. కలకత్తాలోని వివిధ యువజనమండలులూ ఇందులో చేరాయి.

ఆ రోజు రాత్రి జరిగిన సమావేశంలో కాన్ఫరెన్సు మొత్తంమీద ప్రధానరాజకీయతీర్మానముండాలని ప్రిపరేటరీకమిటీ సూచించింది. ఈ సూచనపై చాలాసేపు చర్చ జరిగింది, చివరకు అరవిందబోసు తాము ఏ పరిస్థితుల లోనైనా కాన్ఫరెన్సుతో సహకరిస్తామని ప్రతినిధులయెదుట వాగ్దానం చేశాడు.

## అరవిందబోసు 'అపర్ఛ్యూనిజం' !

22 వ తేదీ రాత్రి సంపూర్ణ సహకారం అని వాగ్దానం చేశారు బోసుగారు. 23 వ తేదీ తెల్లవారేసరికి సహాయనిరాకరణం ప్రారంభించారు. తెల్లవారేలోపల ఏం జరిగిందీ 'లోగుట్టు పెరుమాళ్ళ కెరుక'! రా జ కీ య తీర్మానంపై చర్చ ప్రారంభమయింది. ఇండియన్ ప్రతినిధులలో అరవిందబోసు మూడా ఒక్కరూ హాజరుకాలేదు. అందరికీ ఆశ్చర్యం కలిగింది. పాకిస్తాన్ ప్రతినిధులలో బోసుముఠా విద్యార్థి కాంగ్రెసు ప్రతినిధి రాజకీయ తీర్మానానికి ఒక సవరణ పెట్టాడు. ఆ సవరణ ఏమిటంటే నేతాజీ సుభాసుచంద్రబోసు 42 లో అవలంబించిన విధానం ఆగ్నేయాసియా యువకులలో విప్లవ స్వభావం కలిగించిందనీ, నేతాజీకి జోహారులివ్వాలనీ సవరణ సారాంశం. దీనిని వ్యతిరేకిస్తూ వివిధ దేశాల ప్రతినిధులూ మాట్లాడారు. సారంశం ఇది : 42 లో బోసు విధానంతో ఏకీభవించనివారు చాలామంది ఉన్నారు. అయినప్పుడు ఆయన నాయకత్వమే ఆగ్నేయాసియాకు మార్గదర్శకమని అంగీకరించమని ఒత్తిడి చేయటం సరైందికాదు. రెండో విషయము ప్రధాన రాజకీయ తీర్మానంలో నాయకులకు జోహారులర్పించే పట్టిక పెట్టడం సబబు కాదని వాదించారు. చివరకు సోవియటు ప్రతినిధివర్గ నాయకుడు యం. హరల్మావ్ ఒక

సూచన చేశారు. ఎవరి నాయకుడంటే వారికి గౌరవం ఉండటం సహజమేగాని ఆ నాయకులుగతకాలంలో అవలంబించిన పంథాను గురించి ప్రస్తుతం భేదాభిప్రాయాలకు గురికావటం సరైందికాదు. ప్రధాన రాజకీయ తీర్మానంలో ఇటువంటి అనవసర చర్చలకు తావీయటం సబబుకాదని సూచించారు. యీ సూచనపై బోసుముఠా విద్యార్థి తన ప్రతిపాదనను ఉపసంహరించుకున్నాడు. కాని ఆరాత్రి మొత్తం అరవిందబోసు ముఠాఅంతా కలిసి "నేతాజీపేరు రాజకీయ తీర్మానంలో పెడతారా? లేదా? 15 నిమిషాలలో చెప్పకపోతే బయటికి పోతాం" అని బెదిరించారు. చివరకు మహాసభా అధ్యక్ష వర్గంముందు అరవిందబోసు విద్యార్థి ఫెడరేషన్‌పై ఆరోపణలు చేశాడు. కామ్రేడ్ సత్యపాల్‌డాంగ్ దీనికి చక్కటి జవాబిచ్చారు. భారత ప్రతినిధివర్గంలో ఏదైనా ఒడంబడిక జరిగితే దానికి ఇతరదేశాల ప్రతినిధులెలా కట్టుబడియుంటారో తనకర్థం కాదన్నాడు. నాయకులను గౌరవించుకు అభివందనాల తీర్మానం ప్రత్యేకంగా ప్రవేశపెట్టటానికి తాను అనుకూలుణ్ణి అని చెప్పారు. మెదిలితే బయటకు వెళతాననటం, 15 నిమిషాలలో అటోఇటో తేల్చమని చెప్పటం, తమ ఇష్టం వచ్చిన సూచన అంగీకరించకపోతే వెళ్ళిపోతామని బెదిరించటం ఇవన్నీ మహాసభతో సహకరించేవారి లక్షణాలు కావని ఉద్ఘాటించారు. అరవిందబోసు తాను బయటికి పోతానని చెప్పే కారణం బోసుపేరు చేర్చకపోవటంవల్లనే కాదనీ తెరవెనుక ఏదో జరిగియుంటుందనీ చెప్పారు. దీనికి అరవిందబోసు ముఠా జవాబేమి చెప్పలేకపోయారు. అపసవ్యంగా తాము బయటికి పోతున్నామని చెప్పి వెళ్ళిపోయారు. ఇంతకు పూర్వం రవీందవర్మ వేసిన నిందలనే తిరిగి మరొకసారి అరవిందబోసుకూడా విసిరాడు. కాన్ఫరెన్సు స్టాలిన్‌వాదులదనీ, 'అభివృద్ధి నిరోధకులైన కమ్యూనిస్టుల చెప్పుచేతల్లో నడుస్తోందనీ, ప్రజాస్వామికం లేదనీ బోసు ఆరోపణలు చేశాడు.

సోవియటు ప్రతినిధులకు స్వాగతవచనాలు చెబుతూ, ఆదేశ ప్రజలు సాధించిన విజయాలను కీర్తించిన అరవిందబోసు కాన్ఫరెన్సు స్టాలిన్‌వాదులదని ఆరోపించటంలోని నిజం పాఠకులే ఊహించుకొనవచ్చు.

వట్టి నిందారోపణలతో బోసుముఠా ఆగలేదు. కాన్ఫరెన్సును విచ్ఛిన్నం చేయటానికి ఫాసిస్టు చర్యలను ప్రోత్సహించారు. 26 వ తేదీ సాయంత్రం జరిగిన బహిరంగసభలో సోవియట్ ప్రతినిధి మాట్లాడటానికి లేవగానే కొందరు గూండాలు ప్రేలుడు బాంబులు విసిరారు. కొందరికి గాయాలు తగిలాయి. తిరిగి 27 వ తేదీ సాయంత్రం ఆగ్నేయాసియా యువజన ప్రతినిధులకు బెంగాల్ ప్రజానాట్యమండలి ఏర్పర్చిన ప్రత్యేక ప్రదర్శనం సందర్భంలో కొందరు గుండాలు స్టెన్‌గన్‌లతో డిక్సన్ హాలుపై దాడిచేసి తుపాకులు కాల్చారు. 6 గురికి తీవ్రమైన గాయాలు తగిలాయి. ఇద్దరు ప్రజానాట్యమండలి సభ్యులు చనిపోయారు. ఇంత ఘోరమైన హత్యాకాండ జరిగిన తర్వాత అరవిందబోసు గుండాచర్యలను ఖండించుతూ పత్రికా ప్రకటనచేశారు. స్పెషల్ బ్రాంచివాళ్లు కొన్ని ప్రేలుడు వస్తువులతో కొందరిని పట్టుకున్నారు. ఈ సందర్భంలోనే అరవిందబోసు ప్రభృతులను కూడా అరెస్టు చేశారు.


ఈ విధంగా మహాసభను విచ్ఛిన్నం చేయటానికి ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా జయప్రదంగా జరిగింది. అరవిందబోసు దూరమైనా ఆయన అనుచరులుగా ఉన్న యువకులు మాత్రం మహాసభతో పూర్తిగా సహకరించారు.

24 వ తేదీ రాత్రి జరిగిన వైజ్ఞానిక మహాసభా సందర్భంలో అన్నదాశంకర భట్టాచార్య అరవిందబోసు అవకాశవాదాన్ని తూర్పారబట్టుతూంటే మాటిమాటికీ కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. తర్వాత జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనాలలో పేర్కొనదగినవి ఇండోనేషియా పోరాట నృత్యం, బెంగాలు గ్రామీణ నృత్యం.

## స్పష్టమైన రాజకీయ పంథా

అరవిందబోసు, వర్మముఠాలు మహాసభపై ఏ నిందలైనా ఆరోపించవచ్చుగాని మహాసభలో ఎంతో ప్రజాస్వామికంగా చర్చలు జరిగాయి. చైనా జాతీయ ప్రతినిధులనుంచీ నేపాల్ ప్రతినిధివరకూ అంతా ఏకగ్రీవంగా ఆమోదించిన రాజకీయ తీర్మానంలో నేడు ఆగ్నేయాశియాలో సామ్రాజ్యవాదులవలంబిస్తున్న నామమాత్ర స్వాతంత్ర్య ప్రదానంలాంటి కొత్తఎత్తులను భగ్నం చేయాలనీ, సంపూర్ణ ప్రజాస్వామ్యం, శాశ్వతశాంతి నెలకొల్పేవరకూ పోరాటం కొనసాగించాలనీ ప్రధానంగా పేర్కొన్నారు. ప్రపంచ యువజనులారా! ఏకంకండి!

(మిగతా 82 వ పేజీలో)



ఇరాక్ ప్రతినిధులు

(31 వ పేజీ తరువాయి)

స్పష్టమైన రాజకీయ కార్యక్రమం తీసుకున్న వివిధ ప్రతినిధులూ ఎంతో ఆత్మవిశ్వాసంతో తిరిగి వెళ్ళారు. పోరాటాలలో, నిర్మాణంలో ఆరితేరిన దేశదేశాల యువజన నాయకులూ ఒకరి అనుభవాలను ఒకరు పరస్పరం తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరికీ తామీనాడు ఒంటరిగా పోరాడటం లేదనీ, తమవెనుక కోటానుకోట్ల యువకులున్నారనీ మరింత ఉత్సాహపడ్డారు. ఒక నూతనోత్సాహంతో, నూతనోత్తేజంతో ప్రతినిధులంతా తిరిగి వెళ్ళారు. అందరి హృదయాలలో ప్రతిధ్వనించిన సందేశము —

సామ్రాజ్యవాద్ - ఏసియాఛోడో!

ప్రపంచ యువజనులారా! ఏకంగండి!



## ఉద్యమ కార్యకర్తలకు

మనం జనవరిలో సమావేశమయ్యాం, 'నవయుగ' నిర్వహణనుగూర్చి సాకల్యంగా చర్చించాం. స్వవిషయంలో చెప్పినట్లు నవయుగకుగల ప్రత్యేకతలతోపాటు మాసపత్రికగావటంవలన ఉద్యమానికి 'నవయుగ' తగినంత సేవజేయలేక పోయిందనీ, తత్కారణంగా పక్షపత్రిక చేయవలయునని నిర్ణయింపబడింది. ఆంధ్ర విద్యార్థి, యువజనులు మన నిర్ణయాన్నాహ్వానించారు. నవయుగకు చేయగలసాయంచేస్తామని దీక్షబూనారు. ఇది పాఠకలోకం వంతు.

అన్నిహంగులతో ఉద్యమానికి నాయకుడుగా నవయుగను సకాలంలో ప్రచురించటం- ప్రచురణకు తోడ్పడటం ఉద్యమ ముఖ్యకార్యకర్తల విధి. కాగా, 'నవయుగ' ని స్వయంపోషక మయినను అనేకసందర్భాలలో ఆర్థిక చిక్కులకు లోనుగావలసివస్తుంది. కారణం తగినంతమంది చందాదారులను చేర్పించలేకపోవటం - ప్లానుప్రకారము ఏజెన్సీ బాకీలను చెల్లించేలా చేయలేకపోవటంవలన మాత్రమే. ఉదాహరణకు యింతవరకు రావలసినబాకీలలో గుంటూరు, కృష్ణాజిల్లాలు ముఖ్యమయినవి. రావలసిన మొత్తం 1200/- బాకీలో పై రెండు జిల్లాలు 450/- 300/- చెల్లించవలసియుంది. చందాలుకూడ అదే పరిస్థితిలో నున్నాయి. పత్రికకు స్థిమితమైన పరిస్థితిని కల్గించుటకు మనం 1500 చందాలు చేర్పించాలని నిర్ణయించాం. ఏటిప్పి బాకీలన్నీ చెల్లించేలా చూడాలని ప్లాను వేసుకున్నాం. కాలం గడిచిపోయింది. కాని పనులింకా జరగలేదు. మీకు పంపిన సర్క్యులర్ల నాధారంగా జేసుకొని మీ మీ జిల్లాలలో వెంటనే కార్యక్రమం ప్రారంభించాలి. అప్పుడే మనం ఒడుదుడుకులు లేకుండా 'నవయుగ'ను ప్రచురించగలం, ఆంధ్ర యువజనలోకం మనపైనుంచినబాధ్యత నెరవేర్చగలం. వెంటనే కార్యదీక్ష పూనమని హెచ్చరిస్తున్నాము.

## గమనిక

సైటిలు 3వ పేజీలో ప్రజాశక్తి ప్రచురణాలయం పుస్తకాల ప్రకటనలో రాజకీయ థీసీస్, అధికారి రిపోర్టు అను రెండు పుస్తకాలు పార్టీ సభ్యులకు మాత్రమే అమ్మబడతాయి.

— మానేజరు

**యావత్ భారతదేశంలో ప్రథమ విడుదల** **బెజవాడ శ్రీ సరస్వతీలో**

సత్య, అహింసాసూత్రాలపై భారతదేశాన్ని ధర్మనిలయంగా శాసించిన **అశోకసార్వభౌముని దివ్యచరిత్ర**

# సామ్రాట్ అశోక

12లక్షల రూపాయల వ్యయంతో, 2 సంవత్సరముల ప్రయాసతో, పూనా ప్రభాత్ స్టూడియోలో బ్రహ్మాండమైన సెట్టింగులతో **బొంబాయి సినీటోన్** వారిచే తయారుచేయబడిన చిత్రం. బుద్ధ భగవానుని పవిత్ర బోధల దేశదేశాల వెదజల్లిన అపూర్వ చిత్రం. పుకార్, సికిందర్ చిత్రముల మరపింపచేయు, — —

**మరియొక**

సుప్రసిద్ధ చిత్రరాజము




తారాగణం:

•

*వీణా

*షమీమ్

*సప్రూ

*ఉల్లాస్

*హసన్‌బాను

యింకా అనేక వేలమంది నటీనటులు పాల్గొన్న హిందీ చిత్రము

## త్వరలో

| | | | |
|---|---|---|---|
| శ్రీ రామా | రాజమండ్రి | బృందావన్ | మచిలీపట్నం |
| శ్రీ సరస్వతి | గుంటూరు | | విజయనగరం |
| వినాయక్ | నెల్లూరు | ? | విశాఖపట్నం |
| శ్రీ మారుతీ | భీమవరం | | కాకినాడ |
| రాయల్ టాకీ | బళ్ళారి | | ఏలూరు |
| శ్రీ కృష్ణా | కర్నూలు | | తెనాలి |

ఆంధ్ర, దత్తమండలాలకు:

హెడ్ ఆఫీసు: కడప

**శ్రీ కోదండరామ ఫిలింస్**

ఏలూరు రోడ్డు **బెజవాడ**